

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**విద్యుత్ కొనుగోళ్లపై జగన్‌ది అసత్య ప్రచారం**

- ప్రజావసరాల మేరకే విద్యుత్ ఒప్పందాలు
- పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులతో రాష్ట్రాభివృద్ధి
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

6

# ప్రతి రైతునూ ఆదుకుంటాం

- అకాల వర్షాలతో నష్టపోయిన ఏ రైతుకూ అన్యాయం జరగదు
- నేటి సాయంత్రంలోగా పరిహారం అందచేత
- పిడుగుపడి మృతి చెందిన వారికీ ఆర్థిక సాయం
- రైతునుంచి ధాన్యం కొనుగోలు చేయాలి...
- ఏ ఒక్క రైతునుంచీ కొనలేదన్న మాట రాకూడదు
- విపత్తుల సమయంలో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు
- మరో 2రోజులు అప్రమత్తంగా ఉండాలని సూచన
- 2,224 హెక్టార్లలో వరి, 138 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం
- ప్రాథమిక నివేదిక అందించిన అధికార యంత్రాంగం

2






## ఏడాదంతా టూరిజం పండుగ!

- వినూత్న కార్యక్రమాలతో పర్యాటకరంగానికి కొత్త శోభ
- 8 మెగా ఈవెంట్లు, 11 నేషనల్ ఫెయిర్లు, 10 ఇంటర్నేషనల్ ఫెయిర్లు
- గిరిజన, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 500కి పైగా హోమ్‌స్టేలు
- బ్రాండ్ మార్కోగేలా 150 వరకు అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటు
- ప్రకృతి వ్యవసాయం, ఆర్గానిక్ ఫుడ్‌కు ప్రాధాన్యత
- 20 శాతం వృద్ధి సాధించడమే టూరిజం లక్ష్యంకావాలి
- పర్యాటక రంగంపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం
- 'ఫెస్టివల్ క్యాలెండర్' రూపకల్పనపై దృష్టి పెట్టాలని సూచన

3

## ప్రభుత్వ సేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే

- ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలచుట్టూ తిరిగే పరిస్థితి కల్పించొద్దు
- వర్క్ ఫ్రం హెూం ఉద్యోగాల కల్పన వేగవంతం చేయాలి
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

2

## సమన్వయంతోనే సభావిజయం!

'అమరావతి' సక్సెస్‌పై సీఎం చంద్రబాబు వ్యాఖ్య
పనితీరు ప్రదర్శించిన అధికారులకు ప్రశంసలు
భవిష్యత్‌లోనూ మంచి ఫలితాలు సాధించాలని సూచన

3



6

జూన్ 6 నుంచి డీఎస్సీ పరీక్షలు..

## పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి

- టీచర్స్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్‌కు అనుగుణంగా ఉపాధ్యాయుల బదిలీలు
- విద్యాసంవత్సరం ప్రారంభం నాటికే పాఠ్యపుస్తకాలు, కిట్స్ సిద్ధం
- అంబేద్కర్ విదేశీ విద్య పునఃప్రారంభానికి గైడ్‌లైన్స్ రూపొందించండి
- ఈ ఏడాది నుంచి బాలికల ఉన్నత విద్యాభ్యాసానికి 'కలలకు రెక్కలు'
- పాఠశాల, ఇంటర్మీడియేట్, ఉన్నత విద్యపై సమీక్షలో మంత్రి లోకేష్

## ఉపాధి అవకాశాలే లక్ష్యం




- ష్నైడర్ ఎలక్ట్రిక్‌తో ఏపీ ప్రభుత్వ ఒప్పందం
- ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణరంగాల్లో యువత నైపుణ్యాలకు మెరుగు
- రాష్ట్రంలోని 20 కేంద్రాల్లో అత్యాధునిక పరికరాలతో కూడిన శిక్షణ కేంద్రాలు
- రూ.15 కోట్ల అంచనాతో మంగళగిరిలో ష్నైడర్ ఎలక్ట్రిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్
- అనంతపురంలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్న ష్నైడర్ ఎలక్ట్రిక్
- అల్లూరి జిల్లాలో ష్నైడర్ ఎలక్ట్రిక్ మోడ్రన్ పవర్ ఆప్టిమైజేషన్ పైలెట్ ప్రాజెక్టు
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో ష్నైడర్‌తో ఏపీఎస్ఎస్‌డీసీ ఎంఓయు

4




పలు సమస్యలపై తరలివచ్చిన జనం..

ఆదుకుంటానని

## మంత్రి లోకేష్ అభయం

- ఉండవల్లి నివాసంలో 61వ రోజు ప్రజాదర్బార్
- వినతులతో వెల్లువెత్తిన సామాన్య ప్రజానీకం
- అందరినీ ఆప్యాయంగా పలకరించి అర్జీలు స్వీకరించిన మంత్రి లోకేష్
- త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ

5

## అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కోర్సుల్లో యువతకు శిక్షణ

- ఒరాకిల్‌తో ఏపీ ప్రభుత్వ కీలక ఒప్పందం
- మూడేళ్లలో 4లక్షల మందికి ఒరాకిల్ మై లెర్న్ ప్లాట్ ఫాం ద్వారా శిక్షణ
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఒరాకిల్ - ఏపీఎస్ఎస్‌డీసీ మధ్య ఎంఓయు

4



# ప్రతి రైతునూ ఆదుకుంటాం

- అకాల వర్షాలతో నష్టపోయిన ఏ రైతుకూ అన్యాయం జరగదు
- నేటి సాయంత్రంలోగా పరిహారం అందచేత
- పిడుగుపడి మృతి చెందిన వారికీ ఆర్థిక సాయం
- రైతునుంచి ధాన్యం కొనుగోలు చేయాలి...
- ఏ ఒక్కరైతునుంచీ కొనలేదన్న మాట రాకూడదు
- విపత్తుల సమయంలో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు
- మరో 2రోజులు అప్రమత్తంగా ఉండాలని సూచన
- 2,224 హెక్టార్లలో వరి, 138 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం
- ప్రాథమిక నివేదిక అందించిన అధికార యంత్రాంగం



అమరావతి (చైతన్య రథం): అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నేటి సాయంత్రంలోగా పరిహారం అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పంటనష్టాన్ని వెంటనే అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూడాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా పిడుగుపాటుకు గురై చనిపోయిన 8మంది బాధితుల కుటుంబాలకు పరిహారం కూడా తక్షణమే అందించాలని ఆదేశించారు. గత రెండు రోజులపాటు రాష్ట్రంలో కురిసిన వర్షాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో వ్యవసాయ, విపత్తుల నిర్వహణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు జిల్లా కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో జరిగిన పంట, ప్రాణ నష్టం గురించి సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాల్లో అకాల వర్షాలు, ప్రస్తుత పరిస్థితులను గురించి సీఎంకు కలెక్టర్లు వివరించారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఇంకా వర్ష సూచన ఉన్నందున కలెక్టర్లు, అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రాణనష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విపత్తుల సమయాల్లో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. పిడుగుల పడే సమయాల్లో ప్రజల సెల్‌ఫోన్‌లకు సందేశం వెళ్లని సమయంలో దగ్గరగా ఉన్నట్లైతే నేరుగా వెళ్లి అప్రమత్తం చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగా సచివాలయాల్లోని సిబ్బందిని సిద్ధం చేయాలన్నారు. పిడుగులు పడి చనిపోయిన పశువులకు కూడా నిబంధనల మేరకు పరిహారం వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లాల్లో పరిస్థితులను బట్టి కిందిస్థాయి అధికారులతో కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు.

### 2,224 హెక్టార్లలో వరిపంట నష్టం

అకాల వర్షాలతో రాష్ట్రంలో 2,224 హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఈ మేరకు ప్రాథమిక అంచనాల నివేదికను సీఎంకు అందజేశారు. ప్రధానంగా పశ్చిమ గోదావరి, నంద్యాల, కాకినాడ, సత్యసాయి జిల్లాల్లో ఈ పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. అత్యధికంగా పశ్చిమ గోదావరి జిల్లాలోని 15 మండలాల్లో 1,033 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని వివరించారు. నంద్యాల జిల్లాలో 641 హెక్టార్లలో, కాకినాడ జిల్లాలో 530 హెక్టార్లలో, సత్యసాయి జిల్లాలో 20 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని అధికారులు వివరించారు.

### 138 హెక్టార్లలలో ఉద్యాన పంటలకు నష్టం

అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో దెబ్బతిన్న హార్టికల్చర్ పంటల వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. అరటి, బొప్పాయి, మామిడి తదితర ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో ఎక్కువగా అరటి, మామిడి పంటలకు నష్ట వాటిల్లింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 138 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. కృష్ణా, ఏలూరు, కాకినాడ, ఎన్టీఆర్, తిరుపతి, నంద్యాల, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉద్యానవన పంటలకు నష్టం కలిగిందని అధికారులు వివరించారు.

### ధాన్యం కొనలేదనే మాట రాకూడదు

రబీలో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని పౌరసరఫరాల శాఖ ప్రత్యేక కార్యదర్శి సౌరబ్ గౌర్ సీఎంకు వివరించారు. ఇప్పటికే 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. వర్షాలకు రంగు మారిన ధాన్యం కూడా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల వద్దనున్న ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. రావాల్సిన పంటకంటే అదనంగా వస్తే అవసరమైతే కేంద్రంతో మాట్లాడి కొనుగోలుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏ ఒక్క రైతు నుంచి తమవద్ద ధాన్యం కొనలేదనే మాట ఉత్పన్నం కాకూడదని అన్నారు.

### అధికారులు మనవీయకోణంతో పనిచేయాలి

విపత్తుల సమయంలో ప్రభుత్వ అధికారులు మానవీయ కోణంలో పనిచేయాలన్నారు. విపత్తులు వచ్చినప్పుడు కేవలం సహాయక చర్యలు చేపట్టడమే కాకుండా ఎలాంటి నష్టం వాటిల్లకండా ముందుస్తుగా యంత్రాంగం సన్నద్ధమవ్వాలన్నారు. గతంలో హుద్ హుద్ తుఫాను సమయంలో ప్రాణనష్టం కలగకుండా సమర్థవంతంగా పనిచేసిన తీరును ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విపత్తుల సమయంలో ఇలాంటి ముందస్తు సన్నద్ధత ఎంతో అవసరమన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఆర్టీజీఎస్‌లోని అవేర్ విభాగం నుంచి విపత్తు నిర్వహణ సంస్థ నుంచి ఎప్పటికప్పుడు వాతావరణం గురించి ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తుంటామన్నారు. జిల్లా కలెక్టర్లందరూ దీనికనుగుణంగా ఆయా జిల్లాల్లో ఎట్టి పరిస్థితుల్లో మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద మంచి యంత్రాంగం, సాంకేతిక ఉందన్నారు. వీటిని సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. సాంకేతికత కూడా వెళ్లలేని ప్రాంతాల్లో మానవ సాయంతో ప్రమాదాలు నివారించి మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. యంత్రాంగం ఎంత అప్రమత్తంగా ఉంటే నష్ట నివారణ అంత సమర్థవంతంగా చేయగలమని చెప్పారు. ప్రతి మండలంలోని అధికారులతో కలెక్టర్లు టెలీకాన్ఫరెన్సులు పెట్టుకుని అక్కడ సన్నద్ధత చర్యలను పర్యవేక్షించాలన్నారు.

### విద్యుత్ శాఖ సిబ్బంది, అధికారులకు అభినందన

అకాల వర్షాలకు ఆయా జిల్లాల్లో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను తక్షణం పునరుద్ధరించడంలో కృషి చేసిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు.

---

- ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలచుట్టూ తిరిగే పరిస్థితి కల్పించొద్దు
- వర్క్‌ఫ్రం హోం ఉద్యోగాల కల్పన వేగవంతం చేయాలి
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశం

# ప్రభుత్వ సేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే



అమరావతి (చైతన్య రథం): పజ్రలు తమ పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితులు ఉండకూడదని, ప్రభుత్వ సేవలన్నీ పౌరులకు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆన్‌లైన్‌లో పొందేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కార్యకలాపాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే ప్రజలు ప్రభుత్వం నుంచి అన్ని సేవలు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ గురించి ప్రజల్లో అవగాహన పెంచేలా విస్తృతంగా దీని గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం అన్ని సేవలు కూడా ప్రజలు ఎలాంటి అవరోధాలు లేకుండా ఆన్‌లైన్‌లో పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖలన్నీ ఈ దిశగా తమ కార్యకలాపాలను మెరుగుపరచుకోవాలన్నారు. డేటా లేక్ పనులు వేగవంతం చేయాలని సూచించారు. డ్రోన్‌ల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు కల్పించాలని, ప్రజలు డ్రోన్ సేవలు విరివిగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డ్రోన్‌ల ద్వారా ఎన్ని యూస్ కేసెస్ అందించగలమనేది ప్రజలకు వివరించి వారు ఆయా సేవలు పొందగలిగే ఏర్పాట్లు చేయాలన్నారు. యూస్ కేసెస్ అందించేసంస్థలు,ప్రభుత్వ విభాగాలతో ఒక వర్క్‌షాపు పెట్టి ప్రభుత్వ శాఖలు, అధికారులకు కూడా దీనిపైన అవగాహన పెరిగేలా చేయాలని సూచించారు. దోమల నివారణకు పురపాలకశాఖ, ప్రజారోగ్య శాఖలు డ్రోన్‌లను ఎక్కువగా వినియోగించాలని సీఎం ఆయా శాఖల అధికారులకు సూచించారు. వర్క్‌ఫ్రం హోం కార్యక్రమం కూడా వేగవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీన్ని నిరంతరం ప్రమోట్‌చేస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలన్నారు. రాబోయే మూడేళ్లలో ఎన్ని ఉద్యోగాలు అందుబాటులోకి రాగలవు, ఎంతమందికి ఉద్యోగాలు కల్పించగలం,వారికి ఎలాంటి నైపుణ్యాలు అవసరమనేదానిపై సమగ్ర కసరత్తు చేయాలన్నారు. అవసరమైతే ఒక కన్సల్టెన్సీ కూడా నియమించుకోవాలని సూచించారు. వర్క్‌ఫ్రం హోం చేయడానికి అందుబాటులో ఉన్న మానవ వనరులకు నైపుణ్య శిక్షణ ఇప్పించాలని సూచించారు. ఆర్టీజీ కార్యదర్శి భాస్కర్ కాటంనేని మాట్లాడుతూ డేటా లేక్ పనులు దాదాపుగా పూర్తయ్యాయని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 273 రకాల సేవలు అందిస్తున్నామని, జూన్ 12వ తేదీలోపు 370 నుంచి 380 సేవలను అందిస్తామని చెప్పారు. ఆర్టీజీఎస్‌లో అవేర్ హబ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాతావరణ మార్పులను అధ్యయనం చేసి సేవలు అందజేస్తామని తెలిపారు. పిడుగులు, వర్షాలు, ఉష్ణోగ్రత, ఎండలు తదితర వాతావరణ పరిస్థితులు ఆయా ప్రాంతాల్లో ఎలా ఉన్నాయో ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు.పిడుగుల గురించి ఒక గంట ముందే పౌరుల మొబైల్ ఫోన్లకు ఐవీఆర్ఎస్ వెళ్లేలా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగించుకోబోతున్నట్లు చెప్పారు.పౌరులు ఫోన్ ఎత్తగానే ఏఐ ఆధారిత ఐవీఆర్ఎస్ హెచ్చరిక వారికి వెళుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఎం కార్యదర్శులు ముద్దాడ రవిచంద్ర, పీఎస్ ప్రద్యుమ్న, సమాచారశాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, రెవెన్యూ శాఖ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్, డిప్యూటీ సీఈఓ ఎం మాధురి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఏడాదంతా టూరిజం పండుగ!

- వినూత్న కార్యక్రమాలతో పర్యాటకరంగానికి కొత్త శోభ
- 8 మెగా ఈవెంట్లు, 11 నేషనల్ ఫెయిర్లు, 10 ఇంటర్నేషనల్ ఫెయిర్లు
- గిరిజన, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 500కి పైగా హోమ్‌స్టేలు
- బ్రాండ్ మార్మోగేలా 150 వరకు అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటు
- ప్రకృతి వ్యవసాయం, ఆర్గానిక్ ఫుడ్‌కు ప్రాధాన్యత
- 20 శాతం వృద్ధి సాధించడమే టూరిజం లక్ష్యంకావాలి
- పర్యాటక రంగంపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం
- 'ఫెస్టివల్ క్యాలెండర్' రూపకల్పనపై దృష్టి పెట్టాలని సూచన



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో పర్యాటకరంగం మరింత అభివృద్ధి చెందేలా, అందరినీ ఆకట్టుకునేలా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని... ఇందుకోసం 'టూరిజం ఫెస్టివల్ క్యాలెండర్' రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రదేశాల్లోనూ ఆయా ప్రాంతాల ప్రాముఖ్యతను బట్టి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పర్యాటకరంగంపై సోమవారం సచివాలయంలో టూరిజం అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. పర్యాటకరంగం అభివృద్ధికి రాష్ట్రంలో ఎంతో ఆస్కారం ఉందని... తప్పనిసరిగా 20శాతం వృద్ధి సాధించాలని అధికారులకు నిర్దేశించారు. కన్వెన్షన్ల ఏర్పాటు ద్వారా పర్యాటకానికి అనుకూలంగా ఉన్న ప్రాజెక్టులు వీలైనన్ని ఎక్కువ రూపొందిస్తే... వాటిని చేపట్టేందుకు దేశంలోని ప్రముఖ సంస్థలు వస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. సింగపూర్ తరహాలోనే రాష్ట్రంలోనూ నైట్ సఫారీ గురించి అధ్యయనం చేయాలన్నారు.

### అందమైన తీరప్రాంతాలు గుర్తించండి

రాష్ట్రంలో అందమైన సముద్ర తీర ప్రాంతాలను గుర్తించి వాటి అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్వాకల్చర్‌లో ఆంధ్రప్రదేశ్ నెంబర్‌వన్‌గా ఉన్నా... దానిని ప్రతిబింబించే ప్రాజెక్టులు ఎక్కడా లేవని... డాల్ఫిన్ షోలు ఏర్పాటు చేయాలన్నారు. గండికోటకు 'యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్' గుర్తింపు వచ్చేలా కృషి చేయాలని చెప్పారు. 'ప్రసాద్' పథకం కింద సింహాచలం, అన్నవరంలో చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. రాష్ట్రమంతా 150 అరకు కాఫీ స్టాల్స్... ఎక్స్‌పీరియన్స్ సెంటర్ల తరహాలో ఏర్పాటు చేయాలని సూచించారు. భవానీ ఐల్యాండ్, హోప్ ఐల్యాండ్ సహా రాష్ట్రంలోని ఐల్యాండ్‌లన్నింటినీ అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు.

### 50 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు

కొండపల్లి, కూచిపూడి, కడియం, మంగళగిరి, చీరాల, బాపట్ల, అరకు తదితర ప్రాంతాల్లో మొత్తం 14చోట్ల ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్టు అధికారులు వివరించగా... వాటిని 50చోట్ల ఏర్పాటు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సెంటర్లలో నేచురల్ ఫార్మింగ్‌తో పాటు, మిగిలిన రంగాలను చేర్చాలని సూచించారు. మరోవైపు రాష్ట్రంలోని 20 ప్రధాన దేవాలయాల్లో టెంపుల్ టూరిజాన్ని... అలాగే విశాఖ, అమరావతిలో హెల్త్ టూరిజాన్ని ప్రమోట్ చేయాలని చెప్పారు. రాష్ట్రంలో అతిధులకు ఆర్గానిక్ ఫుడ్ రుచులు అందించేలా, నేచురల్ ఫార్మింగ్ గురించి తెలిసేలా చేయాలన్నారు. అమరావతిని క్రియేటివ్ సిటీ హబ్‌గా చేయాలని... భవిష్యత్‌లో క్వాంటం కంప్యూటింగ్ తర్వాత క్రియేటివ్ ఎకానమీకి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు.

### టెంట్ సిటీస్... సీ-రివర్ క్రూయిజ్‌లు

రాష్ట్రంలో అరకు, గండికోట సహా ఆరు ప్రాంతాల్లో 180 టెంట్స్‌తో టెంట్ సిటీస్ ఏర్పాటు చేస్తున్నామని... ఇంకా సీ క్రూయిజ్, రివర్ క్రూయిజ్ సర్వీసులు ప్రవేశ పెడుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాజమండ్రి, విజయవాడ బెర్మ్ పార్క్, సూర్యలంకలో హౌస్ బోట్స్ త్వరలోనే పర్యాటకులకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు చెప్పారు. రూ.76 కోట్లతో రాష్ట్రంలో పర్యాటక రంగానికి చెందిన 15 హోటళ్లు, రిసార్టులను అప్‌గ్రేడ్ చేయగా, మరో 15 హోటళ్లు, రిసార్టులను అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. అలాగే... పర్యాటకరంగాన్ని ఆకట్టుకునేందుకు 8 మెగా ఈవెంట్స్, 11 నేషనల్ ఫెయిర్స్, 10 ఇంటర్నేషనల్ ఫెయిర్స్ నిర్వహిస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. కొత్తగా రోప్‌వేలు ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 10 ప్రాంతాలను గుర్తించామని అధికారులు చెప్పారు. రూ.12,565 కోట్ల పెట్టుబడితో 8,073 రూముల సామర్థ్యం కలిగిన హోటళ్లు, రిసార్టులకు సంబంధించి మొత్తం 69 ప్రాజెక్టులు నెలకొల్పేందుకు వివిధ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు.

### త్వరలోనే ప్రత్యేకంగా హోమ్‌స్టే పాలసీ

స్థానికులకు జీవనోపాధి, సంస్కృతి పరిరక్షణ, సుస్థిర పర్యాటకాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా గిరిజన, వారసత్వ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 500కు పైగా హోమ్‌స్టేలు గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. వంతమూరు, మగడ, కూరిడి, తజంగివంటి అరకు గిరిజన ప్రాంతాల్లోనూ హోమ్‌స్టేలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. కొనసీమ వారసత్వ ప్రాంతాల్లోనూ, తిరుపతి, విశాఖపట్నం, విజయవాడవంటి ముఖ్య పర్యాటక నగరాల్లోనూ హోమ్‌స్టేలకు అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అంతేకాక, తిరుపతిలో ఇప్పటికే ఉన్న 600కు పైగా హోమ్‌స్టేలను ప్రముఖ సంస్థలైన ఎయిర్ బిఎన్‌బి, యాత్రథామ్, హోమ్‌స్టేస్ ఆఫ్ ఇండియా, మేక్ మై ట్రిప్ తదితర భాగస్వాముల సహకారంతో అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు. దీనికి సంబంధించి ప్రత్యేకంగా 'హోమ్ స్టే పాలసీ' రూపొందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

---

## సమన్వయంతోనే సభావిజయం!

- 'అమరావతి' సక్సెస్‌పై సీఎం చంద్రబాబు వ్యాఖ్య
- పనితీరు ప్రదర్శించిన అధికారులకు ప్రశంసలు
- భవిష్యత్‌లోనూ మంచి ఫలితాలు సాధించాలని సూచన

అమరావతి (చైతన్య రథం): రాజధాని అమరావతి పనుల పున:ప్రారంభ కార్యక్రమం విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషించిన అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. సభ నిర్వహణ బాధ్యతలు నిర్వర్తించిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో సమావేశమయ్యారు. ఎక్కడా ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా, ప్రజలు ఇబ్బందులు పడకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేశారని ప్రశంసించారు. భవిష్యత్‌లోనూ ఇదే తరహాలో సమష్టిగా సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతమయ్యేలా చూడాలని సూచించారు. పర్యటన ఆసాంతం సక్సెస్ అయ్యేలా సమన్వయం కోసం అన్నిస్థాయిల్లో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకోవడం, విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం ద్వారా సభ సజావుగా సాగిందని అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, మంత్రి నారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పెట్టుబడులు చూసి ఓర్వలేక వైసీపీ విషప్రచారం

- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం చంద్రబాబు పాలన
- ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ
- సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తాం
- అమరావతిపై తప్పుడు ప్రచారం చేస్తే చరిత్రహీనులుగా మిగిలిపోతారు
- ప్రత్యేక గ్రీవెన్స్‌లో మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



ప్రకాశం/పొన్నలూరు (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా, కొండపి నియోజకవర్గం, పొన్నలూరు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలు, సాగు, తాగునీరు, విద్యుత్, తదితర సమస్యల పరిష్కారానికి నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో మంత్రి డోలా పాల్గొని ప్రజల నుంచి వచ్చిన అర్జీలన్నింటినీ స్వయంగా స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారని, సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తామన్నారు. రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమలు, పెట్టుబడులు చూసి ఓర్వలేకనే వైసీపీ విషం చిమ్ముతోందన్నారు. అమరావతిపై తప్పుడు ప్రచారం చేస్తే చరిత్రహీనులుగా మిగిలిపోతారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో నెలకొని ఉన్న ప్రజా సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు.

కొండపి నియోజక వర్గ పరిధిలోని సమస్యల పరిష్కారానికి మండలాలవారీగా ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ నెల 3వ తేదీన మర్రిపూడి మండల కేంద్రంలో ప్రత్యేక గ్రీవెన్స్‌ను నిర్వహించగా 250కి పైగా వినతులు స్వీకరించామన్నారు. వాటిలో 100కి పైగా రెవెన్యూ సమస్యలేనని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. తాజాగా పొన్నలూరులో జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎక్కువగా రెవెన్యూ సమస్యలు,ఇంటి పట్టాలు మంజూరు, అక్రమ రిజిస్ట్రేషన్స్, మ్యుటేషన్లపై అర్జీలు వచ్చాయన్నారు. అలాగే విద్యుత్ కేబుల్స్, ట్రాన్స్‌ఫార్మర్స్, స్తంభాలు మార్పు గురించి, పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి మురుగు కాలువల నిర్మాణాలపై అర్జీలు వచ్చాయని మంత్రి తెలిపారు. వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని మంత్రి తెలిపారు. అర్జీల పరిష్కారానికి అవసరమైతే జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో చర్చించి చర్యలు తీసుకోవడంతో పాటు లబ్దిదారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని మంత్రి తెలిపారు. మండలాల వారీగా నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

చైతన్యరథం

## ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణరంగాల్లో..

# యువత నైపుణ్యాలకు మెరుగు

- ష్నైడర్ ఎలక్ట్రిక్‌తో ఏపీ ప్రభుత్వ ఒప్పందం
- రాష్ట్రంలోని 20 కేంద్రాల్లో అత్యాధునిక పరికరాలతో కూడిన శిక్షణా కేంద్రాలు
- రూ.15 కోట్ల అంచనాతో మంగళగిరిలో ష్నైడర్ ఎలక్ట్రిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్
- అనంతపురంలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్న ష్నైడర్ ఎలక్ట్రిక్
- అల్లూరి సీతారామరాజు జిల్లాలో ష్నైడర్ ఎలక్ట్రిక్ మోడ్రన్ పవర్ ఆప్టిమైజేషన్ పైలెట్ ప్రాజెక్టు
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో ష్నైడర్‌తో ఏపీఎస్ఎస్‌డీసీ అవగాహన ఒప్పందం






అమరావతి (చైతన్యరథం): ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంగా నైపుణ్య శిక్షణ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో ఏపీ ప్రభుత్వం, ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థ నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ), ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు సోమవారం ఎంఓయుపై సంతకాలు చేశారు. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందుపుచ్చుకునేందుకు ప్రతిభావంతులైన బృందాలను తయారు చేయడమే ఈ ఒప్పందం లక్ష్యం. ఒప్పందం ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి 2027మార్చి వరకు ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, ఎన్ఏసీ శిక్షణా కేంద్రాల్లో 20 అధునాతన ట్రైనింగ్ ల్యాబ్‌లను ఏర్పాటుచేస్తారు. ఈ ల్యాబ్‌లు అత్యాధునిక విద్యుత్, సౌరశక్తి వ్యవస్థలు, పారిశ్రామిక ఆటోమేషన్ పరికరాలను కలిగి ఉంటాయి. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో 9వేల మంది యువతకు శిక్షణ ఇస్తారు.

శిక్షణా పరికరాలు, వినియోగ వస్తువులు, డిజిటల్ సామగ్రి కోసం ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ సుమారు రూ.5కోట్లు ఖర్చుచేస్తుంది. శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్లేస్‌మెంట్ మద్దతు కూడా ఫౌండేషన్ అందిస్తుంది.

మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి మేరకు రూ.15 కోట్ల అంచనాతో మంగళగిరిలో ష్నైడర్ ఎలక్ట్రిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కంపెనీ అంగీకారం తెలిపింది.అనంతపురంలో ష్నైడర్ ఎలక్ట్రిక్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో ష్నైడర్ ఎలక్ట్రిక్ మోడ్రన్ పవర్ ఆప్టిమైజేషన్ పైలెట్ ప్రాజెక్టు నిర్వహించనున్నారు.

స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మౌలిక సదుపాయాలను కల్పించి విద్యార్థులను శిక్షణ కార్యక్రమాలపై చైతన్యవంతం చేస్తుంది. శిక్షణ కార్యక్రమాల కోసం 4 న్యాక్ సెంటర్లు (అమరావతి, కుప్పం, డిజిటల్ కమ్యూనిటీ భవన్-పీఎం లంక, చిత్తూరు), 9 ప్రభుత్వ ఐటిఐలు (అరకు, రాజమండ్రి (బాలికలు), నర్సీపట్నం, నూజివీడు, ఒంగోలు (బాలుర), ఎ.ఎస్.పేట, కార్వేటినగరం(బాలికలు), కడప (మైనారిటీలు), శ్రీశైలం), 7 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు (శ్రీకాకుళం, గుంటూరు, అనంతపురం, చంద్రగిరి, నంద్యాల, గన్నవరం, ఒంగోలు) ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ యువతలో నైపుణ్య అంతరాన్ని తగ్గించి గ్రీన్, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు ఈ ఒప్పందం దోహదపడుతుంది. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్‌డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. దినేష్ కుమార్, ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా కంట్రీ హెడ్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ శర్మ, సీనియర్ జనరల్ మేనేజర్ రిచా గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కోర్సుల్లో యువతకు శిక్షణ

- ఒరాకిల్‌తో ఏపీ ప్రభుత్వ కీలక ఒప్పందం
- మూడేళ్లలో 4లక్షల మందికి ఒరాకిల్ మై లెర్న్ ప్లాట్ ఫాం ద్వారా శిక్షణ
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఒరాకిల్ - ఏపీఎస్ఎస్‌డీసీ మధ్య ఎంఓయు



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి చెందుతున్న ఐటి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్‌లో యువతకు శిక్షణఇచ్చి, వర్క్ ఫోర్స్‌ను సిద్ధం చేయడానికి ప్రఖ్యాత సంస్థ ఒరాకిల్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకఒప్పందం చేసుకుంది. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఒరాకిల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ప్రతినిధులు సోమవారం ఎంఓయుపై సంతకాలు చేశారు. దీనిద్వారా ఎంపిక చేసిన యువతకు ఒరాకిల్ యూనివర్సిటీ లెర్నింగ్ సబ్‌స్క్రిప్షన్ కంటెంట్ ఉచితంగా లభిస్తుంది. మహిళలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల యువతలో ఒరాకిల్ క్లౌడ్ నైపుణ్యాల కోసం చేయూత అందించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. తొలి ఏడాది లక్ష మందికి, రెండు, మూడు సంవత్సరాల్లో లక్షన్నర మందికి చొప్పున మొత్తం 4లక్షల మందికి ఒరాకిల్ మై లెర్న్ డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా శిక్షణ ఇస్తారు.



ఒరాకిల్ క్లౌడ్ ఎసెన్షియల్స్, ఓసీఐ ఫౌండేషన్స్,ఏఐ ఫౌండేషన్స్, డేటా సైన్స్, క్లౌడ్ సెక్యూరిటీ క్యూరేటెడ్ లెర్నింగ్ పాత్స్‌పై శిక్షణా కార్యక్రమాలు ఉంటాయి. అప్ డేటెడ్ వర్షన్స్‌లో గుర్తింపు పొందిన సర్టిఫికేషన్ల కోసం లెర్నింగ్ కంటెంట్‌ను ఎప్పటికప్పుడు నవీనీకరణ చేసి అభ్యర్థులకు అందిస్తారు. అదనపు మద్దతు,నెట్ వర్కింగ్ కోసం ఒరాకిల్ యూనివర్సిటీ కమ్యూనిటీలో అభ్యర్థులకు యాక్సెస్ కూడా లభిస్తుంది. ఒరాకిల్ ఇన్ హౌస్ బృందం అభివృద్ధి చేసిన ఈ కోర్సులను నేర్చుకోవడానికి అభ్యర్థులు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. ఒరాకిల్ అందించే ఎస్‌డిఐ సేవలను అభ్యర్థులు నమోదు చేసుకోవడానికి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేకంగా వెబ్ సైట్ రూపొందిస్తుంది. ఒరాకిల్ నిర్దేశించిన అర్హత ప్రమాణాలకు లోబడి అభ్యర్థులను ఎంపికచేస్తారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్‌డీసీ ఎండీ అండ్ సీఇఓ గణేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ దినేష్ కుమార్, ఒరాకిల్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శైలేంద్రకుమార్, సీనియర్ సేల్స్ డైరక్టర్ దేబప్రియ నందన్, వైస్ ప్రెసిడెంట్ (జపాక్ స్కిల్ డెవలప్‌మెంట్) తపస్ రాయ్, టెరిటరీ సేల్స్ మేనేజర్ షకీల్ అహమ్మద్ మొహమ్మద్, ప్రిన్సిపాల్ క్లౌడ్ ఆర్కిటెక్ట్ వెంకటశివ నక్కా, కంట్రీ హెడ్ అశ్లేష ఖండేపార్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా టీడీపీ

- కోటి సభ్యత్వాలు యువనేత లోకేష్ శక్తిసామర్థ్యాలకు నిదర్శనం
- కార్యకర్తల సంక్షేమంపై లోకేష్ నిబద్ధత ఎంతో గొప్పది
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా స్పష్టీకరణ
- టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల బీమా సాయం అందజేత



గాజువాక(చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బొబ్బడి కనకారావు కుటుంబానికి పార్టీఅండగా నిలిచింది.పల్లా శ్రీనివాసరావు స్వహస్తాల ద్వారా, నామినీగా ఉన్న కనకారావు భార్య బొబ్బడి లక్ష్మికి సోమవారం రూ.5 లక్షల బీమా చెక్కు అందజేశారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించిన పల్లా సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్యకర్తలే మా బలం.. వారి కోసం ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీ అండగా నిలబడుతుందని స్పష్టం చేశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువనాయకత్వంలో కోటికి పైగా సభ్యత్వాలు నమోదు చేయడం ఆయన నిర్వహణ సామర్థ్యానికి నిదర్శనమన్నారు. అయితే సభ్యత్వ సంఖ్యల కంటే.. ప్రతి కార్యకర్త భద్రతపై యువనేత లోకేష్ చూపే నిబద్ధత ఎంతో గొప్పదని ప్రశంసించారు. ఆ దృక్కోణం నుంచే తెలుగుదేశం కార్యకర్తల సంక్షేమ బీమా పథకం రూపుదిద్దుకుంది. ఈ బీమా సహాయం ద్వారా టీడీపీ.. తమ కుటుంబ సభ్యులపట్ల ఉన్న బాధ్యతను కార్యరూపంలో చూపుతోంది. సంఘటన జరిగిన వెంటనే స్పందించి, తక్షణమే చర్యలు తీసుకోవడం తెలుగుదేశం పార్టీ ప్రత్యేకత. మాటలకన్నా ముందే చేతల్లో చూపే పార్టీకే ప్రజల మద్దతు ఉంటుందనే విశ్వాసానికి ఈ బీమా సాయం పంపిణీ నిదర్శనం అని పల్లా అన్నారు.

# పలు సమస్యలపై తరలివచ్చిన జనం..

## ఆదుకుంటానని మంత్రి లోకేష్ అభయం



- ఉండవల్లి నివాసంలో 61వ రోజు ప్రజాదర్బార్
- వినతులతో వెల్లువెత్తిన సామాన్య ప్రజానీకం
- అందరినీ ఆప్యాయంగా పలకరించి అర్జీలు స్వీకరించిన మంత్రి లోకేష్
- త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ



ఉండవల్లి (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్య ప్రజానీకానికి మొదటి నుంచి అండగా నిలుస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం ఉదయం ఉండవల్లి నివాసంలో 61వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తమ సమస్యలు విన్నవించేందుకు వివిధ జిల్లాల నుంచి పెద్దఎత్తున సామాన్యులు తరలివచ్చారు. పెన్షన్, భూ సంబంధిత సమస్యలు, ఉద్యోగ, ఉపాధి, వైద్య, ఆర్థికసాయం కోసం అభ్యర్థిస్తూ పెద్దఎత్తున జనం ప్రజాదర్బార్‌కు హాజరయ్యారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా విన్నపాలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. పలు అర్జీలపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

### వైసీపీ హయాంలో ఇళ్ల స్థలాల పేరుతో భూమిని అన్యాక్రాంతం చేశారు

వైసీపీ హయాంలో ఇళ్ల స్థలాల పేరుతో తమ 0.34 ఎకరాల భూమిని అధికారులు అన్యాక్రాంతం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని పల్నాడు జిల్లా రొంపిచర్ల గ్రామానికి చెందిన పడాల రాములు.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదన్నారు. తమకున్న ఏకైక ఆధారాన్ని రక్షించాలని కోరారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలోని అంబేద్కర్ యూనివర్సిటీలో పనిచేస్తుండగా తన భర్త విద్యుత్ షాక్‌కు గురై 2020లో మరణించాడని, కారుణ్య నియామకం కింద తనకు ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని చిలకపాలెం గ్రామానికి చెందిన డి.రేవతి విన్నవించారు. యూనివర్సిటీ యాజామాన్యానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ పోషణ భారంగా మారిందని, తన ఇద్దరు పిల్లల చదువుల కోసం తనకు ఏదైనా అవుట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతో పాటు సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక ప్రతినిధులు  విజ్ఞప్తి చేశారు. గ్రంథాలయాలు నిరాదరణకు గురయ్యాయని, పుస్తకాల కొనుగోళ్లు నిలిచిపోయాయని, నిర్వహణ సక్రమంగా లేదని, విద్యాసంస్థల్లోనూ గ్రంథాలయాల నిర్వహణ నామమాత్రంగా ఉందని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రంథాలయాల అభివృద్ధికి, పునర్వికాసానికి అవసరమైన సత్వర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.



ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం, కొయ్యలగూడెం పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని సమైక్య యూత్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. మూడు దశాబ్దాల నుంచి కొయ్యలగూడెంలో డిగ్రీ కాలేజీ లేక పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. కళాశాల ఏర్పాటునకు ఇప్పటికే శాఖాపరమైన పనులు పూర్తయ్యాయని, త్వరితగతిన పరిపాలన అనుమతులు మంజూరు చేసి మూడు దశాబ్దాల కలను నెరవేర్చాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

బీఎస్సీ నర్సింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని ఒంగోలు పట్టణం మామిడిపాలెంకు చెందిన ఏ.మౌనిక విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

పుట్టుకతో దివ్యాంగుడు అయిన తన కుమారుడికి దివ్యాంగ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని విజయవాడ పోరంకికి చెందిన ఐ.వరప్రసాద్ విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, కవులూరులో తమకు నివేశన స్థలాన్ని మంజూరు చేసి ఇంటి పట్టా కూడా ఇచ్చారని, అయితే ఈ రోజు వరకు సదరు స్థలాన్ని చూపించలేదని విజయవాడ జక్కంపూడికి చెందిన అన్నమరాజు ముత్యాలు ఆవేదన వ్యక్తం చేశారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, తమకు మంజూరు చేసిన స్థలం జాడచూపించి, ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

2017-18 అసిస్టెంట్ ప్రొఫెసర్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ క్వాలిఫైడ్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

కడప, రేణిగుంట మధ్య జాతీయ రహదారి - 716 విస్తరణలో భాగంగా తన ఇంటిని అధికారులు సేకరించారని, అయితే ఇంటి నిర్మాణానికి మాత్రమే నష్టపరిహారం చెల్లించి.. ఇంటి స్థలానికి నష్టపరిహారం ఇవ్వకుండా వైసీపీ హయాంలోని భూసేకరణ అధికారులు వేధిస్తున్నారని తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడికి చెందిన కె.సుబ్రహ్మణ్యం ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి ఇంటి నిర్మాణం, స్థలానికి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.













- టీచర్స్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్‌కు అనుగుణంగా ఉపాధ్యాయుల బదిలీలు
- విద్యాసంవత్సరం ప్రారంభం నాటికే పాఠ్యపుస్తకాలు, కిట్స్ సిద్ధం
- అంబేద్కర్ విదేశీ విద్య పునఃప్రారంభానికి గైడ్‌లైన్స్ రూపొందించండి
- ఈ ఏడాది నుంచి బాలికల ఉన్నత విద్యాభ్యాసానికి 'కలలకు రెక్కలు'
- పాఠశాల, ఇంటర్మీడియేట్, ఉన్నత విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్

# జూన్ 6 నుంచి డీఎస్సీ పరీక్షలు..

## పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి



అమరావతి (చైతన్యరథం): జూన్ 6వతేదీ నుంచి మొదలయ్యే మెగా డీఎస్సీ పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. పాఠశాల, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖల ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో వివిధ అంశాలపై సోమవారం సుమారు 3గంటలకు పైగా సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... డీఎస్సీ పరీక్షలు నిర్వహించే కేంద్రాలతోపాటు టీసీఎస్ ఆయాన్ సెంటర్లలో కంప్యూటర్లతోపాటు ఇతర సదుపాయాలు కల్పించాలని, డీఎస్సీ కాల్ సెంటర్లలో ఎటువంటి కాల్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అన్నారు.

టెట్ పరీక్షల్లో అర్హతలే డీఎస్సీలో కూడా ఉంటాయన్నారు. అభ్యర్థుల విజ్ఞప్తిమేరకు సర్టిఫికెట్ల అప్ లోడింగ్‌కు ఆప్షన్ సౌకర్యం కల్పించామని చెప్పారు. వెరిఫికేషన్ నాటికి సర్టిఫికెట్లు సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు.

### టెన్త్ టాపర్లకు సన్మానం

ఇటీవల విడుదల చేసిన పదోతరగతి పరీక్షా ఫలితాలపై మంత్రి లోకేష్ సమీక్షించారు. ఇకపై అకడమిక్స్‌పై దృష్టిసారించి వచ్చే ఏడాది మెరుగైన ఫలితాల సాధనకు కృషిచేయాలన్నారు. ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని వన్ క్లాస్ - వన్ టీచర్ ప్రాతిపదికన జీఓ 117కి ప్రత్నామ్నాయం రూపొందించామని తెలిపారు. పదోతరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించిన ఉత్తమ విద్యార్థులను షైనింగ్ స్టార్స్ పేరిట సన్మానానికి చర్యలు తీసుకోవాలన్నారు. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్‌కు లోబడి పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని ఆదేశించారు. విద్యాశాఖలోని అన్నిరకాల సిబ్బంది బదిలీలను విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తిచేయాలన్నారు. బడిఈడుకు వచ్చిన ఒక్క పిల్లవాడు కూడా బడి బయట ఉండకూడదని, పాఠశాలల్లో చేర్పించేలా తల్లిదండ్రులను చైతన్యపర్చాలన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి పాఠ్య పుస్తకాలు, విద్యార్థి మిత్ర కిట్స్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

### తిరిగి అంబేద్కర్ విదేశీవిద్య..

ఉన్నత విద్యపై మంత్రి లోకేష్ సమీక్షిస్తూ...గత ప్రభుత్వం అటకెక్కించిన అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని తిరిగి ప్రారంభించడానికి అవసరమైన విధివిధానాలు రూపొందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లు, లెక్చరర్ల కొరత, పనితీరు మెరుగుదలకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. డిగ్రీ కాలేజిల్లో త్రీ మేజర్, సింగిల్ మేజర్ సబ్జెక్టుల్లో మెరుగైన విధానం అమలుకు స్టేక్ హెూల్డర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల బలోపేతానికి చర్యలు చేపట్టాలన్నారు. క్యూఎస్ 100లో 2 ఏపీ విశ్వవిద్యాలయాలు ఉండేలా ప్రమాణాల మెరుగుదలకు చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులు ఎటువంటి టెన్షన్ లేకుండా విద్యనభ్యసించేందుకు వీలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును ప్రతి క్వార్టర్‌కు విడుదల చేస్తామని చెప్పారు.

### ఈ ఏడాది నుంచే 'కలలకు రెక్కలు'

ఉన్నత విద్యనభ్యసించే బాలికల కోసం కలలకు రెక్కలు పథకాన్ని ఈ ఏడాది నుంచే ప్రారంభించేందుకు విధివిధానాలు రూపొందించాలని అధికారులను మంత్రి లోకేష్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 205 ప్రభుత్వ గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి నిరుద్యోగ యువత, ప్రజలకు ఉపయోగకరంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో లెక్చరర్ల బదిలీలకు మంత్రి లోకేష్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, కాలేజ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కొనుగోళ్లపై జగన్‌ది అసత్య ప్రచారం

- ప్రజావసరాల మేరకే విద్యుత్ ఒప్పందాలు
- పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులతో రాష్ట్రాభివృద్ధి
- యాక్సిస్‌తో యువతకు ఉద్యోగ అవకాశాలు, రాష్ట్ర ఖజానాకు పన్నుల లబ్ధి
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి



అమరావతి (చైతన్యరథం): విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలపై రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ.2.49 కు మాత్రమే కొనుగోలు చేశామని జగన్ అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో యూనిట్ విద్యుత్‌ను రూ.5 కంటే ఎక్కువ ఖర్చు చేసి కొనుగోలు చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు. యాక్సిస్ కంపెనీతో కూటమి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంపై వైసీపీ నాయకులు సత్యదూరమైన మాటలు చెప్తున్నారని మంత్రి వివరించారు. యాక్సిస్‌తో చేసుకున్న ఒప్పందం వందకు వంద శాతం సక్రమమే అని పేర్కొన్నారు. యాక్సిస్ సంస్థ రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు ప్రభుత్వానికి పన్నుల రూపేణా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. స్వలాభం కోసం జగన్ చేసుకున్న విద్యుత్ ఒప్పందాలకు, ప్రజా అవసరాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చేసుకునే ఒప్పందాలకు చాలా తేడా ఉందని మంత్రి స్పష్టం చేశారు.

### విష ప్రచారం మానుకోవాలి

తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసగించే ప్రయత్నం జగన్ మోహన్ రెడ్డి ఇకనైనా మానుకోవాలని మంత్రి గొట్టిపాటి హితవు పలికారు. అవినీతిలో మునిగితేలిన జగన్‌కు.. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసే మంచి కూడా వక్రంగానే కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. సెకీ కేవలం సోలార్ ఎనర్జీ మాత్రమేనని తెలిపిన మంత్రి గొట్టిపాటి.., యాక్సిస్ కంపెనీ సోలార్, విండ్ పాటు బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టులను కూడా నిర్వహిస్తుందని, దీని ద్వారా ప్రజావసరాలు, విద్యుత్ వినియోగాన్ని బట్టి అవసరమైన మేరకు మాత్రమే కొనుగోలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రానికి అన్ని విధాలా లబ్ధి కలిగే యాక్సిస్ విద్యుత్ ఒప్పందాలపై జగన్ మోహన్ రెడ్డి ఇకనైనా విష ప్రచారాలు ఆపాలన్నారు. వైసీపీ ప్రభుత్వ అనైతిక విద్యుత్ ఒప్పందాల కారణంగా... అత్యధిక విద్యుత్ వినియోగం (పీక్ అవర్స్) జరిగే సమయంలో ప్రస్తుతం యూనిట్‌కు రూ.8 నుంచి 10 వరకు వెచ్చించి విద్యుత్ కోనుగోలు చేయాల్సి వస్తుందని తెలిపారు. ఇటువంటి సమస్యలను అధిగమించేందుకు... సోలార్, విండ్, బ్యాటరీ స్టోరేజీతో తొలి ప్రాజెక్టును త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో అందుబాటులోకి తీసుకు రానున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో మంత్రి గొట్టిపాటి తెలిపారు.



## అక్రమార్జనుడు జగన్‌కు కర్ణుడితో పోలికా?

**- బొత్స వ్యాఖ్యలకు సోమిరెడ్డి కౌంటర్**

అమరావతి (చైతన్యరథం): జగన్ రెడ్డి అర్జునుడు కాదు..అక్రమార్జనుడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. కర్ణుడితో జగన్‌రెడ్డికి పోలికా అని మండిపడ్డారు. ఈ మేరకు వైసీపీ నేత బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలకు సోమిరెడ్డి కౌంటర్ ఇచ్చారు. పురాణాలపై అవగాహన లేకనే జగన్ ఓటమిని బొత్స సత్యనారాయణ కర్ణుడి ఓటమితో పోల్చాడన్నారు. జగన్ కర్ణుడు కాదు... అవినీతి, అసమర్థ, నియంత పాలకుడు. ఎన్నికల ముందు ఇలాగే జగన్ తనను తాను అర్జునుడితో పోల్చుకున్నాడు. జనం పూర్తి స్పష్టతతో అయ్యా నువ్వు అర్జునుడివి కాదు... అక్రమార్జునుడువి అని గుర్తుచేసి కూటమికి ఓట్లు గుద్దారు. బొత్సకు కూడా వాస్తవాలు తెలుసు. మరే పార్టీలోకి వెళ్ళలేక అక్కడే ఉండలేక సతమతం అవుతున్నాడని ఎక్స్‌లో సోమిరెడ్డి కౌంటర్ ఇచ్చారు.

# రాష్ట్ర ద్రోహులుగా జగన్ ముఠా!

నేడు రాష్ట్రంలో నిజం నిందలు మోస్తున్నది. అబద్ధం అందలమెక్కి ఊరేగుతున్నది. మోసం, ద్వేషం, అబద్ధాలు ప్రజల మెదళ్లలోకి చొప్పిస్తున్నారు. ఆధిపత్యం కొరకు అజ్ఞానపూరితంగా వ్యవహరిస్తూ.. రాష్ట్రాన్ని తిరోగమనంలోకి నెడుతున్నారు. విశ్వాసం విద్వేషంగా మారి విధ్వంసానికి పూనుకొంటున్నారు. అబద్ధాల పునాదుల మీద మిథ్యా చరిత్రని నిర్మించే స్వార్ధ రాజకీయాలు సమాజాన్ని తప్పుదారి పట్టిస్తున్నాయి. తిరోగమన రాజకీయ శక్తుల మూలంగా రాష్ట్రం దయనీయ స్థితికి నెట్టబడుతుంది. ప్రజలు చైతన్యవంతమై తిరోగమన రాజకీయ శక్తుల్ని తొక్కుకుంటూ పురోగమించాల్సిన సమయమిది. కొందరికి అభిమానం ఎవరిపైనైనా ఉండొచ్చు. కానీ నిజాలు గ్రహించాలి. రాష్ట్రం మేలుకోరి ఇప్పటికైనా కళ్లు తెరిచి వాస్తవ ప్రపంచాన్ని చూడాలి. కొందరి గోముఖవ్యాఘ్రాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఇదేం దరిద్రమో.. ఇంకా అమరావతిమీద పడి ఏడుస్తున్నారు. దేశంలో ఏపీలో తప్ప ఏ రాష్ట్రంలో కూడా సొంత రాజధాని నిర్మాణంమీద ఏడ్చే ప్రతిపక్షం, మీడియా కానీ, పనికి మాలిన దరిద్రపు మేధావులు కానీ ఉండరేమో. కావునా వాస్తవ పరిస్థితులను ప్రజలకి వివరించి, ఇలాంటి తప్పుడు విష ప్రచారాలను బలంగా తిప్పికొట్టాల్సి వుంది. మొన్న జరిగిన ఎన్నికల్లో దారుణమైన ఓటమి చవిచూసి కన్ను పొడుచుకున్నా భవిష్యత్తు కనిపించని రాజకీయ గాఢాంధకారంలో చిక్కుకున్న జగన్‌రెడ్డి ముఠా.. ఏ అబద్ధమన్నా తమను రక్షించకపోతుందా? అన్న ఆశతో మళ్లీ అబద్ధాలతోనే ప్రజలను మోసం చేయగలనన్న భ్రమల్లో ఉన్నారు. కానీ అబద్ధాలతో ఎన్ని ఆరోపణలు చేసినా రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్‌రెడ్డిని ప్రజలు మరోసారి ఆదరిస్తారనుకోవడం అత్యాశే.

దిక్కుమాలిన సాక్షి మీడియా అమరావతి మీద అదేపనిగా విషంగక్కుతోంది. కొందరు దిక్కుమాలిన మేధావులూ అదే పనికి దిగజారుతున్నారు. రాజధాని అమరావతి నిర్మాణం మీద కట్టుకథలల్లుతూ... ఉద్దేశపూర్వకంగా విషం చిమ్ముతున్నారు. కొందరు కిరాయి మేధావులు, వైసీపీ నాయకులు అమరావతిపై అసంబద్ద వాగుడు వాగుతున్నారు. ఒక పక్కన పదకొండేళ్లుగా రాజధానిలేకుండా పడివున్న ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మించుకొంటుంటే చూడలేని కబోదులు, అమరావతి రాజధానిపై విషంగక్కడం మాత్రం మానడం లేదు. ప్రభుత్వంపైకి తన రాజకీయ ప్రయోజనం కోసం కిరాయి మేధావులను ఉసి గొల్పుతున్నారు. అమరావతిపై నిస్సిగ్గుగా కిరాయి మేధావులు తమ వాదనలను వండి వారుస్తున్నారు. ఇలాంటి వారివల్ల రాష్ట్రానికి చేటు తప్ప ఎటువంటి ప్రయోజనముండదు. బాడుగ మేధావులు మిడిమిడి జ్ఞానంతో జగన్‌రెడ్డికి రాజకీయ ప్రయోజనం కల్పించడానికి భజనలు చేస్తూ అమరావతిని నాశనం చేసే చర్యలకు ఉక్రమించడం క్షమించరాని దుర్మార్గం. కేవలం స్వార్ధబుద్ధితో ఒక రాజకీయ పార్టీకి మేలు చెయ్యడానికి అబద్ధాలను నిజాలుగా, చెడును మంచిగా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి వారిలో నైతిక విలువలు, ఆలోచనలు అడుగంటిపోయాయి. ఉగ్రవాదులువల్ల వచ్చే ప్రమాదం కన్నా, అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేస్తూ మరొక రాజకీయ పార్టీకి మేలు చేస్తూ రాష్ట్రాన్ని నాశనం చేయాలని చూస్తున్న కిరాయి మేధావులవల్లనే అతి పెద్ద ప్రమాదం పొంచి వున్నదని చెప్పక తప్పదు. ఇటువంటి స్వార్ధ మేధావులు ప్రవచించే నీతులకింద నిజం కప్పబడి ఉందని ప్రజలు గ్రహించాలి.

అట్లాగే ముఖ్యమంత్రి, ప్రధాని ఇద్దరూ కలిసి అమరావతి షోలో పాల్గొని అమరావతి బ్రాండ్ వ్యాల్యూ పెంచే ప్రయత్నం చేశారంటూ.. అర్థరహితమైన వాదనతో మరో పనికిమాలిన మేధావి సాక్షిలో వ్యాసం రాసారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను, రాష్ట్రాన్ని గాలికి వదిలేసి, దోచుకోని నేడు అధికారంలో లేనప్పుడు దయామయులుగా నటిస్తూ అబద్ధాలతో వ్యాసాలు రాయడానికి సిగ్గు అనిపించడం లేదా? రాష్ట్రం నాశనం కావడానికి కీలకపాత్ర పోషించిన జగన్ ముఠా జనం కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై నోటికి వచ్చిన ఆరోపణలు చెయ్యడం చూసి జనం ఛీ కొడుతున్నారు. రాజ్యకాంక్షతో రాష్ట్ర ద్రోహులుగా వ్యవహరిస్తూ ప్రాంతాల మధ్య విషంపోసి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారు.

అసత్యాలు, అర్ధసత్యాలు, అభాండాలు వెయ్యడం, లేని దురుద్దేశాలు అంటగట్టడం, కులాల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం, ప్రతిపక్షంలో వున్నప్పుడు జగన్మోహన్‌రెడ్డి ముఠా అమలు చేసింది ఇదే. దీనికోసం మేధావులు, తటస్థులు, మాజీ అధికారులు, సామాజికవేత్తలను పోగేసి 2014-19 మధ్య కూడా తెలుగుదేశం ప్రభుత్వంపై ఇదేవిధంగా విషం కక్కించారు. ఇప్పుడు అదే పద్ధతిలో మళ్లీ అబద్దాలతో విష ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ పనితీరుపై విషం చిమ్మేందుకు తెరవెనుక మంత్రాంగం మొదలుపెట్టారు. జగన్ హయాంలో అడ్డగోలుగా లబ్దిపొందిన కొందరు ఐఏఎస్, ఐపీఎస్, ఇతర అధికారులు విషబృందంలో క్రియాశీలకంగా వ్యవహరించనున్నట్టు సమాచారం.

గతంలో కమ్యూనిస్టులు దృఢమైన వైఖరితో విలక్షణ పాత్ర పోషించే వారు. నేడు వారి స్వార్ధపూరిత రాజకీయాలు ఆంధ్రప్రదేశ్‌కి శాపంగా మారాయి. మంచిచేస్తున్న వారిని కూడా విమర్శించడం కమ్యూనిస్టులు నైజమైంది. వారి కపట నాటకాలు ప్రజలు గమనించే వారిని ఎక్కడ వుంచాలో అక్కడే ఉంచుతున్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎంత అధోగతి పాలుచేసినా నోరు మెదపలేదు. ఇప్పుడు చంద్రబాబు పాలనలో ప్రజలకు నష్టం జరుగుతున్నట్టు ఇష్టానుసారం విమర్శలు చేస్తున్నారు. వారికి రాష్ట్రాభివృద్ధి అవసరం లేదు. ఎందుకంటే ప్రజలు అభివృద్ధి చెందితే కమ్యూనిస్టులు వెనక నడిచేవారు, వారి జెండా పట్టేవారు ఉండరని భయం. అందుకే వారు అభివృద్ధి నిరోధకులుగా మారారు. గతంలో వామపక్షాలు మాత్రమే నిజాలు చెబుతారనే నమ్మకం ప్రజల్లో ఉండేది. కానీ ఇప్పుడు అందరికన్నా వారే ఎక్కువ అబద్ధాలు ఆడుతున్నారు. ఏదేమైనా.. రాజకీయాన్ని వ్యాపారమయం చేసి, దగాకోరు విధానాలతో ఫ్యాక్షనిజం, రౌడీయిజాలతో ధనార్జనే ధ్యేయంగా రాష్ట్రాన్ని, రైతులను గాలికి వదిలేసిన చరిత్ర జగన్ రెడ్డిదే. వెనుకబడ్డ రాయలసీమలో వ్యవసాయం, పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి రాయలసీమ అభివృద్ధికే పెద్దపీట వేసింది చంద్రబాబు సర్కారే. ఆర్థిక ఇబ్బందులతో సతమవుతూ కూడా రాయలసీమలో పారిశ్రామికాభివృద్ధికి విశేష కృషి చేస్తోంది తెలుగుదేశం ప్రభుత్వం. నాడు వలసలకు నిలయమైన అనంతపురం జిల్లా నేడు కొలువులకు నిలయంగా మారింది చంద్రబాబు కృషితో. నిత్యం కరవుజిల్లాగా పేరొందిన జిల్లా కార్ల ఖిల్లాగా మారింది. చంద్రబాబు ఏర్పాటు చేసిన కియా కార్ల కంపెనీతో ఏపీ బ్రాండ్ మార్మోగింది. మరి ఐదేళ్లు జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ఒక్క పరిశ్రమ ఏర్పాటైందా? రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్లలో రూ.12 వేల కోట్లు ఖర్చుచేస్తే జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఐదేళ్లలో రూ.12 లక్షల కోట్ల అప్పులు తెచ్చారు తప్ప రాయలసీమవాసిగా ఆ ప్రాంత రైతాంగాన్ని ఉద్ధరించిందేమిటో ఈ కిరాయి మేధావులు చెప్పాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జలకథలు వినిపించి రాయలసీమ రైతులను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి.. అత్యంత ప్రాధాన్యతవున్న సాగునీటిరంగాన్ని నిర్వీర్యం చేసి రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయిన విషయాలపై మాట్లాడాలి. ఇప్పటికైనా కిరాయి మేధావులు అమరావతిపై విషంగక్కడం మానండి. రాష్ట్ర ద్రోహులుగా మిగిలిపోకండి!!

**- నీరుకొండ ప్రసాద్**

## లిక్కర్ స్కాం నిందితులకు చుక్కెదురు

### - అరెస్ట్ నుంచి రక్షణకు సుప్రీం నో



న్యూఢిల్లీ: ఏపీ లిక్కర్ స్కామ్‌లో జగన్ బ్యాచ్‌కు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసుకు సంబంధించిన నిందితులు...జగన్ సీఎంగా ఉన్నప్పుడు కార్యదర్శిగా పనిచేసిన ధనుంజయ్ రెడ్డి, ఓఎస్డీగా పనిచేసిన కృష్ణమోహన్ రెడ్డి, భారతీ సిమెంట్స్ పూర్తి కాలపు డైరెక్టర్ బాలాజీ గోవిందప్పకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ నెల 7న ఏపీ హైకోర్టులో విచారణ ఉన్నందున ఈ దశలో జోక్యం చేసుకోబోమని ధర్మాసనం స్పష్టం చేసింది. అరెస్ట్ చేయకుండా ఉండేందుకు స్టే ఇవ్వాలని ఆ ముగ్గురి తరపు న్యాయవాదులు కోరగా ధర్మాసనం నిరాకరించింది. ముగ్గురిని అరెస్ట్ చేయాలనుకుంటే చేయవచ్చని చెబుతూ.. తదుపరి విచారణను ఈనెల 8కి వాయిదా వేసింది.

ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ నిందితులు కె.ధనంజయ రెడ్డి, పి.కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప సుప్రీంకోర్టును ఆశ్రయించగా జస్టిస్ పార్థివాలా నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఏపీ హైకోర్టులో విచారణ పెండింగ్‌లో ఉన్నందున ఎటువంటి మధ్యంతర ఉపశమనం కలిగించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఏపీ హైకోర్టు నిర్ణయం తరువాత ఈనెల 8న దీనిపై విచారణ జరుపుతామని ధర్మాసనం వెల్లడించింది. అప్పటి వరకు అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఉపశమనమైనా కలిగించాలంటూ ముగ్గురు తరపున న్యాయవాదులు కోర్టును కోరారు. కానీ అందుకు ధర్మాసనం నిరాకరించింది. అరెస్ట్ చేయబోమంటూ రాష్ట్ర ప్రభుత్వం తరపున అయినా స్టేట్‌మెంట్ ఇవ్వాలని ముగ్గురు నిందితుల తరపున న్యాయవాదులు కోరారు. దీనికి కూడా ధర్మాసనం నిరాకరించింది. రాష్ట్ర ప్రభుత్వం తమ పరిధి, అధికారాల ప్రకారం కావాలంటే అరెస్ట్ కూడా చేసుకోవచ్చని.. ఆ స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని జస్టిస్ పార్థివాలా ఈ సందర్భంగా తెలిపారు. 7వ తేదీ విచారణలో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని ఏపీ హైకోర్టుకు సుప్రీం కోర్టు సూచించింది. కేసుకు సంబంధించిన మెరిట్స్‌పై తాము ఎలాంటి కామెంట్ చేయడం లేదని.. నిర్ణయాధికారం హైకోర్టుదే అని సుప్రీంకోర్టు తెలిపింది.

## సింహాచలం దుర్ఘటన..

## ఆలయ ఈవో సహా ఏడుగురిపై సస్పెన్షన్ వేటు

- **బ్లాక్‌లిస్ట్‌లో కాంట్రాక్టర్**
- **కాంట్రాక్టర్, ఇద్దరు అధికారులపై క్రిమినల్ చర్యలకు ఆదేశం**
- **త్రిసభ్య కమిటీ నివేదిక మేరకు ప్రభుత్వం చర్యలు**



అమరావతి (చైతన్యరథం): సింహాచలం ఆలయంలో గోడ కూలిన ఘటనపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. త్రిసభ్య కమిటీ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంది. దేవాదాయ, పర్యాటక శాఖకు చెందిన ఏడుగురిపై సస్పెన్షన్ వేటు వేసింది. నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని నిర్ణయించింది. కాంట్రాక్టర్ సహా ఇద్దరు అధికారులపై క్రిమినల్ చర్యలకు ఆదేశించింది. ఆలయ ఈవో కె. సుబ్బారావు. ఆలయ ఈఈ శ్రీనివాసరావు, ఏపీటీడీసీ ఈఈ రమణ, డిప్యూటీ ఈఈలు కె.ఎస్.ఎన్. మూర్తి, స్వామి, ఏపీటీడీసీ ఏఈ పి. మదన్, ఆలయం జేఈ కె. బాజ్జీలపై సస్పెన్షన్ వేటు వేసింది. కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని కమిటీ నిర్ధారించింది.

ఏప్రిల్ 30 తేదీన సింహాచలంలో కొలువు తీరిన శ్రీవరాహా నరసింహస్వామి వారికి చందనోత్సవం నిర్వహించారు. ఆ రోజు స్వామి వారి నిజరూప దర్శనం కోసం ఆ ముందు రోజు అర్ధరాత్రి నుంచి భక్తులు టికెట్ల కోసం క్యూ లైన్‌లో నిలుచున్నారు. ఆ క్రమంలో క్యూలైన్‌లో ఉన్న భక్తులపై గోడ కూలింది. ఈ ఘటనలో ఏడుగురు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఇక ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలంటూ సీనియర్ ఐఏఎస్ అధికారి సురేష్ కుమార్ సారథ్యంలో త్రిసభ్య కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

తాత్కాలికంగా నిర్మించిన గోడకు పునాది కూడా లేదని నివేదికలో త్రిసభ్య కమిషన్ స్పష్టం చేసింది. భారీ వర్షం కారణంగా పెద్ద ఎత్తున నీరు.. బురద చేరడంతో బరువు కారణంగా ఆ గోడ కూలినట్టు కమిషన్ అభిప్రాయపడింది. గోడ దిగువకు నీరు వెళ్లేందుకు లీప్ హోల్స్ కూడా లేవని ప్రాథమిక నివేదికలో పేర్కొంది. చందనోత్సవానికి వారం రోజుల ముందు ఈ గోడను హడావిడిగా నిర్మించినట్లు స్పష్టం చేసింది. అంతేకాకుండా..ప్రసాద్ స్కీమ్‌లో భాగంగా ఈ గోడ నిర్మాణానికి నిబంధనలు విరుద్ధంగా అనుమతులిచ్చారని తెలిపింది. గోడ పటిష్టత గురించి, భక్తుల భద్రత గురించి ఎలాంటి తనిఖీలు చేయలేదని చెప్పింది. విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్‌తో సహా పలువురు ప్రత్యక్ష సాక్షుల నుంచి దీనిపై స్టేట్‌మెంట్లు తీసుకుని వాటిని సైతం త్రిసభ్య కమిషన్ నమోదు చేసింది. ఈ దుర్ఘటనకు ఆలయ ఈఓ, ఇంజనీరింగ్ సిబ్బంది, టూరిజం కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్ లక్ష్మణ్‌రావు బాధ్యులని కమిషన్ తన నివేదికలో పేర్కొంది. వీరందరిపై తీవ్ర చర్యలకు త్రిసభ్య కమిషన్ సిఫార్సు చేసింది.

# హిందూపురాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

## పేదల ఇళ్లకు పట్టాలతో సర్వహక్కులు - ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ - 237 మందికి పొజిషన్ సర్టిఫికెట్ల పంపిణీ

హిందూపురం(చైతన్యరథం): నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పద్మ భూషణ్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. హిందూపురం నియోజక ౕవర్గంలో సోమవారం బాలకృష్ణ, సతీమణి వసుంధర దంపతులు పలు అభివృద్ధి కార్యక మాల్లో పాల్గొన్నారు. వారితో పాటు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హాజరయ్యారు. మున్సిపాలిటీ పరిధిలో కొట్టునూరు గ్రామం కొల్లకుంట కాలనీలో 237 ఇంటి పట్టాలకు పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ ఆదర్శవంతం గా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాలకు సర్వహక్కులు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఈ పొజిషన్ సర్టిఫికెట్లతో బ్యాంకుల ద్వారా రుణం తీసుకుని జీవ నోపాధి కోసం మగ్గాలు, ఇతర స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి అవ కాశం ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే ఉపాధి హామీ నిధులు సుమారు రూ.50 కోట్లతో ప్రతి గ్రామానికి తారురోడ్డు. సౌకర్యం, సీసీ రహదారులు, డ్రైనేజీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మున్సిపాలిటీలో 38 వార్డుల లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయడానికి సీఎంతో మాట్లాడి రూ.92.5 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని వివరించారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని




వెల్లడించారు. హిందూపురం పట్టణంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం అంతర్గత పైప్‌లైన్ నిర్మాణం కోసం రూ.136 కోట్లతో ప్రతి పాదనలు పంపినట్లు చెప్పా రు. ఈ నిధులు కూడా త్వరలో మంజూరు అయిన వెంటనే 53 పనులు ప్రారంభిస్తామని తెలిపారు. వినాయక నిమజ్జనం చేసి గుడ్డం కోనేరు మరమ్మతులకు రూ.1.5 కోట్లు మం జూరు చేసినట్లు చెప్పారు. హ్యాండ్‌లూమ్, టెక్స్‌టైల్, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ వారి ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి కల్పించేందుకు ఉచితంగా 60 రోజులు కుట్టు శిక్షణ ఇచ్చి విలువైన కుట్టుమిషన్‌లను పంపిణీ చేస్తుందని తెలిపారు. మహిళా సంఘాలకు విరివిగా రుణాలు మంజూరు చేస్తూ ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో హిందూపురం నియోజకవర్గంలో సుమారు 2000 మందికి టైలరింగ్‌లో మూడునెలలు శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్‌లను అందించడం జరుగుతుందన్నారు. నియోజ కవర్గంలో మొత్తం 20 కేంద్రాలు గుర్తించామని, ఇప్పటికే 5 కేంద్రాలలో శిక్షణ కార్యక్ర మాలు జరుగుతున్నాయని వివరించారు.

### టీడీపీకి అండగా నియోజకవర్గ ప్రజలు

మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ టీడీపీకి ఆయా వర్గాలు ఎక్కువగా ఉన్న హిందూపురం నియోజకవర్గం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో వెయ్యి కోట్ల విలువైన ఇళ్ల పట్టాలు 3 వేల మందికి పంపిణీ చేసి ఇచ్చిన హామీని నిలబెట్టు కున్నారన్నారు. కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ 237 మందికి పొజిషన్ సర్టిఫికెట్లు అంద జేశామని..వాటితో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. పొదుపు, మెప్మా మహి ళా సంఘాలు రుణం కోసం ఎలాంటి పద్ధతులు అవలంబిస్తున్నారో అలాంటి పద్ధ తుల్లో రుణం కోసం ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలి పారు. నియోజకవర్గంలో టేకులోడు, తుమ్మకుంట ప్రాంతాలలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఇక్కడే ఉపాధి దొరుకుతుందని తెలిపారు. అనంతరం మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. అంతకుముందు 9 మందికి పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ డీఈ రమేశ్, హౌసింగ్ పీడీ, స్పెషల్ ఆఫీసర్, వెంకటనారాయణ, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ మల్లికార్జున్ గౌడ్, స్థానిక మొదటి వార్డ్ పార్టీ చంద్రశేఖర్, సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు అంజినప్ప, జిల్లా పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు శివశంకర్, న్యాయవాది రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.








# జగన్ పాలనలో ఆర్‌బీకే నిధుల స్వాహా

### విజిలెన్స్, సీఐడీతో విచారణ జరిపించాలి - చంద్రబాబుకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి లేఖ



అమరావతి(చైతన్యరథం): జగన్ హయాంలో రైతు భరోసా కేంద్రాలలో రూ.104 కోట్ల అవినీతి జరిగిందని..దానిపై విచారణ జరిపించాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాం గోపాల్‌రెడ్డి సోమవారం సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. జగన్ ముఖ్యమంత్రి అయి న తర్వాత 2020లో రాష్ట్రంలో ప్రతి సచివాలయ పరిధిలో దాదాపు 10,778 ఆర్‌బీకే లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వాటి నిర్వహణ కోసం ప్రతినెలా ఒక్కొక్క దానికి రూ.2047 ఇవ్వాలని అప్పట్లో ఆదేశించారు. ప్రతినెలా నిర్వహణ కోసం రూ. 2, 20,62,566 మంజూరు చేసి నాలుగైదు నెలలు కొన్నింటికి మాత్రమే ఇచ్చారన్నారు. తరువాత ఏ ఒక్క నెల కూడా డబ్బులు ఇవ్వకుండా కోట్లు స్వాహా చేసినట్లు ఆరోపిం చారు. ఇలా 2020-24 మధ్యకాలంలో రైతు భరోసా కేంద్రాలకు ఇచ్చిన మెయింటెనెన్స్ డబ్బుల పంపిణీలో రూ.104 కోట్ల అవినీతి జరిగిందని తెలిపారు. ఆర్‌బీకేలలో పనిచేసే సిబ్బంది కార్యాలయ నిర్వహణ కోసం వారి సొంత డబ్బులు ఖర్చు పెట్టుకోవడం జరిగింది. ఈ నిధులన్నీ ముఖ్య నేత నుంచి మొదలుకొని ఏడీ కార్యాలయం వరకు ఉన్న అధికారులు, కొందరు ప్రజా ప్రతినిధులు స్వాహా చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ఆర్‌బీకే సిబ్బందిని ఎవరిని అడిగినా తమకు నిర్వహణ ఖర్చులు ఇవ్వలేదని చెబుతున్నా రు..అవినీతి జరిగిన మాట వాస్తవం. విజిలెన్స్ లేదా సీబీసీఐడీతో విచారణ జరిపించా లని కోరారు. నిర్వహణ నిధులను రైతు సేవా కేంద్రాలకు సక్రమంగా అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

### *మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి - 43 మందికి ఎల్‌వోసీ పత్రాలు*

రాయచోటి (చైతన్యరథం): సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని, రవాణా, యువజన, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన రాయచోటిలోని అతిథి గృహంలో 43 మందికి రూ.43,72,853 సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన ఎల్‌వోసీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం కొండంత భరోసా ఇస్తుందన్నారు. పేదల ఆరో గ్య సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల వెన్నంటి ఉంటుంద న్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి చంద్రబాబు కలకాలం ముఖ్యమంత్రిగా ఉండాలని ఆకాంక్షించారు.



# యోగా విజేతలకు రవినాయుడు అభినందన



విజయవాడ(చైతన్యరథం): న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంలో గత నెల ఏప్రి ల్ 25 నుంచి 27 వరకూ జరిగిన సెకండ్ ఏషియన్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్‌లో సీనియర్ ఉమెన్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన క్రీడాకారిణి జి.కావ్యశ్రీ, సీనియర్ మెన్ విభాగంలో ప్రథమస్థానంలో నిలిచిన బీ.కే.రాముడు సోమవారం శాప్ చైర్మన్ రవినాయుడును విజయవాడలోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా యోగాలో వారు సాధించిన విజయాలను వివరించారు. అనంతరం క్రీడాకారులను రవినాయుడు అభినందించి శాప్ తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# పంటనష్టాన్ని త్వరితగతిన అంచనా వేయాలి



- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశం
- పిడుగుపాటు మృతుల కుటుంబాలను ఆదుకుంటాం
- అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు భరోసా

శ్రీకాకుళం (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం అకాలవర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. విపత్తుల సమయాల్లో వారికి అండగా నిలిచి వారికి సహాయాన్ని అందించి ఆర్థికంగా ఆదుకుంటుందని పేర్కొన్నారు. అధికారులకు తక్షణమే పంట నష్టాన్ని అంచనావేయాలని ఆదేశించారు. నష్టపోయిన రైతాంగానికి రానున్న రోజుల్లో ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే విధంగా అధికారులు రైతులకు సూచ నలు అందించాలని ఆదేశించారు. అలాగే పిడుగుపాటుకు గురై మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. వివిధ జిల్లాల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆయా జిల్లాల్లో పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవన పంటలు, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా ఇచ్చారు.

# కూటమి పాలనలో శరవేగంగా పోలవరం పనులు

- 2027 గోదావరి పుష్కరాల ముందే నిర్మాణం పూర్తి
- ప్రాజెక్టు నిర్వాసితులకు చంద్రబాబు అభయహస్తం
- 2014-19 మధ్య సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్లు
- గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పనులను నిర్లక్ష్యం చేశారు
- కేటాయించిన నిధులను దారిమళ్లించి స్వాహా చేశారు
- మాజీ మంత్రి పీతల సుజాత ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం నిర్మాణ పనుల ను పరుగులు పెట్టిస్తున్నారని మాజీ మంత్రి పీతల సుజాత పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడా రు. పోలవరం ప్రాజెక్టు దేశానికే ఒక ఆదర్శమైన ప్రాజెక్టు.. ఒక సంకల్ప బలంతో చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు పనులను వేగంతంగా ముందుకు తీసుకెళుతున్నారు. త్వరగా ఈ ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేయాలన్నదే ఆయన ఆకాంక్ష. పోలవరం ద్వారా వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నీరు చివరి ఆయకట్టు వరకు చేరాలన్నదే ఆయన ఆశయం. పోలవరం రాష్ట్రాన్ని కరవు నుంచి కాపాడే ఒక సంజీవని వంటిదని పేర్కొన్నారు.

చిత్తశుద్ధి గల నాయకుడితోనే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సాధ్యమవుతుందని చంద్రబాబు చేసి చూపిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుపై చాలా నిర్లక్ష్యం వహిం చింది. పోలవరం నిర్మాణానికి కేటాయించిన నిధులు దారి మళ్లించారు. రివర్స్ టెం డరింగ్ ద్వారా రూ.25 వేల కోట్ల వ్యయ భారాన్ని మోపారని ధ్వజమెత్తారు. పోల వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేయడంతో పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి. జగన్ నిర్లక్ష్యం వల్లనే డయాఫ్రం వాల్ కొట్టుకుపోయింది.

చంద్రబాబు అధికారంలోకి రాగానే నూతన డయాఫ్రం వాల్ పనులు రూ.990 కోట్ల తో చేపట్టారు. వైసీపీ నిర్లక్ష్యం కారణంగా గత ఐదేళ్ల కాలంలో రూ.45 వేల కోట్లను రైతులు నష్టపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పోలవరం నిర్మాణ పనులు అత్యం త నాణ్యతతో చేయిస్తుందని తెలిపారు. చంద్రబాబు రాత్రింబవళ్లు పోలవరం పను లపై సమీక్షలు చేస్తున్నారు. పనులు శరవేగంగా పరుగులు పెట్టిస్తున్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన 11 నెలల్లోనే కేంద్రం రూ.12,157 కోట్లు ఇచ్చేలా చంద్రబాబు ఒప్పించారు. పోలవరం ప్రాజెక్టు ద్వారా నష్టపోయిన నిర్వాసిత గ్రామాల ప్రజలకు చంద్రబాబు అండగా నిలిచారు. వారికి దగ్గరుండి 26 కాలనీలు నిర్మించేలా చేశారు. వేల కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాం. వారి అకౌంట్లలో పారదర్శ కంగా నిధులు జమ చేయడం జరిగింది. వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించారు. జగన్ హయాంలో వారి కోసం ఒక్క ఇళ్లు కూడా నిర్మించలేదు. వారి హయాంలో నష్టపోయిన నిర్వాసితులకు ఇటీవల కూటమి ప్రభుత్వంలో సంక్రాంతికి రూ.1000 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. మార్చి నెలలో చంద్రబాబు నిర్వాసితు లతో సమావేశం నిర్వహించి వారికి భరోసా కల్పించారు. పోలవరం ఎడమ కాలువ కు సంబంధించి రూ.1000 కోట్లతో 8 దశల్లో పనులు ఇప్పటికే జరుగుతున్నాయి. తాజాగా అంతర్జాతీయ నిపుణులు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు సందర్శించి దిశా నిర్దేశం చేశారు. చంద్రబాబు చొరవతో నిర్మాణ పనులు శరవేగంగా జరుగు తున్నాయని తెలిపారు. ఇదంతా చంద్రబాబు కృషి, పట్టుదల, చిత్తశుద్ధి, సంకల్ప బలంతోనే సాధ్యమైందన్నారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు.

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు నిర్వాకం

# భూమిని కబ్జా చేసి చెరువు తవ్వించాడు

- ప్రజావినతుల్లో బాధితురాలి ఫిర్యాదు
- మరో వైసీపీ నేత కబ్జాపైనా గోడు
- అర్జీలు స్వీకరించిన అనురాధ, పట్టాభిరామ్





మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజా వినతు ల స్వీకరణ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అర్జీలు స్వీకరించారు. వినుకొండ మండలం కొప్పుకొండ గ్రామంలో తమ పేరుతో ఉన్న భూమిలో తమకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా నాటి వైసీపీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు దౌర్జన్యంగా చెరువును తవ్వించాడని గుంటూరు జిల్లా తాడికొండ మండలానికి చెందిన షేక్ మహబున్నీసా ఫిర్యాదు చేశారు. విచారించి తమకు న్యాయం చేయాలని ఆమె అభ్యర్థించారు.

విశాఖ జిల్లా గాజువాక మండలం పెదగంట్యాడ గ్రామంలో తాము కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న స్థలాలను వైసీపీ మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తమ్ము డు తిప్పల గురుమూర్తి కొడుకు నితీష్‌కుమార్ కబ్జా చేశాడని విజయవాడకు చెందిన పరుచూరి రామ్మోహనరావు, పరుచూరి జయశ్రీ, పిన్నమనేని గోపాలకృష్ణ ఫిర్యాదు చేశారు. తమ స్థలాలను సర్వే చేసి న్యాయం చేయాలని వినతిపత్రం ఇచ్చారు.

ఎన్టీఆర్ జిల్లా విసన్నపేట మండలం కోటిపల్లి గ్రామంలో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ లేక గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని.. త్వరగా సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

సత్తెనపల్లిలో ఉన్న మరొకరి స్థలాన్ని గారపాటి శ్రీనివాస్, అత్తిపట్ల జగన్నాధరావు అనే వ్యక్తులు వారిదిగా చూపించి దొంగ రిజిస్ట్రేషన్ చేసి తన నుంచి డబ్బులు తీసుకుని మోసం చేశారని గుంటూరుకు చెందిన కాటూరి భారతలక్ష్మి వాపోయారు. వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని వినతిపత్రం ఇచ్చారు.



1950 నుంచి తమ స్వాధీనంలో ఉండి తమకు స్వంతమైన భూమిని వైసీపీ పాల నలో పాలెంపల్లి సుబ్బరామిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి ఆక్రమించుకున్నారని కె.పి.శాంసన్ తెలి పారు. హైకోర్టు ఆర్డర్ ఉన్నా.. జాయింట్ కలెక్టర్ ఆదేశించినా తహసీల్దారు పట్టించు కోవడం లేదని..తమ భూమిని కబ్జా నుంచి విడిపించాలని కోరారు.

గుంటూరు జిల్లా వెంకగళాయపాలెం గ్రామంలో తాను, తన బావ కలిసి గతంలో కొన్న భూమి అన్యాక్రాంతమైందని హైదరాబాద్‌కు చెందిన జి.రమేష్‌బాబు ఫిర్యాదు చేశారు. కబ్జాదారుల నుంచి తమ భూమిని విడిపించి తమకు న్యాయం చేయాలని కోరారు.

2019లో తమ గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల కింద సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని.. వాటికి సంబంధించిన బిల్లులు రూ.10 లక్షలు నేటికీ తమకు రాలేదని కర్నూలు జిల్లా కొసగి మండలం డి.బెలగల్ గ్రామానికి చెందిన గడ్డం గోపాల్ తెలిపారు. దయ చేసి బిల్లులు ఇప్పించాలని అభ్యర్థించారు.

దివ్యాంగుడినైన తనకు తల్లిదండ్రులు లేరని.. పింఛన్‌పైనే ఆధారపడి చదు వుకుంటున్నానని ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ గొల్లపూడికి చెందిన అన్నవరపు వరప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి తనకు మూడు చక్రాల స్కూటీని ఇప్పిం చాలని అభ్యర్థించాడు.

తన పొలంలో బోరుకు విద్యుత్ కనెక్షన్ కోసం సొంత డబ్బులతో విద్యుత్ తీగను కొనుగోలు చేశానని.. దానికి విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి లైన్ లాగాలని అధికా రులను అభ్యర్థించినా పట్టించుకోవడం లేదని ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండ లం అమానిగుడిపాడు గ్రామానికి చెందిన రైతు వేగినాటి సుబ్బయ్య ఫిర్యాదు చేశారు. దయచేసి విద్యుత్ లైన్ ఏర్పాటు చేసేలా చూడాలని కోరారు.

తన భర్త ఒంటి నొప్పుల ట్యాబ్లెట్ల కోసం మందుల షాపునకు వెళ్లగా షాపు వారే ట్రీట్‌మెంట్ చేయడంతో మరణించాడని బాపట్ల జిల్లా అద్దంకి మున్సిపాలిటీకి చెందిన పుట్టమనిడి తిరుపతమ్మ తెలిపింది. తిరిగి రీ పోస్టుమార్టం చేసి తన భర్త చావుకు కార ణమైన మందుల షాపు వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసింది.



# పథకాల అమలు, ప్రభుత్వ సేవలపై సంతృప్తి

- ఐవీఆర్ఎస్ సర్వేలో ప్రజాభిప్రాయం
- సీఎం చంద్రబాబు సమీక్షలో వెల్లడి
- ఏడాదిలో ఐదు లక్షల ఉద్యోగాలే లక్ష్యం
- ప్రాజెక్టు కోసం వినూత్నమైన కార్యాచరణ
- రంగు మారిన ధాన్యం కొనుగోలుకు ఆదేశాలు
- గృహ నిర్మాణ, సమాచార మంత్రి కొలుసు పార్థసారథి

అమరావతి(చైతన్యరథం): ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా ప్రభుత్వ పథకాల అమ లు తీరును మెరుగుపర్చేందుకు చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. సోమవారం సచివాలయం ప్రచార విభాగంలో ఆయన మీడియా తో మాట్లాడారు. ఆర్టీజీఎస్, ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరుపై ముఖ్యమంత్రి చంద్ర బాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయి? వారి సంతృప్తి స్థాయి ఏ విధంగా ఉం ది? ఏమైనా అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయా? అధికారులు ప్రజలను ఏ విధంగా అయినా ఇబ్బందులకు గురిచేస్తున్నారా? అన్న అంశాలపై ఐవీఆర్ఎస్, ఇతర మార్గాల ద్వారా కొన్ని వేలమంది లబ్ధిదారులను ఇంటర్వ్యూ చేసి నివేదికలను సేకరించడం జరు గుతుందన్నారు. గత కొన్ని మాసాలుగా సేకరించిన నివేదికలను పరిశీలిస్తే ప్రజల సం తృప్తి స్థాయి క్రమేణా పెరుగుతూ వస్తుందని తెలిపారు. ఉదాహరణకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం అమలు తీరును మూడు నాలుగు మాసాలుగా పరిశీలిస్తే ప్రతినెలా సంతృప్తి స్థాయి పెరుగుతూ రావడం గమనించడం జరిగిందన్నారు. ఇంటి వద్దనే పెన్షన్ ఇవ్వడం జరిగిందని 87.8% మంది, అధికారుల ప్రవర్తన బాగుందంటూ 85% మంది, చాలా తక్కువ మంది అక్రమ వసూలకు పాల్పడుతున్నారనే విషయాన్ని గుర్తిం చడం జరిగిందన్నారు. రెవెన్యూ సేవలు, హౌసింగ్‌పై సమీక్షలో లబ్ధిదారులు సంతృప్తి కరంగా ఉన్నట్లు ఐవీఆర్ఎస్ నివేదికలు తెలుపుతున్నాయని వివరించారు.



ప్రాజెక్టు 5.00 లక్షల ఉద్యోగాలు

దేశంలో ఎక్కడా లేని విధంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను సృష్టించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని, ఆ లక్ష్య సాధనలో భాగంగా ఏడా ది కాలంలో ఐదు లక్షల ఉద్యోగాలను సృష్టించాలనే లక్ష్యంతో ప్రాజెక్టు-5.00 లక్షల వినూత్నమైన కార్యాచరణను ప్రభుత్వం రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని గ్రాడ్యుయేట్స్ అందరికీ ఒక స్కిల్ టెస్టు పెట్టి వారి స్కిల్స్‌ను అంచనా వేసి అందుకు తగ్గట్టుగా రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న, భవిష్యత్తులో రానున్న పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందుకోసం ఒక మానిట రింగ్ ఏజెన్సీని, సర్వే ప్లాట్‌ఫారంను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ర్యాండమ్ గా, శాంపుల్‌గా దాదాపు 1,000 మందికి సచివాలయం వద్ద స్కిల్ టెస్టును నిర్వహిం చగా ఇంజనీరింగ్ విద్యార్థులు ఎటువంటి శిక్షణా లేకుండా ఉద్యోగాలు పొందేందుకు అర్హత సాధించినట్లు చెప్పారు. అయితే సైన్స్, ఇతర విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ అంజేయాల్సిన అవసరాన్ని గుర్తించినట్లు తెలిపారు. అవసరమైన వారిక వృత్తి నైపుణ్య శిక్షణను అందజేసే కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇందుకోసం రియల్ టైమ్ ఎక్స్‌ట్రాక్షన్ ఆఫ్ జాబ్ డాటా యూజింగ్ యాప్స్‌ను రూపొం దించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు.

**సకాలంలో రియల్ టైమ్ గవర్నెన్స్ దరఖాస్తుల పరిష్కారం**

రియల్ టైమ్ గవర్నెన్స్, వాట్సాప్ గవర్నెన్స్ అంశాలపై కూడా ముఖ్యమంత్రి సమీ క్షించడం జరిగిందని తెలిపారు. జనవరి 30 నుంచి ఏప్రిల్ 25 మధ్య కాలంలో దాదాపు 73.1 లక్షల దరఖాస్తులు అందాయని, వాటిలో 36.38 లక్షల దరఖాస్తులను విజయవంతంగా పరిష్కరించడం జరిగిందని తెలిపారు. వారానికి దాదాపు ఏడు లక్షల దరఖాస్తులు వస్తున్నాయని, వాటిలో 50 శాతం వరకూ విజయవంతంగా పరిష్కరిం చడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

**రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలి**

ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయా లని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేసినట్లు మంత్రి తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆదివారం కురిసిన అకాలవర్షంతో పం ట, ఆస్తి, ప్రాణనష్టం వాటిల్లితే మంగళవారానికల్లా నివేదికను ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారన్నారు. విపత్తుల నిర్వహణ నిబంధనల మేరకు మానవ, పశునష్టాలకు సం బంధించి నష్టపరిహారాన్ని వెంటనే అందజేయా లని విపత్తుల నిర్వహణ సంస్థను ముఖ్య మంత్రి ఆదేశించినట్లు చెప్పారు.

**ప్రకృతి విపత్తులపై ఖచ్చితత్వ హెచ్చరికలు**

ఉరుములు, మెరుపులు, పిడుగులు, వర్షాలు, తుఫాను, భూగర్భ జలాలు, వడగా ల్పులు తదితర 30 రకాల ప్రకృతి విపత్తులు, అంశాలకు సంబంధించి ప్రజలను హెచ్చ రిస్తూ అప్రమత్తం చేసేందుకు అవసరమై సేవలను నెలరోజుల్లో అందుబాటులోకి తీసుకు రావాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. పిడుగులతో గొర్రెల కాపరులు మరణిస్తున్న నేపథ్యంలో దగ్గర్లోని సచివాలయ అధికారులు ఆయా ప్రాంతాలకు ముందుగానే చేరుకుని వారిని అప్రమత్తం చేసేందుకు ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు.

## 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

- 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు
- పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్
- గుట్టపాడులో ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభం




కర్నూలు(చైతన్యరథం): రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలోని గుట్టపాడు గ్రామంలో ఎంఎస్ఎంఈ పార్కును ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పా టు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించినట్లు చెప్పారు. దీని ద్వారా ప్రతి నియోజకవర్గంలో పరిశ్రమలు వస్తాయని.. తద్వారా స్థానికులకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. స్థానికులకు ఉద్యోగాలు లభించేందుకు వీలుగా స్కిల్ డెవలప్ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పరిశ్రమల్లో పనిచేసేందుకు కావాల్సిన నైపుణ్యాలు యువతకు అంది స్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయాలన్న గొప్ప ఆలోచనతో సీఎం చంద్రబాబు పని చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు విజన్‌తో అప్పుడు హైదరాబాద్ అభివృద్ధి చెందిం దని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో ముందు వరుసలో నిలిపేందుకు కృషిచేస్తు న్నారని వివరించారు. ఓర్వకల్లు పారిశ్రామికవాడలో మౌలిక సదుపాయాలు కల్పించే దుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. దూపాడు నుంచి బేతంచ ర్ల వరకు ఓర్వకల్లు నోడ్ మీదుగా రైల్వే సైడింగ్ కోసం ఇటీవల కేంద్ర రైల్వేమంత్రిని కలిసి వివరించానని తెలిపారు. అంతేకాకుండా పరిశ్రమలకు నీరు అందించడంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఇప్పటికే రూ.14 వేల కోట్లతో సెమీ కండక్టర్ పరిశ్రమ ఓర్వకల్లులో పెట్టేందుకు ఒప్పందం కుదిరిందన్నారు. దీంతో పాటు ఓర్వకల్లు మొబిలిటీ వ్యాలీ ప్రాజెక్టు కూడా వచ్చిందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకే ష్ కృషితోనే ఇదంతా సాధ్యమవుతుందన్నారు. ఓర్వకల్లులో జైరాజ్ ఇస్పాత్ స్టీల్ పరిశ్రమ గతంలో టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడే ప్రారంభమైందన్నారు. టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే ఈ సమయానికి పరిశ్రమ ఉత్పత్తి ప్రారంభమై పరిశ్రమ విస్తరణ కూడా జరిగి ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటర్ పైప్‌లైన్ వర్క్ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. త్వరలో ఇది పూర్తవుతుందని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 9 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని.. వీటి ద్వారా ఐదున్నర లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టీటీడీ బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్‌గౌడ్, గుట్టపాడు సర్పంచ్ మోహన్‌రెడ్డి, అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల ప్రతిభను గుర్తించడమే ధ్యేయం

- రాష్ట్రవ్యాప్తంగా 1300 సమ్మర్ కోచింగ్ క్యాంపులు
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు
- ఐజీఎంసీ స్టేడియంలో శిక్షణ శిబిరం ప్రారంభం
- వీడియో కాన్ఫరెన్స్‌లో డీఎస్‌డీవోలకు దిశానిర్దేశం





విజయవాడ(చైతన్యరథం): క్రీడలపై ఆసక్తిని పెంచి ప్రతిభ కలిగిన క్రీడాకారు లను గుర్తించి అత్యుత్తమంగా తీర్చిదిద్దేందు కు శాప్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వార్షిక సమ్మర్ కోచింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నామని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా లోని విద్యార్థులు, క్రీడాకారులకు ప్రయోజ నకరంగా స్థానిక ఐజీ ఎంసీ స్టేడియంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంపును సోమవారం ఆయన ప్రారం భించారు. క్రీడాకారులతో కలిసి సాఫ్ట్‌బాల్, టెన్నిస్, బ్యాడ్మింటన్, బాక్సింగ్ క్రీడల్లో మమే కమై ప్రోత్సహించారు. గతంలో మెడల్స్ సాధిం చిన క్రీడాకారులకు భవిష్యత్తుపై అభద్ర తా భావం ఉండేదని, కానీ నేడు ఆ పరిస్థితి ఆంధ్ర ప్రదేశ్‌లో లేదన్నారు. సీఎం చంద్రబాబు క్రీడాకారులకు జీవిత భద్రతను కల్పిస్తూ ప్రభుత్వ కొలువుల్లో రాతపరీక్ష లేకుండా సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి ఇకపై ఏ నోటి ఫికేషన్ విడుదలైనా రాత పరీక్ష లేకుండా క్రీడాకారులు సాధించిన మెడల్స్, వారి ప్రతిభ ఆధారంగానే ఉద్యో గావకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టు బడి పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా క్రీడా కారులకు రాష్ట్రవ్యాప్తంగా అత్యుత్తమ క్రీడావసతులు కల్పించేందుకు క్రీడాప్రాధి కార సంస్థ కృషి చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడల పట్ల ఆసక్తి ఉన్నవారి కోసం క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నా మన్నారు. జిల్లాకు 50 క్యాంపులు చొప్పున 26 జిల్లాల్లో మొత్తం 1300 సమ్మర్ కోచింగ్ క్యాం పులను మే 1 నుంచి 31 వరకు నిర్వహిస్తున్నామన్నారు.

**డీఎస్‌డీవోలతో వీడియో కాన్ఫరెన్స్**

క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వార్షిక వేసవి శిక్షణా శిబిరాలను అన్ని జిల్లాల డీఎస్‌డీవోలు ప్రణాళికాబద్ధంగా, సమర్థ వంతంగా నిర్వహించాలని సూచించారు. వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణపై సోమవారం ఆయన 26 జిల్లాల డీఎస్‌డీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమ్మర్ క్యాంపుల్లో భాగంగా ప్రతిభ, నైపుణ్యం కలిగిన క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్స హించాలన్నారు. ప్రతి క్రీడాకారుడి వివరాలు తప్పనిసరిగా క్రీడాయాప్‌లో నమోదు చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రతిరోజూ క్రీడలకు సంబంధించిన సమాచారాన్ని పత్రికలు, టీవీ ఛానళ్లు, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయా లన్నారు. సమ్మర్ క్యాంపులకు ప్రజాప్రతిని ధులను సైతం ఆహ్వానించడంతో పాటు క్రీడలను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రతి జిల్లాకు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి సమ్మర్ కోచింగ్ క్యాంపుల నిర్వహ ణపై దృష్టి సారించాలన్నారు. అలాగే క్రీడాకారులందరికీ త్వరితగతిన క్రీడాసామ గ్రిని పూర్తి స్థాయిలో పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

**పారా స్విమ్మర్‌కు సత్కారం**

ఏలూరు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్విమ్మింగ్ కోచ్ బలగ గణేష్ ఇటీవల శ్రీలంక తలైమన్నార్ నుంచి ఇండియా ధనుష్ కోటి వరకు 28 కిలోమీటర్లు స్విమ్మిం గ్ చేసిన సంగతి విధితమే. 28 కిలోమీటర్లను 10గంటల 30 నిమిషాల్లో స్విమ్మింగ్ పూర్తి చేసి రికార్డు నెలకొల్పి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి మొట్టమొదటి పారా స్విమ్మర్, కోచ్‌గా నిలవడంపై అభినందనలు తెలియజేసి సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సృష్టించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో శాప్ కోచ్ కోటే శ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా డీఎస్‌డీవో అజీజ్, డీఎస్‌ఏ సిబ్బంది, క్రీడా సంఘాల నిర్వా హకులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన

## ప్రతి రైతునూ ఆదుకుంటాం : మంత్రి అచ్చెన్నాయుడు

- పంట నష్టం అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు
- తడిసిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భరోసా
- నియోజకవర్గంలోని పెండింగ్ పనులు పూర్తి చేయాలి
- ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనివ్వాలి



టెక్కలి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా గత ఆదివారం కురిసిన అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసి వారిని అన్ని విధాల ఆదుకుంటోందన్నారు. విపత్తుల సమయాల్లో వారికి అండగా నిలిచి వారికి సహాయాన్ని అందించి ఆర్థికంగా ఆదుకుంటోందని పేర్కొన్నారు. అధికారులకు తక్షణమే పంట నష్టాన్ని అంచనావేయాలని అధికారులను ఆదేశించారు. నష్టపోయిన రైతాంగానికి రానున్న రోజుల్లో ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే విధంగా అధికారులు రైతులకు సూచనలు అందించాలన్నారు. పిడుగు పాటుకు గురై మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వివిధ జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆయా జిల్లాలో జరిగిన పంటనష్టాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవన పంటలు, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి అచ్చెన్న రైతులకు భరోసా ఇచ్చారు.

**రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

నియోజకవర్గంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం రహదారు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సీసీ రహదారులు, అనుకున్న సమయం కంటే ముందుగానే పూర్తిగా చేయాలని ఆదేశించారు. మట్టి రహదారులన్నీ సీసీ రహదారులుగా నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇంకా ప్రారంభం కాని పనులు ఉంటే వేంటనే టెండర్లు పిలవాలని, అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు రవికాంత్, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనివ్వాలి**

ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సమస్యల పరిష్కారానికి వివిధ శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# మిట్ట మధ్యాహ్నం మనిషి నీడ మాయం

- ఖగోళ అద్భుతం వల్ల ఈనెల 14 వరకు రెండు నిముషాల పాటు కన్పించని నీడ



విశాఖపట్నం (చైతన్యరథం): ఖగోళ అద్భుతం వల్ల సోమవారం నుంచి ఈ నెల 14వ తేదీ వరకు మిట్ట మధ్యాహ్నం మనిషి నీడ రెండు నిమిషాల పాటు మాయమవుతుందని ఇంటర్నేషనల్ ఆస్ట్రాయిడ్స్ సర్చ్ క్యాంపెయిన్ (ఐఏఎస్‌సీ) జాతీయ కన్వీనర్ మేకా సుసత్యరేఖ తెలిపారు. ఈ పరిణామాన్ని జీరో షాడోగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. సాధారణంగా నీడ మనిషికి ఏదో ఒకపక్క కనిపిస్తుందని కాని సోమవారం నుంచి 14వ తేదీ వరకు మాత్రం ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో సూర్యకాంతి మన మీద లంబంగా పడి నీడ మాయమవుతుందని సుసత్యరేఖ వివరించారు.

**సూర్యుని స్థానం మారుతూ :** భూమి అక్షం 23.5 డిగ్రీలు వంపుగా ఉన్నందున సూర్యుడి చుట్టూ భ్రమణం చేసే సమయంలో సూర్యుని స్థానం ఉత్తర – దక్షిణ దిశల్లో మారుతూ ఉంటుందని సుసత్యరేఖ వెల్లడించారు. ఏటా రెండు సందర్భాల్లో కర్కాటక, మకరరేఖల మధ్య ఉన్న ప్రదేశాల్లో మధ్యాహ్నం సమయాల్లో సూర్యకిరణాలు భూమిపై సంపూర్ణ లంబంగా పడతాయని చెప్పారు. దీనివల్ల నిలువు వస్తువుల నీడ రెండు నిమిషాల వరకు పూర్తిగా మాయమవుతుందని వివరించారు. ఖగోళ శాస్త్రవేత్తలు సూర్యుని కదలిక, స్థానాన్ని అధ్యయనం చేసేందుకు జీరోషాడో ఎంతగానో ఉపకరిస్తుందని సుసత్యరేఖ తెలిపారు.

# వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి 30 ఏళ్లు వెనక్కి

## •మంత్రి కొల్లు రవీంద్ర మండిపాటు... అనకాపల్లిలో టీడీపీ ప్రత్యేక సమావేశం



అనకాపల్లి (చైతన్యరథం): వైసీపీ దుర్మార్గపు పాలనలో ఏపీ అభివృద్ధి 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందని రాష్ట్ర గనులు, భూగర్భ జలాలు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. అనకాపల్లి జిల్లా సబ్బవరంలోని జీఎస్ కళ్యాణమండపంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనిశ్చితి పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు టీడీపీ, జనసేన ఒక తాటి మీదకు వచ్చాయన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు. పెందుర్తి నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తల్లో నెలకొన్న అనిశ్చితిని గ్రహించానని, పొత్తుల్లో భాగంగా ఇక్కడ జనసేనకు సీటు ఇవ్వాల్సి వచ్చిందని చెప్పారు. ఇక్కడి టీడీపీ కార్యకర్తలకు అన్యాయం జరగకుండా చూసుకునే బాధ్యత తనదన్నారు. రాష్ట్రంలో జనసేన, బీజేపీ, ఎవరి పార్టీని వారు బలోపేతం చేసుకున్నందువల్ల మనం కూడా టీడీపీని బలోపేతం చేసుకోవలసిన ఆవశ్యకత ఉందని చెప్పారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గోరంట్ల

రాజమహేంద్రవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తూ సీసీ రోడ్లు, డ్రైన్లు, తాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెడుతోందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. గత ఆదివారం మధ్యాహ్నం స్థానిక ఇందిరా కాలనీ వద్ద ఎర్రకొండపై రూ.2.35 కోట్లతో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ నుంచి రామపాదాల రేవు వరకు, ఉడతా వారి వీధిలో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ధవళేశ్వరంలో జలజీవన్ మిషన్‌లో భా గంగా గోదావరి నీటిని కుళాయిల ద్వారా ఇంటింటికి అందించడానికి ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు నిర్మి స్తున్నామని, త్వరలోనే గ్రామంలో అవసరమైన సీసీ డ్రైన్ల నిర్మాణం పూర్తి చే స్తామని హామీ ఇచ్చారు. మధ్యలోనే నిలిచిపోయిన ప్రధాన మురుగుడ్రైన్, ఊర కాలువను అభివృద్ధి చేయడానికి అంచనాలు రూపొందించడానికి అధికారులను ఆదేశించారు. పుష్కరాలు నాటికి గోదావరి బండ్ రోడ్డును, ఘాట్లను అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. చిన్నచిన్న అభివృద్ధి పనులను ప్రభుత్వంపై ఆధారపడకుండా స్థానికులు ముందుకు వచ్చి చేసుకోవాలన్నారు. దీంతో లైటింగ్ పనులకు కాంట్రాక్టర్ సుబ్బరాజు రూ.2లక్షలను ప్రకటించారు. ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణం రూ.4కోట్లతో పంపు హౌస్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు యడ్ల మహేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు, ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవరావు, వాసిరెడ్డి రాంబాబు, మచ్చేటి శివసత్యప్రసాద్, పందూరి అప్పారావు, ఆళ్ల ఆనందరావు, పిన్నంటి ఏకబాబు, బత్తిన బ్రదర్స్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ శస్త్ర చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న స్థానిక బోట్ ఆఫీస్ నివాసి గ్రంధి సుజాతకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.50 వేలు చెక్కును ఆదివారం గోరంట్ల నివాసంలో ఆమెకు ఎమ్మెల్యే అందజేశారు. యర్రమోతు ధర్మరాజు, పిన్నంటి ఏకబాబు, సావాద శ్రీనివాస రెడ్డి, వర్రే రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఈసెట్, రేపు ఐసెట్ పరీక్షలు...

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు ప్రవేశ పరీక్షలు నేటి నుంచి ప్రారంభమవనున్నాయి. మే 6 నుంచి జూన్ 13 వరకు దాదాపు ఎనిమిది ప్రవేశ పరీక్షలను ఉన్నత విద్యా మండలి వరుసగా నిర్వహించనుంది. ఈ మేరకు తాజాగా షెడ్యూల్ కూడా విడుదల చేసింది. మే 6న ఈసెట్, 7న ఐసెట్ పరీక్షల నిర్వహణకు ఇప్పటికే ఏర్పాట్లు కూడా పూర్తి చేసింది. పరీక్ష కేంద్రాల వద్దకు నిర్ణీత సమయానికంటే ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని ఉన్నత విద్యా మండలి స్పష్టం చేసింది.

ఇప్పటికే పరీక్షల తేదీల వారీగా హాల్‌టికెట్లను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపింది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్‌టికెట్‌తో పాటు వ్యక్తిగత గుర్తింపు కార్డు, బ్లాక్ లేదా బ్లూ బాల్‌పాయింట్ పెన్నును మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లాలని సూచించింది. ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను అనుమతించబోమని స్పష్టం చేసింది. హాల్‌టికెట్‌పై ముద్రించిన వివరాలపై అభ్యంతరం ఉంటే పరీక్షా కేంద్రంలోని అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, విద్యార్థులందరూ తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు అరగంట ముందే చేరుకోవాలని సూచించింది. ఈ మేరకు ఏపీ ఈసెట్‌ను మంగళవారం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి దుర్గాప్రసాద్ తాజాగా ఓ ప్రకటనలో వెల్లడించారు.

ఈసెట్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా లేటరల్ ఎంట్రీ కింద డిప్లొమా పూర్తి చేసిన వారికి ఇంజినీరింగ్ సెకండియర్‌లో నేరుగా ప్రవేశాలు కల్పిస్తారు. ఈసెట్ పరీక్ష మే 6వ తేదీన మొత్తం రెండు షిఫ్టులలో ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో జరగనుంది. మొదటి షిఫ్ట్ ఉదయం సెషన్ 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుంది. ఇక మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు సెకండ్ షిఫ్ట్‌లో జరుగుతుంది.



# చికిత్స పొందుతూ టీడీపీ సీనియర్ నాయకుడు మృతి

ఎచ్చెర్ల (చైతన్యరథం): జరజాం జంక్షన్ జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో గాయపడిన రణస్థలం మండలం వేల్పురాయి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు బాలి సింహాచలం(65) శ్రీకాకుళంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొం దుతూ ఆదివారం సాయంత్రం మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. సింహాచ లం, అదే గ్రామానికి చెందిన అడపా శ్రీనుతో కలిసి శ్రీకాకుళం ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో శ్రీను మృతి చెందగా, సింహాచలం చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. సింహాచలానికి భార్య కాంతారత్నం, కుమారులు ఉన్నారు. కాగా కాంతారత్నం గతంలో ఎంపీటీసీగా సేవలందించారు. ఒకే ప్రమాదంలో ఇద్దరు వృద్ధులు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## తడిచిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం : ఎంపీ పుట్టా మహేష్

- రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా... దెబ్బతిన్న పంటల పరిశీలన



పోలవరం (చైతన్యరథం): రబీ సీజన్ లో రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనకు సోమవారం బయలుదేరిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మార్గమధ్యంలో పోలవరం మండలం గూటాల, పట్టిసం వద్ద రహదారిపై ఆరబోసిన ధాన్యపు రాసులను ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులతో కలిసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. లక్ష్యం మేరకు దాన్ని సేకరణ పూర్తయిందని అధికారులు చెబుతున్నారని, తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీకి విజ్ఞప్తి చేశారు. అకాల వర్షాల వల్ల రహదారులపై ఆరబోసిన ధాన్యం రాసులు తడిసిపోతున్నాయని రైతులు వాపోయారు. తక్షణం స్పందించిన ఎంపీ జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డికి ఫోన్ చేసి రైతుల సమస్యలు వివరించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్కు ఎంపీ సూచించారు. వ్యవసాయ శాఖ అధికారి అందుబాటులో ఉండటం లేదని పలువురు రైతులు ఎంపీకి ఫిర్యాదు చేశారు. వ్యవసాయశాఖ అధికారికి ఎంపి ఫోన్ చేసి బాధ్యతగా పనిచేయాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పట్టిసం సమీపంలో రహదారి పక్కన ఆరబోసిన మొక్కజొన్న కండెలను పరిశీలించిన ఎంపీ మహేష్ కుమార్ రైతుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మొక్కజొన్న కండెలు ఆరబెట్టేందుకు ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోయారు. మొక్కజొన్న కండెలు ఆరబోసేందుకు ప్లాట్ ఫారంలు, గోదాముల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఎంపీ మహేష్ కుమార్ సూచించారు.

## కౌలు రైతలకు శుభవార్త... తర్వలోనే అన్నదాత సుఖీభవ!



ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది.. ఇప్పటికే పలు హామీలను అమలు చేస్తుండగా.. మే నెలలో మరో రెండు పథకాలను నెరవేర్చేందుకు సిద్ధమైంది. వీటిలో ముఖ్యమైనది అన్నదాత సుఖీభవ పథకం.. ప్రభుత్వం ఒక్కో రైతుకు రూ.20 వేలు చొప్పున సాయం అందజేయనుంది. ఈ పథకాన్ని సొంత భూమి లేని కౌలు రైతులకు కూడా ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది. ఏపీ ప్రభుత్వం అందించే రూ.20 వేలను.. మూడు విడతల్లో ఇస్తారు. ఈ రూ. 20 వేలల్లో 'పీఎం కిసాన్' పథకం కింద ఇచ్చే రూ.6 వేలు కూడా కలుపుతారు. అటవీ భూములపై హక్కులు ఉన్నవారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకానికి సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు రైతుల వివరాలను పరిశీలించి, అర్హుల జాబితాను తయారు చేస్తారు. ఈ నెల 20వ తేదీలోగా ఈ జాబితాను వెబ్ సైట్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం సూచించింది. కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభిస్తామని చెప్పిన సంగతి తెలిసిందే. ఈ పథకం అమలుకు సంబంధించి వ్యవసాయశాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. కాగా ఇప్పటికే మరణించిన లబ్ధిదారుల పేర్లను తొలగించడం, భూ రికార్డులకు అనుగుణంగా లబ్ధిదారుల నమోదు, రైతుల ఐడీ నంబర్లు, పెండింగ్‌లో ఉన్న ఆధార్, ఈకేవైసీ వివరాల సవరణ వంటి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది. అటవీ హక్కుల చట్టం కింద హక్కులు పొందిన గిరిజనులకు, అలాగే ప్రత్యేకంగా గుర్తించబడిన అత్యంత వెనుకబడిన గిరిజన వర్గాలకు చెందిన అర్హుల ఎంపిక కోసం గిరిజన శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించింది.

## పోలవరం ప్రాజెక్టును సందర్శించిన అంతర్జాతీయ నిపుణులు



పోలవరం (చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టును అంతర్జాతీయ నిపుణుల బృందం సందర్శించింది. మూడు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం రిచర్డ్ డొన్నెల్లి, సీన్ హించ్ బెర్జర్, జియాన్ఫ్రాన్కో డి సికో, డేవిడ్ బి పాల్ ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించారు. వీరితో పాటు పీపీఏ సభ్య కార్యదర్శి ఎం.రఘురాం, కేంద్ర జలసంఘం అధికారులు, సరబ్జిత్ సింగ్ భక్షి, రాకేశ్, హేమంత్ గౌతమ్, అశ్వనీకుమార్ వర్మ, గౌరవ్ తివారీ, సీఎస్ఎంఆర్ఎస్ అధికారులు మనీష్ గుప్తా, లలిత్ కుమార్ సోలంకి పనులు జరుగుతున్న తీరుపై సమీక్షించారు. ప్రాజెక్టు సీఈ కె.నరసింహమూర్తి, ఎంఈఐఎల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్‌బాబు పనుల పురోగతిని వారికి వివరించారు. అంతర్జాతీయ నిపుణుల బృందం సభ్యులు డయాఫ్రంవాల్ నిర్మాణం, ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనుల వేగవంతంపై అధికారులు దిశానిర్దేశం చేశారు. అక్కడే ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని వారు పరిశీలించారు. అదేవిధంగా ప్రాజెక్టు ప్రాంతంలోనే ఉండి డిజైన్లు, పనులను పరిశీలించనున్నారు.

కుంగిన గైడ్‌బండ్ లోపాల సవరణకు అంతర్జాతీయ నిపుణుల బృందం శాశ్వత పరిష్కార మార్గాలను చూపనున్నారు. అప్రోచ్ ఛానల్‌పై తమ అభిప్రాయాలు తెలియజేయనున్నారు. అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రాజెక్ట్ డిజైన్లు, గ్యాప్ వన్‌లో చేపడుతున్న పనులు, డ్యామ్ నిర్మాణంపై చర్చించనున్నారు. మరోవైపు ఎగువ కాఫర్ డ్యామ్ పటిష్ఠతపై ఆరా తీశారు.

**కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ఏపీ ప్రభుత్వం లేఖ :** కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ఆంధ్రప్రదేశ్ సర్కార్ లేఖ రాసింది. ఈరోజు జరిగే త్రిసభ్య కమిటీ సమావేశానికి హాజరు కాలేమని అందులో వివరించింది. పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు నిపుణులు వస్తున్నారని అందులో తెలిపింది. ఈ నెల 10 తర్వాత త్రిసభ్య కమిటీ భేటీ ఏర్పాటు చేయాలని ఏపీ ఈఎన్?సీ విజ్ఞప్తి చేశారు. ఇకపై కృష్ణా బోర్డు సమావేశాలు విజయవాడలోనే నిర్వహించాలని కోరారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కూటమి ప్రభుత్వం వచ్చాక పరుగులుపెడుతోంది. సవాళ్లను దాటుకొని ముందడుగు వేస్తోంది. కేంద్ర జల్‌శక్తి, కేంద్ర జలసంఘం కలిపి విదేశీ నిపుణుల కమిటీని నియమించింది. ఇందులో భాగంగా దేశ, విదేశాలకు చెందిన నిపుణులు వచ్చి ప్రాజెక్టును సందర్శించారు. మేధోమథనం చేసి, ఎలా ముందుకు వెళ్లాలన్న అంశాలను కొలిక్కి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలోనే కొత్తగా డయాఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభమైంది. ఈ సంవత్సరం జనవరిలో డీ వాల్ నిర్మాణం ప్రారంభించారు.

## ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది

- అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మంత్రి నాదెండ్ల



పెద్దాపురం (చైతన్యరథం): రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం పెద్దాపురం మండలం జే.తిమ్మాపురం, జగ్గంపేట మండలం కాట్రాపల్లి గ్రామాల్లో ఆదివారం కురిసిన అకాల వర్షంతో కల్లాలలో తడిచిపోయిన ధాన్యాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామిబీ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, పౌరసరఫరాలు, వ్యవసాయం, సహకార శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కల్లాల్లో ధాన్యం ఎండబెట్టుతున్న రైతులతో మాట్లాడి కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తుందని భరోసా కల్పించారు. భోజనం విరామం అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ రూరల్ నియోజకవర్గం కాకినాడ రూరల్ మండలం చీడిగా హైవే రోడ్డుపై తడిచిపోయిన ధాన్యాన్ని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీతో కలిసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... అకాల వర్షం కారణంగా రైతులకు అపార నష్టం కలిగిందన్నారు. ఈ వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం బాధ్యత తీసుకుని కొనుగోలు చేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని బట్టి హడావిడిగా రైతులు ఎవరూ తొందరపడి దళారులు, మధ్యవర్తుల బారినపడి తక్కువ ధరకు తమ ధాన్యాన్ని అమ్ముకోవద్దని మంత్రి హితవు పలికారు. కాకినాడ జిల్లాలో ఇప్పటివరకు రైతు సేవా కేంద్రాల ద్వారా 59 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కనుగోలు చేయడం జరిగిందన్నారు. 95 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న కనీస మద్దతు ధరకు మాత్రమే ప్రతి ఒక్క రైతు ధాన్యాన్ని అమ్ముకోవాలని ఆయన తెలిపారు. గత సంవత్సరం వైసీపీ ప్రభుత్వంతో పోల్చుకుంటే 11 లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా కూటమి ప్రభుత్వం కనుగోలు చేసిందన్నారు. రాష్ట్ర చరిత్రలో మొట్టమొదసరిగా 11 వేల 300 కోట్ల రూపాయలు రైతులు ఖాతాల్లో జమ చేసామని తెలిపారు. కాకినాడ జిల్లాలో 225 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సిబ్బందితోపాటు గోనె సంచలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ అకాల వరుసల ప్రభావం కొన్ని ప్రాంతాల మీద అధికంగా పడిందని రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎవరు అపోహలు నమ్మవద్దని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంత్రి పర్యటనలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెడెం దొరబాబు, పౌరసరపల సంస్థ మేనేజర్ ఎం.దేవులా నాయక్, వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్ కుమార్, సహకార శాఖ అధికారులు ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది



రామచంద్రపురం (చైతన్యరథం): విద్యా ప్రమాణాల పెంపునకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని మంత్రి సుభాష్ అన్నారు. రామచంద్రపురంలో పీఎం ఉషా పథకం క్రింద మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. సర్వారాయ షుగర్స్ సీఎస్ఆర్ నిధులతో సమకూర్చిన ఫర్నిచర్‌ను మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల సంఖ్య ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఉషా పథకం క్రింద రాష్ట్రంలోని 19 కళాశాలలకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఉషాపథకం నిధులతో 13 అదనపు తరగతి గదులు నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రామకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు అక్కల రిష్వంత్‌రాయ్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, వార్డు కౌన్సిలరు వాడ్రేవు సాయి ప్రసాద్, కళాశాల సిబ్బంది, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నీ నీతిమాలిన ఆరోపణలకు స్పందించాల్సిన అవసరం లేదు

●మాజీ ఎంపీ కేశినేని నానికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ ఎంపీ కేశినాని చిన్ని తన సోదరుడు కేశినేని నానికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కేశినేని నాని తనపై పసలేని ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఆయన విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని కేశినేని చిన్ని అన్నారు. తనపై బురదచల్లడమే పనిగా పెట్టుకున్నారని, ఆరోపణలు తప్పు ఆధారాలు ఏమీ లేకుండానే విమర్శలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. " కేశినేని నాని నీ నీతిమాలిన ఆరోపణలకు స్పందించాల్సిన అవసరం లేదు. ప్రజా ప్రతినిధిగా ప్రజలకు, మా పార్టీ క్యాడర్‌కు స్పష్టత ఇవ్వడం కోసం, వెన్ను పోటుదారుడు, నయవంచకుడు, నమ్మక ద్రోహి, జగన్‌రెడ్డికి గూఢచారిగా పని చేసిన వ్యక్తివి నువ్వు.. నేడు పనిగట్టుకుని చేసే పనికిమాలిన పసలేని ఆరోపణలపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి. నేను క్రియాశీల రాజకీయాల్లో అడుగు పెట్టడానికి ముందు మా సంస్థకు చెందిన ఆస్తి సరిహద్దులో కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి సంస్థకు చెందిన స్థలం వుండటం కారణంగా సంయుక్తంగా నిర్మాణం చెపడ్డాడానికి 2021లో రిజిస్టర్ అయిన సంస్థ. అందుకు సంబంధించిన వివరాలు పబ్లిక్ డొమైన్‌లో అందరికి అందుబాటులో వుండేవే. క్రియాశీలక రాజకీయాల్లోకి అడుగు పెట్టాలని నిర్ణయం తీసుకున్న తర్వాత కసిరెడ్డి సంస్థతో ఎటువంటి నిర్మాణాలు జరపకుండా ఆనాడే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ నిర్ణయం కారణంగా ఆర్థికంగా నష్టపోవడం జరిగింది. అమెరికా, దుబాయ్ కంపెనీలు అంటూ నానీ సృష్టించిన ఫేక్ కంపెనీలను నిరూపించాల్సిన భాధ్యత, నాపై ఆరోపణలు చేసిన వారిపైనే ఉంటుంది. జగన్‌రెడ్డి లాంటి కాలకేయుడు పాలనలో కన్నతల్లి లాంటి పార్టీని వెన్ను పోటు పొడిచి, జె గ్యాంగ్‌తో కుట్రపన్ని ఈ సదరు 'పెద్ద' చిమ్మిన విషం ప్రజలు, పార్టీ మరువలేదు. నీలో సత్తావుంటే నాకు కసిరెడ్డికి మధ్య ఆర్థిక లావాదేవీలను నిరూపించు. లేదంటే ఉత్తరాల పేరుతో ఉత్త చెత్త కట్టిపెట్టు." అంటూ కౌంటర్ ఇచ్చారు.

# నారా లోకేష్‌ను కలిసిన నూజెండ్ల టీడీపీ నేతలు

వినుకొండ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుతో నూజెండ్ల టీడీపీ నేతల భేటీ నూజెండ్ల మండలం తెలుగుదేశం పార్టీ నేతలు గంగినేని ఆంజనేయులు ముందు సుబ్బారావు గంగినేని చంద్రశేఖర్ లగడపాటి హనుమంతరావు తదితరులు నారా లోకేష్‌ని సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా నూజెండ్ల మండలంలో మన కూటమి వచ్చాక చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ పరిస్థితిపై చర్చించారు పార్టీలో తాము చేసిన సేవలను గుర్తించి సముచిత స్థానం కల్పించాలని నామినేటెడ్ పోస్టులు భర్తీలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు వైసీపీ దాడుల్లో ఆ పార్టీ వైసీపీ నేత పీకే ఖాన్ తనపై మీరు చేపట్టిన యువ గళం పాదయాత్ర సందర్భంగా తన తలపై గాయపరిచారని గంగినేని ఆంజనేయులు ఈ సందర్భంగా లోకేష్‌కి వివరించారు వీటన్నింటినీ సానుకూలంగా విన్న లోకేష్ పార్టీలో పనిచేసిన వారికి మంచి సముచిత ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.




# జగన్ పంజరంలో చిలక కేశినేని నాని : టీడీపీ నేత బేగ్



విజయవాడ (చైతన్యరథం): "జగన్ పంజరంలో చిలక కేశినేని నాని... ఇది ముమ్మాటికి రాజకీయ దాడి" అని టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి బేగ్ విమర్శించారు. రాజకీయ సన్యాసం తీసుకుంటున్నానని ఆర్భాటపు ప్రకటనలు గుప్పించిన నాని నేడు జగన్ దర్శకత్వంలో రాజకీయ దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. కేశినేని శివనాథ్ (చిన్ని) ఎదుగుదలను సహించలేని నాని ట్వీట్లు బహిరంగ లేఖలతో రాజకీయ ఫీట్లకు పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు. క్రియాశీలక రాజకీయాల్లో రాకముందు ఫ్రైడ్ ఇన్ఫ్రా కాన్ ఎల్.ఎల్.పీ ఈశాన్వి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో మద్యం కుంభకోణ కుట్ర దారుడు కేశిరెడ్డితో అప్పట్లో దోస్తీ ఉన్న మాట నిజమేనని చిన్ని తన నిజాయితీని ఒప్పుకున్నారని ఈ సందర్భంగా ఉదాహరించారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన తరువాత కేశిరెడ్డితో స్నేహ సంబంధాలను పూర్తిగా తేజించిన చిన్నిపై రాజకీయ దాడి చేస్తూ నాని వికృత ఆనందం పొందడం హేయమైన చర్యగా అభివర్ణించారు. తెరవెనుక నుండి నాని లాంటి ఎన్ని బాణాలు వదిలినా జగన్ రాజకీయ భవిష్యత్తు ముగిసినట్లే నన్నారు. ఇకనైనా జగన్ ఉచ్చు, పంజరాల నుండి బయటపడి నాని తన హుందాతనాన్ని కాపాడుకోవాలని, లేదంటే టీడీపీ శ్రేణులు చూస్తూ ఊరుకోబోరని బేగ్ ఈ సందర్భంగా గట్టిగా హెచ్చరించారు.

# మద్యం దొంగలకు మొదలైన కౌంట్‌డౌన్ : మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న మద్యం కుంభకోణంలోని పాత్రదారులకు కౌంట్ డౌన్ మొదలైందని, ఇకపై వారు తప్పించుకోలేరని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ వ్యాఖ్యానించారు. మద్యం కుంభకోణంలో హైకోర్టు, సుప్రీం కోర్టు కూడా ముందస్తు బెయిలుకు నిరాకరించడంతో తాడేపల్లి ప్యాలెస్ వర్గాలు భయంతో వణికిపోతున్నాయని అన్నారు. జగన్ మాజీ పిఎ ధనుంజయరెడ్డి, పిఎ పి.కృష్ణమోహన్ రెడ్డి, అలాగే జగన్ సతీమణి భారతి ఆర్థిక వ్యవహారాలు చూసే గోవిందప్ప ఏ క్షణంలోనైనా అరెస్టు కావొచ్చునని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో మద్య నిషేధం మాటున, దొంగల ముఠా చేసిన లిక్కర్ స్కాం ముసుగు నేడు తొలగిందని, రాష్ట్రంలో జరిగిన మద్యం తయారీ, సరఫరా, విక్రయాలు అన్నింటికీ కర్త కర్మ క్రియ జగన్ రెడ్డేనని అన్నారు. తన పార్టీ వారితో నాసిరకం మద్యం తయారు చేయించి, దాన్నే అధిక ధరకు అమ్ముతూ, ఐదేళ్లలో 35 వేల మంది పేదల ప్రాణాలు తీశాడని మండిపడ్డారు. రాష్ట్రంలో 35 లక్షలకు పైగా మందుబాబులు జగన్ కల్తీమద్యం దెబ్బతో వివిధ అనారోగ్య సమస్యలతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఆసుపత్రుల పాలైయ్యారని, జే బ్రాండ్ మద్యాన్ని అమ్మి అమాయకుల్ని పొట్టనపెట్టుకున్నారని ఆ పాపం ఇప్పుడు పండిందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో 106 మద్యం బ్రాండ్ లు వచ్చాయని, జేబ్రాండ్ విష మద్యం సొమ్మంతా తాడేపల్లి నివాసానికి చేరిందని, వెంటనే అధికారులు తాడేపల్లి ప్యాలెస్, బెంగుళూరు ప్యాలెస్ లను సీజ్ చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. దశలవారీగా మద్య నిషేధం అమలు చేస్తామని 2019 ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన జగన్... అధికారంలోకి వచ్చాక మాట మార్చి మడమ తిప్పాడని... ప్రభుత్వ దుకాణాలు పెట్టించి ఊరుపేరూ లేని బ్రాండ్లను అధిక ధరలకు అమ్మించారని అన్నారు. గత ఐదేళ్లలో 'మద్యం'లో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రూ.18,000 కోట్ల వరకూ నష్టం వాటిల్లిందని, ఢిల్లీ మద్యం స్కాంముందు జగన్ మద్యం స్కాం చాలా పెద్దదని ఈ స్కాంలో జగన్ ఖచ్చితంగా జైలుకు పోవడం ఖాయమని మోహనకృష్ణ స్పష్టం చేశారు.

# డ్రెయిన్ ప్రమాదాలను నివారిస్తాం :ఎమ్మెల్యే గద్దె

- విజయవాడ గంగిరెద్దుల దిబ్బ డ్రెయిన్‌లో పడి బాలుడు మృతి
- బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.లక్ష నగదు అందజేత
- సీఎం సహాయ నిధి నుంచి సాయం అందజేస్తామని హామీ



విజయవాడ (చైతన్యరథం): తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ గంగిరెద్దుల దిబ్బ వద్ద మురుగునీటి కాలువకు రక్షణ చర్యలు తీసుకుంటామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ గంగిరెద్దుల దిబ్బ సమీపంలో ఆడుకుంటూ వెళ్లి మురుగునీటి కాలువలో పడి ఆదివారం మృతి చెందిన మణికంఠ కుటుంబ సభ్యులను సోమవారం ఉదయం ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పరామర్శించారు. గుణదలలోని శ్మశానవాటికలో మణికంఠ మృతదేహానికి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నివాళులు అర్పించారు. బాలుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆదివారం రాత్రి తన సొంత నిధుల నుంచి రూ.50 వేలు అందజేయడం జరిగింది. సోమవారంనాడు రెవెన్యూ అధికారుల తరపున తూర్పు తహసీల్దారు, శాసనసభ్యులు గద్దె రామమోహన్ కలిసి కుటుంబానికి మరో రూ.50 వేలు అందజేశారు. మొత్తం మణికంఠ కుటుంబానికి లక్ష రూపాయల నగదును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ గంగిరెద్దుల దిబ్బ దగ్గర మురుగునీటి కాలువలో పడి మణికంఠ మృతి చెందడం బాధాకరమైన విషయమని విచారం వ్యక్తం చేశారు. డ్రెయిన్ దగ్గర ఇకపై ఇలాంటి ప్రమాదాలు జరగకుండా పూర్తిస్థాయిలో రక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మణికంఠ కుటుంబానికి ప్రస్తుతం నష్ట పరిహారంగా రూ.లక్ష రూపాయలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఇదే కాకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మణికంఠ తల్లిదండ్రులకు మరింత ఆర్థిక సహాయం అందించేందుకు ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు.

# మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉన్న మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, వివిధ ప్రాంతాల నుండి వచ్చి హాస్టల్లో ఉండే విద్యార్థినులకు, మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన తనను సంప్రదించవచ్చునని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ప్రజాగ్రివెన్స్ నిర్వహించి, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం వివిధ డివిజన్ల పార్టీ నేతలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకొని వెళ్ళాలని, డివిజన్లలో సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి, పరిష్కరించాలన్నారు. అదే విధంగా మహిళలకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అండగా నిలబడుతుందని, ఆదివారం బ్రాడీపేటలోని ఓ హాస్టల్ లో జరిగిన ఘటన తన దృష్టికి వచ్చిన వెంటనే పోలీసు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళానని, ఇటువంటి దుర్మార్గమైన పనులను ప్రభుత్వం ప్రోత్సహించదని, కఠినంగా వ్యవహరిస్తామని, ఇప్పటికే జిల్లా పోలీసులు భద్రతకు సంబంధించి వివిధ అవగాహన కార్యక్రమాలు కల్పిస్తుందన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే మహిళల కోసం సఖి నివాస్‌ను ఇప్పటికే ప్రారంభించమని, దీనిని మహిళలు అందరూ ఉపయోగించుకోవాలన్నారు.

# కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న జగన్‌రెడ్డి

"జగన్ రెడ్డి పాలనలో రైతుల దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు చేసిన సొమ్మును చెల్లించ లేదు. కానీ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న జగన్ రెడ్డి కూటమి ప్రభుత్వం రైతుల దగ్గర నుండి ధాన్యం కొనుగోలు చేయటం లేదు అని విమర్శించడం చూస్తుంటే, దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. గత జగన్ రెడ్డి పాలనలో రైతులకు బాకీ పెట్టిన సొమ్ము 1632 కోట్లు కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు చెల్లించింది. రైతులు ధాన్యం ఇచ్చిన 48 గంటలలోపే రైతుల ఖాతాలో డబ్బు జమ చేయడం జరిగింది. దళారీ వ్యవస్థ లేకుండా కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొని రైతులకు గిట్టుబాటు ధర అందజేస్తున్న విషయం రాష్ట్ర రైతాంగం గమనించారు." అని రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ అన్నారు.

# మంత్రి లోకేశ్ మాట నెరవేరాలి

### ఆగస్టు కల్లా నడికుడి కాళహస్తి రైల్వేపనులు పూర్తి, అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు సూచన

కనిగిరి, (చైతన్యరథం): నడికుడి, కాళహస్తి మధ్య నిర్మాణంలో ఉన్న రైల్వే ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధికారులను ఆదేశించారు. వచ్చే ఆగష్టు నెలలో రైల్వేలైన్ ప్రారంభం కావాల్సిన దృష్ట్యా అన్ని పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. సోమవారం కనిగిరి సమీపంలోని నిర్మాణంలో ఉన్న రైల్వే స్టేషన్‌ను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశమై ప్రాజెక్టు పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా, ప్రయాణికులకు మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిసారించారు. కనిగిరి నియోజకవర్గంలో మూడు రైల్వే స్టేషన్లను యడవల్లి, గార్లపేట, కనిగిరిలో ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ మూడు స్టేషన్లు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయని వివరించారు. ఓవర్ బ్రిడ్జి, కవర్ ఓవర్ ప్లాట్‌ఫారాలు, ప్యాసింజర్ వెయిటింగ్ హాల్స్ పనుల పురోగతిని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. మహిళల కోసం ప్రత్యేక వెయిటింగ్ గదులు, ఏసీ ప్రయాణికుల కోసం వసతి గదులు, జనరల్ క్లాస్ ప్రయాణికులకు మరింత అనుకూలంగా ఉండే వసతులు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రి నారా లోకేష్ ఇటీవల కనిగిరిలో బయోగ్యాస్ ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆగష్టులో రైల్వే లైన్ ప్రారంభమవుతుందని ప్రకటించిన విషయాన్ని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. రైల్వే లైన్ ప్రారంభం వల్ల కనిగిరి నియోజకవర్గం ఆర్థికాభివృద్ధికి కీలక అడుగు వేయబడుతుంది. ప్రజలకు ప్రయాణ సౌకర్యం పెరగడమే కాదు, వాణిజ్య అభివృద్ధికీ ఇది దోహదపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, కాంట్రాక్టర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.






# క్రీడాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రం

### దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ క్రీడాపాలసీ
### స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవినాయుడు

వెంకటాచలం, (చైతన్యరథం): పటిష్టమైన ప్రణాళికతో టీడీపీ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవినాయుడు వెల్లడించారు. స్కూలు స్థాయిలోనే విద్యార్థులు క్రీడల్లో రాణించేలా విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామన్నారు. వెంకటాచలం మండలం కాకుటూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీలో ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ మెన్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవినాయుడు మాట్లాడారు. శాప్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి సర్వేపల్లి నియోజకవర్గానికి వచ్చిన రవినాయుడికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ స్వాగతం పలికారు. కార్యక్రమంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ వీసీ అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ సునీత, టీడీపీ నాయకులు రావూరి రాధాకృష్ణమ నాయుడు, కుంకాల దశరథనాగేంద్ర ప్రసాద్, కట్టంరెడ్డి రాధాకృష్ణారెడ్డి, కాకర్ల తిరుమల నాయుడు, అమల్లా తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయంశక్తితో బాధ్యతలు నిర్వహించాలి

### నూతన మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే పరిటాల సునీత
### త్వరలో రాప్తాడు నియోజకవర్గానికి మార్కెట్ యార్డ్, అటోనగర్‌లో మార్కెట్ యార్డ్ కార్యాలయం ఏర్పాటు

రాప్తాడు, (చైతన్యరథం): రాప్తాడు నియోజకవర్గానికి త్వరలో మార్కెట్ యార్డ్ తీసుకొస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. నూతన మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులతో ఆమె ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోయపాటి సుధాకర్, వైస్ ఛైర్మన్ గంగులకుంట కృష్ణయ్యతో పాటు 15మంది డైరెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రస్తుతం అనంతపురం మార్కెట్ యార్డ్ పరిధిలో పని చేస్తున్నామని, త్వరలో రాప్తాడు నియోజకవర్గానికి మార్కెట్ యార్డ్ తీసుకొస్తామని చెప్పారు. ఇప్పటికే గొందిరెడ్డిపల్లి వద్ద 50ఎకరాలు పరిశీలించామని ఈ విషయాన్ని రెవెన్యూ, ఇన్‌ఛార్జి మంత్రులు, మార్కెటింగ్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. అది మంజూరైన వెంటనే అత్యాధునిక సదుపాయాలతో మార్కెట్ యార్డు ఏర్పాటు చేసుకుందామన్నారు. అక్కడే అన్ని కార్యకలాపాలు ఉండేలా చూస్తామని చెప్పారు. పశువులు, గొర్రెల సంతలు, రైతులు పండించిన పంటల విక్రయ కేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో మార్కెట్ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు



చేస్తామని, ఆటోనగర్‌లో స్థలాన్ని పరిశీలిస్తున్నట్టు చెప్పారు. మరోవైపు ప్రస్తుతం ఉన్న 15మందిలో సగం మంది మహిళలకు అవకాశం దక్కిందన్నారు. ఏవైనా సమావేశాలు జరిగితే మహిళా డైరెక్టర్లంతా హాజరు కావాలని మీ స్థానంలో మీ భర్తలు హాజరు కాకూడదని అన్నారు. పార్టీకోసం ఎంతో మంది కష్టపడ్డారని.. దాని ఫలితంగానే ఇంత మెజార్టీ వచ్చిందన్నారు. ఇప్పటి వరకు కొంతమందికి పదవులు వచ్చాయని.. మిగిలిన వారు తమకు పదవులు ఇవ్వలేదని అసంతృప్తి చెందవద్దని, త్వరలోనే అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# ములుమూడి బస్టాండ్ సెంటర్‌లో డీ సిల్టింగ్ స్పెషల్ డ్రైవ్

### ప్రారంభించిన ధర్మవరం సుబ్బారావు, డాక్టర్ గణేశ్ కుమార్

నెల్లూరు, (చైతన్యరథం): మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాలతో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి కల్వకుంట భాస్కర్, సీనియర్ నాయకులు షేక్ ఫిరోజ్, 63 బూత్ ఇంచార్జ్ , కాంట్రాక్టర్ నిలకంఠం మునికృష్ణ , 64 బూత్ ఇంచార్జ్ కంచి కృష్ణ, 54 బూత్ ఇంచార్జ్ మహాబాష స్థానిక ప్రజలతో కలిసి ములుమూడి బస్టాండ్ సెంటర్‌లో శానిటేషన్ సెక్రెటరీ ప్రవీణ్ , మున్సిపల్ సిబ్బంది విజయ్ , శేఖర్ మరి ఇతర కార్మికులతో కలిసి స్పెషల్ డ్రైవ్ డీసిల్టింగ్ చేపట్టారు. ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ గత ఐదేళ్లలో డ్రైనేజ్ కాలువలో తట్టెడు మట్టి ఎత్తిన పాపాన పోలేదన్నారు. కాలువలు పూర్తిగా ఎక్కడికక్కడ స్తంభించిపోయాయన్నారు. కొన్ని చోట్ల డ్రైనేజ్ పూర్తిగా రాళ్లతో డ్రైనేజీ కట్టడం ద్వారా ఎక్కడ చూసినా అడ్డంకులతో పూర్తిగా డ్రైనేజీ వ్యవస్థ పూడిపయిందన్నారు. సరైన పారుదల ఉంటే దోమలు కూడా చాలావరకు నియంత్రించవచ్చన్నారు. ఈ దోమల వల్ల ప్రజలకు అనేక ప్రాణాంతక రోగాలు డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్ లాంటి రోగాలు బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు.



# తొలకరి చినుకు పడగానే అన్నదాతకు సాయం

### వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

గిద్దలూరు, (చైతన్యరథం): గిద్దలూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో సోమవారం మధ్యాహ్నం రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అశోక్ రెడ్డి రైతులకు తీపి కబురు చెప్పారు. పెట్టుబడి సహాయం కింద తొలకరి చినుకులు పడగానే రూ.7 వేలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. తర్వాత రెండు విడతల్లో 7వేలు, 6 వేలు రైతులకు అందిస్తుందని వెల్లడించారు. గత ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని పంట నష్టం కూడా అందించిన దాఖలాలు లేవని అన్నారు.



# త్వరలో అందుబాటులోకి అన్న క్యాంటీన్

### కోవూరు ప్రజల రుణం తీర్చుకుంటా, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడి

కోవూరు, (చైతన్యరథం): గ్రామాలలో తాగునీరు, రోడ్లు, డ్రైన్లు, లాంటి మౌలిక సదుపాయాలు కల్పించి తనను భారీ మెజారిటీతో గెలిపించిన కోవూరు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆమె కోవూరు పంచాయతీ పెళ్లకూరు కాలనీ పరిసరాలలోని 4,5,6 వార్డులలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఎన్నికల ప్రచారాన్ని తలపించేలా రెవెన్యూ, పంచాయతీ, సచివాలయ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఇల్లిల్లూ తిరుగారు.



పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇల్లు, ఇళ్ల స్థలాలు తదితర సమస్యలపై స్థానికుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. రానున్న మలి విడత 15 వ ఆర్థిక సంఘ నిధులతో పెళ్లకూరు కాలనీలో రోడ్లు, డ్రైన్లు లాంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని కోరారు. అధికారులు, నాయకులు ప్రభుత్వ పథకాల అమలుకు కావాల్సిన అర్హతల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామీ నెరవేర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని దశల వారీగా సంక్షేమ పథకాలు అమలు జరుగుతుందన్నారు. గత నెల 16 వ తేదీన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో కోవూరు పంచాయతిలోని 8,9 వార్డులలో పబ్లిక్ గ్రీవెన్స్ సందర్భంగా స్థానికులు ఆమె దృష్టికి తెచ్చిన పలు సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించిన తీరును ప్రజలకు వివరించారు. కోవూరు పంచాయతి పరిధిలోని. గుంట కయ్యలు ప్రాంతంలో 11 లక్షలతో సీసీ రోడ్డు, 4 లక్షల 60 వేలతో సైడ్ డ్రైన్లు 1 లక్ష 30 వేలతో తాగునీటి బోరు 1 లక్ష 44 వేలతో ఇంటింటికీ కుళాయి పైప్ లైన్ తదితర పురోగతి వివరాలను ఆమె ప్రజలకు వివరించారు. తాలూకా ఆఫీసు రోడ్డులో 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న అన్నక్యాంటిన్ నిర్మాణ పనులు చేపట్టడంలో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్‌ను తొలగించి కొత్త కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించినట్లు ఆమె తెలిపారు. త్వరలో అన్నక్యాంటిన్ సేవలు అందుబాటులోనికి రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నిర్మలానంద బాబా, ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి, కోవూరు సర్పంచి యాకసిరి విజయమ్మ, ఎంపీపీ తుమ్మల పార్వతి, పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ఇంత మల్లారెడ్డి. స్థానిక నాయకులు గాదిరాజు అశోక్, పిచ్చుక మధుసూదన్, బెల్లంకొండ విజయ్, చప్పిడి సాయి, బెల్లంకొండ గోవిందు, టవి కుమార్, కాసారం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ చౌకబారు రాజకీయాలను తిప్పికొడతాం

**మంత్రి సవిత హెచ్చరిక, కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం, కార్యకర్తల సంక్షేమం, భద్రతే టీడీపీ లక్ష్యం**

రొద్దం, (చైతన్యరథం): దేశంలో కార్యకర్తల సంక్షేమం కోసం పాటుపడే పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీనేనని మంత్రి సవిత తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఈరన్న, సంజీవప్ప ఇద్దరు గత రెండు నెలల క్రితం బైక్ ప్రమాదంలో చనిపోయారు. వారు ఇద్దరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ఒక్కొక్కరికీ 5 లక్షల రూపాయల ప్రమాద బీమానువారింటికి వెళ్లి ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి వారి కుటుంబ సభ్యులని పరామర్శించి అండగా ఉంటామని పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం, భద్రతే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని తెలిపారు. అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చొరవతో రూ.5 లక్షల ప్రమాద బీమా మంజూరు అయ్యాయని తెలిపారు. వైసిపి పార్టీ ఉనికి కోసమే చీప్ పాలిటిక్స్ చేస్తున్నారని మంత్రి తెలిపారు. 11 సీట్లకు పరిమితం చేసినా ఇంకా బుద్ధి రాలేదన్నారు. అమరావతి సభ విజయవంతమైనందుకు ప్రజలు సంతోషించారన్నారు. గత పాలకులు అమరావతిని భ్రమరావతి అని ఎద్దేవా చేశారన్నారు. ప్రపంచంలో అమరావతి నెంబర్ వన్ సిటీగా అవతరించనుందన్నారు. అమరావతి పునః ప్రారంభ సభ విజయవంతం అయ్యిందన్నారు. అందుకు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సంతోషించారన్నారు. అమరావతిని దేవతల రాజధాని అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారన్నారు. దేవతలు సంచరించే చోట రాక్షసులు కూడా ఉండటం సహజమన్నారు. 5 కోట్ల మంది తెలుగువారు మద్దతు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉందని మంత్రి తెలిపారు. అమరావతిని గత ప్రభుత్వం ఐదేళ్లపాటు రాజధాని ప్రజలను నానా రకాలు గా ఇబ్బంది పెట్టి, అమరావతి ప్రజలను భయపెట్టారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబును చూసి స్ఫూర్తి పొందానని స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ అనటం ముఖ్యమంత్రి గొప్ప పనితనానికి నిదర్శనమన్నారు. దేశాన్ని గాడిలో పెట్టిన ఏకైక ప్రధాని మోదీ అని అన్నారు. వైసీపీ పార్టీ ఉనికిని కాపాడటం కోసమే వైసీపీ నాయకులు చౌకబారు రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

**కొత్తపల్లి సచివాలయంలో ఆకస్మిక తనిఖీ**

అనంతరం సచివాలయ ఉద్యోగుల పనితీరు పట్ల ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రజలకు అందేలా పనిచేయాలని సచివాలయ ఉద్యోగులను ఆదేశించి విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.






# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరులో జాప్యాన్ని నివారించండి

**విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్‌కు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన, ధర్మవరంలో విద్యుత్ సమస్యలను ప్రస్తావించిన శ్రీరామ్**

రాప్తాడు, (చైతన్యరథం): శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్‌కు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఇటీవల నూతన ఎస్ఈగా బాధ్యతలు చేపట్టిన ఆయన ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్‌తో మర్యాద



పూర్వకంగా భేటీ అయ్యారు అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల్లో రైతులు ఇప్పటికే ట్రాన్స్ ఫార్మర్లకు దరఖాస్తులు చేసుకున్నారని.. వాటిని త్వరితగతిన మంజూరయ్యేలా చూడాలన్నారు. అలాగే కండక్టర్లు, ఇతర మెటీరియల్ అందించడంలో జాప్యం ఉండకూడదన్నారు. వేసవి నేపథ్యంలో రైతులనుంచి వచ్చే ఫిర్యాదుల పట్ల సిబ్బంది వెంటనే స్పందించేలా చూడాలన్నారు. అలాగే ధర్మవరం నియోజకవర్గంలో రైతుల సమస్యలను పరిటాల శ్రీరామ్ ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లారు. ట్రాన్స్ ఫార్మర్లు, లో వోల్టేజి, విద్యుత్ సరఫరాకు అంతరాయం వంటి అంశాల గురించి ఎస్ఈకి వివరించారు. ఈ సమస్యలు పరిష్కరించాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు.




# పద్మభూషణ్ బాలకృష్ణకు ఎమ్మెల్యే ఎమ్మెస్ అభినందనలు

**- హిందూపురంలో మర్యాదపూర్వక భేటీ**

హిందూపురం, (చైతన్యరథం): పద్మభూషణ్, నందమూరి నటసింహం, హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణను మడకశిర ఎమ్మెల్యే టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎస్.రాజు ప్రత్యేకంగా అభినందించారు. హిందూపురం నియోజకవర్గ పర్యటనలో ఉన్న బాలకృష్ణను ఎంఎస్ రాజు సోమవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు మీదుగా పద్మభూషణ్ అవార్డు తీసుకున్న సందర్భంగా హిందూపురంలో సోమవారం కలిసి, బుద్ధుడి విగ్రహాన్ని బహూకరించి అభినందనలు తెలిపారు. తనను కలిసేందుకు వచ్చిన ఎం.ఎస్.రాజును బాలకృష్ణ ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆదివారం పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న విషయాన్ని తెలుసుకుని ఎం.ఎస్.రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బాలకృష్ణను కలిసిన సందర్భంలో అక్కడ ఉన్న రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కూడా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. అక్కడున్న పార్టీ పెద్దలు, నాయకులతో కాసేపు ముచ్చటించారు.

# ముమ్మరంగా టీడీపీ మహానాడు పనులు

**సమీక్షించిన జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి**

కడప, (చైతన్యరథం): కడపలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరగబోయే మహానాడు కార్యక్రమం కోసం చేపట్టిన ఏర్పాట్లలో భాగంగా, సోమవారం టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి చింతకొమ్మదిన్నె మండలంలోని పబ్బాపురం గ్రామం సమీపంలో జరుగుతున్న మహానాడు మైదాన సన్నద్ధతా పనులను పరిశీలించారు. భూమిపూజ అనంతరం వేగంగా కొనసాగుతున్న ఏర్పాట్లు మహానాడుకు విశేషంగా సిద్ధమవుతున్నాయి. కడపలో నిర్మాణంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కొత్త కార్యాలయ భవనాన్ని కూడా సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు.



# మైనింగ్ దోపిడీలో కాకాణి, అనిల్ తోడుదొంగలు

**టీడీపీ జాతీయ కార్యదర్శి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర**

నెల్లూరు, (చైతన్యరథం): మాజీమంత్రి కాకాణిపై విచారణ, అరెస్ట్ ఉత్తర్వులతో ఉలిక్కిపడిన మరో మాజీమంత్రి అనిల్ తానూ మైనింగ్, ఇరిగేషన్ శాఖా అక్రమాలపై విచారణ ఎదుర్కోవాల్సి వస్తుందని ముందే ఎదురుదాడికి దిగారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర విరుచుకుపడ్డారు. సోమవారం ఆయన నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అక్రమ మైనింగ్ చేయడం వల్లే కాకాణి పారిపోయారని ఆరోపించారు. తప్పు చేయకపోతే ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశాన్ని ఎందుకు వదులుకుంటారన్నారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి కుటుంబం మైనింగ్ వ్యాపారం మొదలు పెట్టిన పదేళ్ల తర్వాత అనిల్ పుట్టాడన్నారు. జగన్ తాత రాజారెడ్డికి మైన్స్ అమ్మిన చరిత్ర వీపీఆర్ కుటుంబానిదన్నారు. గనులకు డిమాండ్ పడిపోవడానికి, కొనుగోలుకు చైనా ముందుకు రాకపోవడానికి తోడుదొంగలు కాకాణి, అనిల్ ఇద్దరూ కారణమన్నారు. రాష్ట్ర చరిత్ర లో ఎక్కడా లేని విధంగా గౌడౌన్ల నిండా జెలిటిన్ స్టిక్స్ నిల్వ చేసిన ఘనత, అక్రమ మైనింగ్‌ను ప్రశ్నించారని మాజీ మంత్రి సోమిరెడ్డి పైకి హిజ్రాలను పంపిన నీచ చరిత్ర కాకాణి గోవర్ధన్ రెడ్డిదన్నారు.

కాకాణి చేసిన అక్రమ మైనింగ్ దోపిడీ చూసి జగనే ఆశ్చర్యపోయి ఉంటాడన్నారు. కాకాణి చేసిన అక్రమాలపై కేసులు పెట్టలేక ప్రభుత్వానికి అలుపు వస్తోందని ఎద్దేవా చేశారు. అక్రమ మైనింగ్‌తో దోచేసిన సొమ్ము లోటస్ పాండ్‌కు చేరిందన్నారు. కాకాణి చేసిన అక్రమ మైనింగ్ దోపిడీని నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కాకాణిపై పెట్టిన అక్రమ కేసులకు, కూటమి వేధింపులకు భయపడం, వెనుకడుగు వేయమని మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు ఆయన లోని అభద్రతాభావాన్ని స్పష్టం చేస్తున్నాయన్నారు. కాకాణి అక్రమ మైనింగ్‌పై నాటి వైసీపీ ప్రభుత్వం, జిల్లా అధికారులు చోద్యం చూస్తుంటే మాజీమంత్రి సోమిరెడ్డి ఫిర్యాదు తోజోక్యం చేసుకున్నది కేంద్ర మైనింగ్ శాఖ కాదా అని ప్రశ్నించారు. నాటి ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జవహర్ రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీల నుండి కేంద్ర మైనింగ్ శాఖ అధికారులు సమాచారం తెప్పించుకుని కాకాణి అక్రమ మైనింగ్ చేస్తున్నారని నిర్ధారించుకున్న వాస్తవాన్ని కాదనగలవా అని అనిల్‌ను సూటిగా ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో ఏనాడైనా మైనింగ్ వ్యాపారులు కోర్టుకు వెళ్లారా అని నంగనాచిలా ప్రశ్నించిన అనిల్ వైసీపీ ప్రభుత్వంలో



జరిగిన దౌర్జన్యం గురించి ప్రశ్నించే అవకాశం ఎక్కడ ఉందన్నారు." తన మైన్‌లోకి చొరబడి అక్రమంగా తవ్వుకుని అమ్ముకుంటున్నార'ని రుస్తుం మైన్స్ ప్రతినిథులు కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెస్తే నాటి ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఎస్పీ పట్టించుకున్నారా అని బీద నిలదీశారు. తోడేరులోని 5 ప్రాంతాలలో మాజీ మంత్రి కాకాణి అక్రమంగా గనులను తవ్వి, తన మైన్స్‌లో తెచ్చిపోసి, అంతా కలిపి అమ్ముకుంటున్నారని రుస్తుం యాజమాన్యం గగ్గోలు పెడితే సీఎం, చీఫ్ సెక్రటరీ, డీజీపీ కార్యాలయాలు నాడు స్పందించాయా అని ప్రశ్నించారు. అక్రమ మైనింగ్ చేసున్న చిత్రాలు, 14 ప్రొక్లయిన్లు, 30 దంపర్లు, గౌడన్ల నిండా ఉన్న జిలెటిన్ స్టిక్స్‌ను వీడియోలు తీసి కేంద్ర మైనింగ్ సెక్రటరీకి పంపితే తప్ప నాడు అక్రమ మైనింగ్ ఆగలేదు. ఐదేళ్ల పాటు సోమిరెడ్డి మొదలుకొని క్రింది స్థాయి కార్యకర్త వరకు అందరినీ అక్రమ కేసులతో వేధించిన విషయం తోడుదొంగ అనిల్‌కు తెలియదా అని ప్రశ్నించారు. వీపీఆర్ తండ్రి వేమిరెడ్డి కోటారెడ్డి 50 ఏళ్ల క్రితం నుండే మైనింగ్ వ్యాపారంలో ఉన్నారన్నారు. బత్తనపల్లి, అమ్మవారి పాలెం, బాలదుర్గ గని, బాటా గని, జానకి రామ్ తదితర మైన్లను నిర్వహించారన్నారు. ఆఫ్రికా, ఇండోనేషియాతో సహా ప్రపంచవ్యాప్తంగా మైనింగ్ వ్యాపారం చేశారన్నారు. జగన్ తాత రాజారెడ్డికి మైన్స్ అమ్మిన కుటుంబం వీపీఆర్‌దన్నారు. లక్ష్మీ క్వార్ట్జ్ కంపెనీ వీపీఆర్‌దేనని, ఆ విషయం తాను బయట పెట్టానని అనిల్ గొప్పగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. వీపీఆర్ కంపెనీ పెడితే తప్పేముందన్నారు. స్థానికంగా దొరికే వనరుల ఆధారంగా చట్టపరమైన అనుమతులతో కంపెనీ పెట్టడం నేరమేమి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపన ను ప్రోత్సహిస్తోంది. సెమీ కండక్టర్లు, సోలార్ ప్యానెల్స్, ట్యూబ్స్ అవసరం అవుతున్నాయి. ఒక్క మన రాష్ట్రంలోనే వేల మెగా వాట్ల సోలార్ ప్రాజెక్టులు వస్తున్నాయి. కేంద్ర ప్రోత్సాహం తీసుకుని, ఇక్కడ దొరికే వనరులను ఉపయోగించుకుని, కోట్లాది రూపాయల పెట్టుబడులు వెచ్చించి పరిశ్రమ స్థాపనకు పూనుకుంటే తొలిదశలోనే కుట్ర పూరితంగా అడ్డుకోవడం, అర్థ రహిత విమర్శలు చేయడం అనిల్‌కే చెల్లిందన్నారు. అక్రమ మైనింగ్ పేరిట చైనాలో చెత్తా చెదారం దంప్ చేసి, ఏపీలో మైనింగ్ వ్యాపారాన్ని గందరగోళానికి గురి చేసిన కాకాణి, అనిల్, కూటమి ప్రభుత్వంపై వీపీఆర్‌పై విమర్శలు చేయడం సరికాదన్నారు.

చైతన్యరథం

# భారత్‌కు పూర్తి మద్దతు

## - ప్రధాని మోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్



న్యూఢిల్లీ: ఉగ్రమూకలను పెంచిపోషిస్తూ పాక్ చేస్తున్న నీచపు పనులను రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధాని మోదీ సవివరంగా తెలియజేశారు. భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీకి సోమవారం రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్ చేశారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. అలాగే ఉగ్రవాదంపై భారత్ జరుపుతోన్న పోరాటంలో తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇరుదేశాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామని మోదీ, పుతిన్ పునరుద్ఘాటించారు. ఈ నెల 9న రష్యా విక్టరీ డేను నిర్వహించుకోనుంది. దీనిపై పుతిన్‌కు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ ఏడాది రెండుదేశాల మధ్య వార్షిక సదస్సు భారత్‌లో నిర్వహించనున్నారు. అందుకోసం ప్రధాని మోదీ ఆహ్వానం పలకగా.. పుతిన్ అంగీకరించారు.

పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి తామే బాధ్యులమని పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు చెందిన "ది రెసిస్టెన్స్ ఫ్రంట్" బాధ్యత ప్రకటించుకుంది. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది. ఇక ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ ఉద్రిక్తతల వేళ.. ఐరాస భద్రతామండలి సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలోనే పుతిన్ ఫోన్ చేశారు. ఇంతకుముందు పహల్గాం ఘటన తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ప్రధాని మోదీకి పుతిన్ లేఖ రాశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి క్రూరమైన నేరానికి ఎలాంటి సమర్థన లేదని పేర్కొన్నారు.

ఈ సంభాషణ గురించి విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్ చేసి భారతదేశంలోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. అమాయకుల ప్రాణనష్టం పట్ల ఆయన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశానికి పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ దారుణ దాడికి పాల్పడిన వారిని, వారి మద్దతుదారులను చట్టం ముందు నిలబెట్టాలని ఆయన నొక్కి చెప్పారని తెలిపారు.

# ప్రధానితో రక్షణశాఖ కార్యదర్శి భేటీ

న్యూఢిల్లీ: జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి తరువాత భారత్, పాకిస్థాన్‌ల తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొన్న వేళ.. ప్రధాని నరేంద్ర మోదీతో రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సోమవారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఆదివారం ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌తో.. అంతకు రోజు.. నావల్ చీఫ్ స్టాఫ్ దినేష్ కే త్రిపాఠితో ప్రధాని మోదీ వరుసగా సమావేశమయ్యారు. గత వారం ప్రధానితో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది భేటీ అయ్యారు. ఇలా వరుసగా త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ భేటీ కావడం.. తాజాగా రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సైతం సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకొంది.

పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో గత మంగళవారం ఉన్నత స్థాయి అధికారులతో ప్రధాని మోదీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. పాక్‌పై భారత్ తీవ్ర ఆంక్షలు విధించింది.

గతంలో పాక్‌తో చేసుకున్న సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. అలాగే భారత్ గగన తలంలో పాక్ విమానాల రాకపోకలను సైతం నిషేధించింది. అదే విధంగా పాకిస్థాన్‌తో ప్రత్యక్ష, పరోక్ష ఎగుమతులు, దిగుమతులను సైతం భారత్ నిషేధించింది. పాకిస్థాన్‌ను పూర్తిగా అష్టదిగ్బంధం చేసేందుకు ఎన్ని ప్రయత్నాలు చేయాలో.. వాటన్నింటిని చేసేందుకు భారత్ ఆ దిశగా అడుగులు వేస్తోంది.

# పాక్ నీళ్లకు బిగింపు!

## నిన్న బాగ్లిహార్, నేడు సలార్ డ్యామ్ మూసివేత

శ్రీనగర్: పహల్గాం ఉగ్రదాడికి భారత్ నిశ్శబ్దంగా ప్రతీకార చర్యలు మొదలుపెట్టింది. ఇప్పటికే బాగ్లిహార్ డ్యామ్ నీటిని ఆపేయగా.. తాజాగా సలాల్ డ్యామ్‌ను కూడా మూసివేసింది. జమ్ముకాశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో చీనాబ్ నదిపై విద్యుత్ ఉత్పత్తి కోసం సలాల్ డ్యామ్‌ను నిర్మించారు. అంతేకాదు.. చీనాబ్ నదిపై నిర్మించిన ఈ రెండు హైడ్రోపవర్ ప్రాజెక్టుల రిజర్వాయర్ల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన పనులు మొదలుపెట్టినట్లు ఓ ఆంగ్ల వార్తా సంస్థ కథనం వెలువరించింది. ఇప్పటికే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో.. దీనికి సంబంధించిన సమాచారాన్ని పాక్‌కు భారత్ వెల్లడించలేదు. ఆ ఒప్పందానికి భిన్నంగా భారత్ తీసుకొన్న తొలి చర్యగా దీనిని నిపుణులు చెబుతున్నారు. గత గురువారం నుంచి ఒక రిజర్వాయర్లో బురదను తొలగించేందుకు ఫ్లషింగ్ ప్రక్రియను మొదలు పెట్టింది. దాదాపు మూడు రోజులపాటు ఇది కొనసాగింది. ఈ పనులను ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌హెచ్‌పీసీ చూసుకొంటోంది. కాకపోతే పాకిస్థాన్‌కు ఇప్పటికిప్పుడు నీటి సరఫరా పూర్తిగా నిలిపివేయడం సాధ్యం కాకపోయినా.. భవిష్యత్తులో మాత్రం సమస్యలు ఎదురుకావచ్చని నిపుణులు చెబుతున్నారు. సింధు జలాల ఒప్పందం కిందకు వచ్చే నదులపై ఇలాంటివి దాదాపు అరడజను ప్రాజెక్టులు ఉన్నాయి. వాటిల్లో నిల్వ సామర్థ్యం పెంచితే మాత్రం పాక్‌కు నీటి కరవు తప్పదు. సలాల్ డ్యామును 1987లో . బాగ్లిహార్ డ్యామును 2009లో ప్రారంభించారు..



ఈ డ్యాములపై మొదలైన పనుల గురించి ఇటు ప్రభుత్వం, అటు ఎన్‌హెచ్‌పీసీ స్పందించడం లేదు. ఇక బురదను, నీటిని బయటకు పంపే ఫ్లషింగ్ ప్రక్రియ కారణంగా విద్యుత్తును మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేసే అవకాశంతో పాటు.. టర్బైన్ దెబ్బతినకుండా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో.. పాకిస్థాన్‌కు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం భారత్‌కు లేదు. మన ప్రాజెక్టుల్లో ఇష్టం వచ్చిన మార్పులు చేసుకోవచ్చని సెంట్రల్ వాటర్ కమిషన్ మాజీ అధిపతి కుష్విందర్ వోహ్రా పేర్కొన్నారు.

ఇక ఈ ఒప్పందాన్ని భారత్ నిలిపివేస్తే.. ఎదుర్కొనేందుకు పాక్ వద్ద పరిమిత ఆప్షన్లు మాత్రమే ఉన్నాయి. ఈ ఒప్పందానికి మధ్యవర్తి అయిన ప్రపంచ బ్యాంక్ వద్దకు వెళ్లడం తప్ప మిగిలిన వాటివల్ల దానికి పెద్దగా ప్రయోజనం లేదు. వరల్డ్ బ్యాంక్‌కు చట్టబద్ధమైన పాత్ర ఏమీ లేదు. ఒప్పందాన్ని అమలుచేసే అధికారం లేదు. ఏమైనా అభిప్రాయ భేదాలు వస్తే... చర్చలకు మాత్రమే ప్రోత్సహించగలదు. తటస్థ నిపుణుల నియామకం, కోర్ట్‌ఆఫ్ ఆర్బిట్రేషన్ చైర్మన్లను నియమించడం వరకే దాని పాత్ర పరిమితం.

# తదుపరి సీజేఐ ధర్మాసనం ముందుకు వక్ఫ్ పిటిషన్లు

### సుప్రీంకోర్టు కీలక నిర్ణయం - విచారణ 15కు వాయిదా

న్యూఢిల్లీ: వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ బద్ధతపై దాఖలైన పిటిషన్లపై తదుపరి ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ బీఆర్ గవాయి సారథ్యంలోని ధర్మాసనం విచారణ చేపడుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు పిటిషన్లపై విచారణను ఈ నెల 15కి వాయిదా వేసింది. వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ బద్ధతపై దాఖలైన 72 పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్, జస్టిస్ విశ్వనాథన్ కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా సారథ్యంలోని ధర్మాసనం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పిటిషన్లపై విచారణను తదుపరి సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ బీఆర్ గవాయి సారథ్యంలోని ధర్మాసనం చేపడుతుందని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను మే 15కు వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ సంజీవ్ ఖన్నా వెల్లడించారు. ఈ వ్యవహారంపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి ముందు సుదీర్ఘమైన విచారణ అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా మే 13న పదవీ విరమణ చేయనుండటంతో తదుపరి సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయి మే 14న బాధ్యతలు చేపట్టనున్నారు. వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ బద్ధతపై ఏప్రిల్ 17న సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. ఆ క్రమంలో తమకు వారం రోజులు గడువు కావాలంటూ సుప్రీంకోర్టును కేంద్ర ప్రభుత్వం కోరింది. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్లపై విచారణను మే5వ తేదీకి వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదం పొందింది. దీనిని వివిధ రాష్ట్రాల్లోని పలు వర్గాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ నేపథ్యంలో ఆయా వర్గాలు వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ.. సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలు చేశాయి. వక్ఫ్ వ్యవహారంపై గతంలో చేపట్టిన విచారణ సమయంలో వాద ప్రతివాదనలను తమ ధర్మాసనం పరిశీలించిందని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. రిజిస్ట్రేషన్లపై కొన్ని అంశాలు లేవనెత్తారని, కొన్ని గణాంకాలు వివాదాస్పదంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అందువల్ల దీన్ని పరిష్కరించాల్సి ఉందని ధర్మాసనం పేర్కొంది. మధ్యంతర దశలో ఉన్నా సరే.. తాను ఎలాంటి తీర్పు, ఉత్తర్వును రిజర్వు చేయదలచుకోలేదని సీజేఐ సంజీవ్ ఖన్నా ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సహేతుకమైన రోజు విచారణ జరగాల్సి ఉందన్నారు. వక్ఫ్ అంశంపై పిటిషన్లను జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనానికి పోస్టు చేస్తామని పేర్కొన్నారు.

# పాక్‌కు ఆర్థిక సాయం వద్దు

### - ఏడీబీని కోరిన భారత్

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి తరువాత పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా అనేక చర్యలు తీసుకుంటున్న భారత్ ఆ దేశ ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా మరో చర్య చేపట్టింది. ఉగ్రవాదాన్ని ఎగదోస్తోన్న ఆ దేశానికి నిధులు ఇవ్వొద్దంటూ ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ)ను కోరినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఏడీబీ చీఫ్ మసాటో కాండతో ఇటీవల భేటీ అయినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇదే విషయంపై ఇటలీ ఆర్థికమంత్రితో పాటు, పలు ఐరోపా దేశాల నేతలతోనూ నిర్మలా సీతారామన్ చర్చలు జరుపుతున్నట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులోకి పాకిస్థాన్‌ను తీసుకువచ్చేలా భారత్ ప్రయత్నిస్తోన్న సంగతి తెలిసిందే. ఇక అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నుంచి ఆ దేశానికి అందే 7 బిలియన్ డాలర్ల సాయంపైనా భారత్ ఆందోళన వ్యక్తం చేయనుంది. తాజాగా ఏడీబీ నుంచి అందే నిధులను కూడా నిలిపివేయాలంటూ భారత్ అభ్యర్థించినట్లు తెలుస్తోంది. ఈ అభ్యర్థనకు అంగీకరించి పాక్‌కు నిధులు ఆపేస్తే ఇప్పటికే ఆర్థికంగా చతికిలపడిన ఆ దేశంపై మరో పిడుగు పడినట్లే..!

ఇదిలా ఉంటే ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరమేశ్వరన్ అయ్యర్‌కు ఐఎంఎఫ్ బోర్డులో భారత తరఫున నామినీ డైరెక్టర్‌గా తాత్కాలిక బాధ్యతలు అప్పగించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 9న ఐఎంఎఫ్ బోర్డు సమావేశం జరగుతున్న నేపథ్యంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. మూడేళ్ల కాలానికి 7 బిలియన్ డాలర్ల ప్యాకేజీ కోసం గత ఏడాది జులైలో ఐఎంఎఫ్-పాక్ మధ్య ఒప్పందం ఖరారైంది. 9న జరిగే సమావేశంలో వివిధ అంశాలతో పాటు పాక్ బెయిలౌట్ ప్యాకేజీపై సమీక్ష జరగనుంది.




# పాక్.. పత్తిత్తు డ్రామాలు!

నియంత్రణ రేఖ వద్ద ఉగ్రస్థావరాలు లేవని చెప్పేందుకు పాక్ నానా అవస్థలు పడుతోంది. తాజాగా ఆ దేశానికి చెందిన సమాచార ప్రసారాల మంత్రి అతావుల్లా తరార్ కొందరు స్థానిక, అంతర్జాతీయ జర్నలిస్టులను తీసుకొని నియంత్రణ రేఖ సమీపంలో పర్యటించారు. వారికి ఏవో కొన్ని లొకేషన్లు చూపించి వీటిని భారత్ ఉగ్రక్యాంపులుగా పేర్కొంటోందని ఓ పేలవ వాదన చేశారు. అంతేకాదు.. అవన్నీ పౌర నివాసాలని వెల్లడించారు. పాక్ సమాచారశాఖ ఆధ్వర్యంలో ఈ పర్యటన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన మీడియా సిబ్బందిని స్థానికులతో మాట్లాడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత్ ఆధార రహిత ఆరోపణలు చేస్తోందన్నారు. తాము అన్ని ఆధారాలను జాతీయ, అంతర్జాతీయ మీడియా ఎదుట ఉంచామన్నారు. పాక్ బాధ్యతాయుతమైన దేశమన్నారు. తాము శాంతికి మద్దతిచ్చే దేశమన్నారు. సార్వభౌమత్వం కాపాడుకోవడానికి పాక్ ఎంతవరకు అయినా వెళుతుందన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం తమపై 36 గంటల్లోగా దాడి చేయవచ్చని కొన్నాళ్ల క్రితం అతావుల్లా తరార్ ప్రకటించి సంచలనం సృష్టించారు. ఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్) సమీక్ష నిర్వహించిన రోజే ఈ ప్రకటన చేయడం గమనార్హం.

# సినిమా చూపించిన ట్రంప్

## - ఫిల్మ్ ఇండస్ట్రీకి టారిఫ్‌ల వాత



టారిఫ్ బాంబుతో ప్రపంచ దేశాలతోపాటు అమెరికన్లనూ వణికిస్తున్నారు అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటికే సుంకాల మోతతో పలు రంగాలను కుదిపేసిన ఆయన.. సినీ పరిశ్రమనూ వదల్లేదు. విదేశాల్లో చిత్రీకరించి అమెరికాలో విడుదల చేసే సినిమాలపై 100శాతం టారిఫ్లు విధిస్తున్నట్లు తాజాగా సంచలన ప్రకటన చేశారు. కొందరు హాలీవుడ్‌ను నాశనం చేస్తున్నారని, అందుకే ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదని ట్రంప్ వెల్లడించారు. ఈమేరకు తన ట్రూత్ సోషల్లో పోస్ట్ చేశారు. "అమెరికాలో సినీ పరిశ్రమ వేగంగా పతనమవుతోంది. మా దర్శక, నిర్మాతలు, స్టూడియోలను యునైటెడ్ స్టేట్స్ నుంచి దూరం చేసేందుకు ఇతర దేశాలు అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. దీంతో హాలీవుడ్, ఇతర సినీ రంగ విభాగాలు నాశనమవుతున్నాయి. ఇతర దేశాలు చేస్తున్న సమష్టి కుట్ర ఇది. దీన్ని దేశ భద్రతకు ముప్పుగా పరిగణిస్తున్నాం. అందువల్ల, విదేశీ గడ్డపై నిర్మించి మన దేశంలోకి వచ్చే సినిమాలపై 100శాతం సుంకం విధించే ప్రక్రియను వెంటనే ప్రారంభించేలా వాణిజ్య శాఖ, వాణిజ్య ప్రతినిధులకు అధికారాలు ఇస్తున్నా" అని ట్రంప్ రాసుకొచ్చారు. దీనిపై అమెరికా వాణిజ్య మంత్రి హెూవర్డ్ లుట్నిక్ స్పందిస్తూ... 'మేం దానిపై పని చేస్తున్నాం' అని సమాధానమిచ్చారు.

అయితే, అమెరికాలో సినిమాలను విడుదల చేసే విదేశీ నిర్మాణ సంస్థలకు ఈ టారిఫ్లు విధిస్తారా? ఓవర్సీస్‌లో నిర్మించే అమెరికా సినిమాలపై వేస్తారా? అన్న దానిపై స్పష్టత లేదు. త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడి కానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సినిమాలను వస్తువుగా కాకుండా.. మేధోసంపత్తిగా పరిగణిస్తుండటంతో వీటిపై ఎలాంటి టారిఫ్‌లు విధించడం లేదు. అయితే, హాలీవుడ్ వెలుపల షూటింగ్ చేసే సినిమాలు, టెలివిజన్ కార్యక్రమాలకు కొన్ని నగరాలు భారీఎత్తున పన్ను మినహాయింపులు కల్పిస్తున్నాయి. దీంతో ఇటీవల కాలంలో చాలా నిర్మాణ సంస్థలు తమ కార్యకలాపాలను హాలీవుడ్ నుంచి టొరంటో (కెనడా), డబ్లిన్ (ఐర్లాండ్) వంటి నగరాలను తరలించాయి. ఈ క్రమంలోనే ట్రంప్ తాజా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

# భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు చల్లారాలి

## పాక్ పర్యటనలో ఇరాన్ మంత్రి వ్యాఖ్య



భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు చల్లారాలంటూ ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వ్యాఖ్యానించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాక్‌కు మధ్యవర్తిత్వం చేయడానికి తాను సిద్ధమని గతంలోనూ ఆయన ప్రకటించారు. సోమవారం పాక్‌లో అడుగుపెట్టిన వెంటనే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాం. పాకిస్థాన్‌లోని స్నేహితులతో చర్చించనున్నాను. అలాగే అధ్యక్షుడు, ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రితో భేటీ కానున్నాను. మా ఇరుదేశాల మధ్య ఉన్న ప్రాంతీయ సమస్యలు, ద్వైపాక్షిక సంబంధాలు సమీక్షించుకోనున్నాం" అని అబ్బాస్ వెల్లడించారు. ఇస్లామాబాద్‌లో చర్చల అనంతరం ఆయన ఈవారం చివరలో భారత్‌కు రానున్నారు. ఇది ఎప్పుడో నిర్ణయమైన పర్యటన, వాస్తవంగా విదేశాంగ మంత్రుల సమక్షంలో భారత్-ఇరాన్ జాయింట్ కమిషన్ సమావేశం కోసం ఆయన మన దేశంలో పర్యటించాల్సి ఉంది. అయితే అది వాయిదా పడటంతో మే 7-8 తేదీల్లో దానిని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

**పాక్ మంత్రికి లావ్రోవ్ ఫోన్ కాల్..**

భారత్- పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఆదివారం పాక్ విదేశాంగ మంత్రి ఇషక్‌దార్‌కు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ ఫోన్ చేశారు. రెండు దేశాలు ఆసక్తి చూపితే.. ఉగ్రదాడితో తలెత్తిన రాజకీయ క్లిష్ట పరిస్థితులను పరిష్కరించే దిశగా సహకారం అందిస్తామని చెప్పారు. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి తాము బాధ్యులమని పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు చెందిన "ది రెసిస్టెన్స్ ఫ్రంట్" ప్రకటించుకుంది. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది. ఇక ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ ఉగ్రదాడి తర్వాత పీఎం మోదీకి ఇరాన్ ప్రధాని మసూద్ పెజెష్కియాన్ ఫోన్ చేసి ఉగ్ర ఘటనను ఖండించిన సంగతి తెలిసిందే.

**పాక్ పీఎంకు మలేసియా ప్రధాని కాల్..**

పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో మలేసియా పీఎం ఫోన్లో మాట్లాడారు. పాక్ ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల గురించి అవగాహన ఉందని, సాధ్యమైనంత తర్వగా ఉద్రిక్తతలు చల్లారాలని ఆశాభావం వ్యక్తంచేశారు. హింస ఏ రూపంలో ఉన్నా ఖండించాలని, బాధ్యులను గుర్తించడానికి పాదర్శక దర్యాప్తు ఉండాలన్నారు.



# 7న రష్యాకు జిన్‌పింగ్

## -విక్టరీ పరేడ్‌కు హాజరు.. 3 రోజుల పర్యటన

చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ 7వ తేదీనుంచి 10వ తేదీ వరకూ రష్యాలో పర్యటించనున్నారు. రష్యా విక్టరీ డే పరేడ్‌లో పాల్గొనడంతోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయన రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చించనున్నారని ఆదివారం విడుదలైన అధికారిక ప్రకటన వెల్లడించింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తరువాత జిన్‌పింగ్.. రష్యాలో పర్యటించనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈనెల 9న జరిగే రష్యా విక్టరీ డే పరేడ్‌లో బ్రెజిల్, వెనెజువెలా, వియత్నాం తదితర 20 దేశాలకు చెందిన నేతలు పాల్గొననున్నారు. పహల్గాం ఉగ్రదాడి తదనంతర పరిణామాల నేపథ్యంలో ఈ పరేడ్‌లో పాల్గొనాల్సిన మన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. తన పర్యటనను రద్దు చేసుకున్నారు.

# పాక్ ఆర్థిక వ్యవస్థకు ముప్పు

## ఉద్రిక్తతలు కొనసాగితే మరీ ప్రమాదం: మూడీస్




భారత్‌లో ఉద్రిక్తతలు కొనసాగితే అవి.. పాక్ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తాయని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ హెచ్చరించింది. ఈ మొత్తం వ్యవహారంలో భారత్‌తో పోల్చుకంటే అదే తీవ్రంగా నష్టపోతుందని విశ్లేషించింది. వృద్ధి రేటు మందగించడం.. నిధుల సేకరణకు పాక్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో ఇబ్బందులు వంటివి తలెత్తుతాయని వెల్లడించింది. పాక్‌కు బాహ్య అప్పుల లభ్యత పరిమితమైపోవడంతో పాటు.. ఆ దేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలు కరిగిపోతాయని మూడీస్ హెచ్చరించింది. ఇప్పుడు విదేశీ అప్పుల చెల్లింపులకు అవి సరిపోని పరిస్థితి నెలకొన్నట్లు వెల్లడించింది. ఈ పరిస్థితుల్లో కూడా ఆ దేశం ఐఎంఎఫ్ నిబంధనలు పాటించాల్సి ఉంటుందన్నారు. మరోవైపు భారత ఆర్థిక వ్యవస్థ బలంగానే ఉండటంతోపాటు.. స్థిరమైన వృద్ధిరేటును నమోదు చేస్తుందని వెల్లడించింది. దీనికి తోడు నాణ్యమైన ప్రభుత్వ వ్యయాలు, ప్రజల వినిమయ శక్తి చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఉంటుందన్నారు. ప్రస్తుత ప్రాంతీయ ఉద్రిక్తతల ప్రభావం అతి స్వల్పంగానే ఉంటుందన్నారు. "భారత ఆర్థిక కార్యకలాపాల్లో పెద్దగా ఇబ్బందులు ఏమీ ఉంటాయని అనుకోము. ఎందుకంటే దానికి పాక్‌తో ఉన్న ఆర్థిక సంబంధాలు అతి తక్కువ. దాని మొత్తం ఎగుమతుల్లో ఇస్లామాబాద్‌కు వెళ్లేవి 0.5శాతం మాత్రమే.

ఇక జియో పొలిటికల్ అంచనా ప్రకారం భారత్-పాక్ మధ్య పరిమిత స్థాయిలోనే సైనిక ప్రతిస్పందనలు ఉండొచ్చు. ఇక సమయాన్ని బట్టి అప్పుడప్పుడు ఇవి ఎగసిపడొచ్చు. ఇరుదేశాలకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతనుంచి ఇలానే జరుగుతోంది. అంతేకానీ, విస్తృతస్థాయి సైనిక ఘర్షణకు ఇవి దారితీయవు" అని పేర్కొంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల సంబంధాలు అతి స్వల్పస్థాయికి పడిపోయాయి. పరస్పరం పోర్టుల్లోకి నౌకలను నిషేధించాయి. ఎగుమతులు, దిగుమతులను నిలిపేశాయి.

# ఆ పరిస్థితి రాకపోవచ్చు

## అణ్వాయుధ ప్రయోగంపై పుతిన్ వ్యాఖ్య



ఉక్రెయిన్‌పై అణ్వాయుధాలను ప్రయోగించే అవసరం రాదని రష్యా అధ్యక్షుడు పుతిన్ స్పష్టం చేశారు. యుద్ధానికి తార్కిక ముగింపు పలకడానికి తమవద్ద తగినంత బలం ఉందని పేర్కొన్నారు. రష్యా అధికారిక టీవీకి ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూ త్వరలో ప్రసారం కానుంది. అందులో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఉక్రెయిన్‌పై అణ్వాయుధాలను ఉపయోగించాల్సిన అవసరం రష్యాకు లేదు. 2022లో ప్రారంభించిన యుద్ధాన్ని మేం కోరుకునే విధంగా ముగించడానికి మావద్ద తగిన వనరులున్నాయి' అని చెప్పారు. మరోవైపు శనివారం రాత్రి రష్యా జరిపిన డ్రోన్ దాడిలో 11మంది గాయపడ్డారని, వారిలో ఇద్దరు చిన్నారులున్నారని ఆదివారం ఉక్రెయిన్ ప్రకటించింది. ఓబోలోన్ జిల్లాలో ఈ దాడి జరిగింది.




### ఢిల్లీ క్యాపిటల్స్-ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్ రద్దు..

# సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇంటికి!



ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పోరాటం ముగిసింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఉప్పల్ వేదికగా సోమవారం జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. సరిగ్గా సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్ సమయానికి భారీ వర్షం రావడంతో మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. వర్షం ఆగిపోయినా.. మైదానం మొత్తం చిత్తడిగా మారిపోయింది. దాంతో కాసేపు వేచి చూసిన అంపైర్లు మ్యాచ్‌ను కొనసాగించే పరిస్థితి లేకపోవడంతో రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు. ఈ నిర్ణయంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ అవకాశాలు ఆవిరయ్యాయి.

ఈ మ్యాచ్ గెలిచి ఉంటే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు కాస్తో కూస్తో ప్లే ఆఫ్స్ అవకాశాలు ఉండేవి. వర్షం కారణంగా రద్దవ్వడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఖాతాలో ఓ పాయింట్ చేరింది. దాంతో 11 మ్యాచ్‌ల్లో ఆరెంజ్ ఆర్మీ మూడు విజయాలతో 7 పాయింట్స్‌తో 8వ స్థానంలో నిలిచింది. చివరి మూడు మ్యాచ్‌లు గెలిచిన ఆరెంజ్ ఆర్మీ ఖాతాలో 13 పాయింట్స్ చేరుతాయి.

మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ ప్లే ఆఫ్స్ అవకాశాలు కూడా సంక్లిష్టంగా మారాయి. ఆ జట్టు 11 మ్యాచ్‌ల్లో 6 విజయాలు.. ఓ మ్యాచ్ రద్దుతో 13 పాయింట్స్‌తో ఐదో స్థానంలో కొనసాగుతోంది. ఢిల్లీ ప్లే ఆఫ్స్ చేరాలంటే చివరి మూడు మ్యాచ్‌ల్లో కనీసం రెండు విజయాలు సాధించాలి. అప్పుడే 17 పాయింట్స్‌తో టోర్నీలో ముందుడుగు వేస్తోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ గెలిచి ఉంటే ఆ జట్టు పరిస్థితి మరోలా ఉండేది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 133 పరుగులు మాత్రమే చేసింది. ట్రిస్టన్ స్టబ్స్(36 బంతుల్లో 4 ఫోర్లతో 41 నాటౌట్), అషుతోష్ శర్మ(26 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సలతో 41) టాప్ స్కోరర్లుగా నిలవగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్(3/19) మూడు వికెట్లతో ఢిల్లీ పతనాన్ని శాసించాడు. జయదేవ్ ఉనాద్కత్, హర్షల్ పటేల్ చెరో వికెట్ తీసారు. ప్రత్యర్థిని తక్కువ స్కోర్‌కు పరిమితం చేశామనే సన్‌రైజర్స్ ఆనందాన్ని వరుణుడు ఆవిరి చేశాడు. మరోవైపు వర్షం కారణంగా ఢిల్లీ ఓటమిని తప్పించుకుంది.

# ఆర్‌సీబీ మ్యాచ్‌లకే కోట్లలో వ్యూస్!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. గత 17 సీజన్లు ఒక్క టైటిల్ గెలవకున్నా ఆర్‌సీబీ అభిమాన గణం ఇసుమంత కూడా తగ్గలేదు. 'ఈ సాల కప్ నమ్దే'అంటూ ప్రతీ సీజన్‌లో ఊరించి ఊసురుమనించినా.. ఆ జట్టుపై ఆదరణ పెరిగిందే తప్పా ఏ మాత్రం తగ్గలేదు. ఒక్క టైటిల్ గెలవలేదని ప్రత్యర్థి జట్ల అభిమానులు గేలి చేసినా.. ఆర్‌సీబీ ఫ్యాన్స్ వెనకడుగు వేయలేదు.. జెర్సీలు మార్చలేదు. ఇంకా జట్టుపై ప్రేమను పెంచుకున్నారు. ఈ విషయం మరోసారి స్పష్టమైంది.

ఐపీఎల్ 2025 సీజన్‌లో జియోహాట్ స్టార్ వేదికగా ఆర్‌సీబీ మ్యాచ్‌లకే ఎక్కువ వ్యూస్ వచ్చాయి. ఐదేసి టైటిళ్లు గెలిచామని గొప్పగా చెప్పుకునే ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్‌లను కూడా ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఆర్‌సీబీ మ్యాచ్‌లను కోట్ల మంది వీక్షించారు. ఐపీఎల్ 2025 సీజన్‌కు సంబంధించి జియో హాట్‌స్టార్ 'క్యుములేటివ్ వ్యూస్' జాబితా ప్రకారం ఆర్‌సీబీ మ్యాచ్‌లకే రికార్డ్ వ్యూస్ వచ్చాయి.

**క్యుములేటివ్ వ్యూస్ అంటే..?**

ఒక వీడియో లేదా లైవ్ స్ట్రీమ్(ప్రత్యక్ష ప్రసారాన్ని)ను మొత్తం ఎన్నిసార్లు చూశారో తెలిపే సంఖ్య. ఒక వ్యక్తి ఒక వీడియోను చాలాసార్లు చూసినా, ప్రతి వీక్షణను లెక్కిస్తారు. ఉదాహరణకు, ఒక వీడియోకు 100 క్యుములేటివ్ వ్యూస్ ఉంటే..ఆ వీడియోను ప్రజలు మొత్తం 100 సార్లు చూశారని అర్థం. ఎంత మంది యూజర్స్ అనే లెక్కతో సంబంధం లేకుండా మొత్తం వ్యూస్‌ను పరిగణలోకి తీసుకొని లెక్కిస్తారు.

**టాప్‌లో ఆర్‌సీబీ -కేకేఆర్ మ్యాచ్..**

ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీ, కేకేఆర్ మధ్య జరిగిన ఆరంభ మ్యాచ్‌కు మొత్తం 41.4 కోట్ల క్యుములేటివ్ వ్యూస్ వచ్చాయి. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఇదే రికార్డ్. ఆ తర్వాత బెంగళూరు వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌కు 37.3 క్యుములేటివ్ వ్యూస్ వచ్చాయి. ఆర్‌సీబీ వర్సెస్ ముంబై ఇండియన్స్ మ్యాచ్‌కు 34.1 వ్యూస్, ఆర్‌సీబీ వర్సెస్ సీఎస్‌కే 34 కోట్లు వ్యూస్ రాగా.. సీఎస్‌కే వర్సెస్ ముంబై మ్యాచ్‌కు 30.9 కోట్ల వ్యూస్ మాత్రమే వచ్చాయి. జియోహాట్ స్టార్




విడుదల చేసిన టాప్–8 మ్యాచ్‌ల వ్యూస్ జాబితాలో ఆరు ఆర్‌సీబీ మ్యాచ్‌లే ఉండటం గమనార్హం.

**జియో హాట్‌స్టార్ అత్యధిక క్యుములేటివ్ వ్యూస్ వచ్చిన మ్యాచ్‌లు**

*ఆర్‌సీబీ వర్సెస్ కేకేఆర్ – 41.4 కోట్లు.*
*ఆర్‌సీబీ వర్సెస్ సీఎస్కే – 37.3 కోట్లు.*
*ఆర్‌సీబీ వర్సెస్ ఎంఐ – 34.1 కోట్లు.*
*ఆర్‌సీబీ వర్సెస్ సీఎస్కే – 34 కోట్లు.*
*సీఎస్‌కే వర్సెస్ ఎంఐ – 30.9 కోట్లు.*
*ఆర్‌సీబీ వర్సెస్ పంజాబ్ కింగ్స్ – 28.8 కోట్లు.*
*ఎస్ఆర్‌హెచ్ వర్సెస్ ఆర్ఆర్ – 28.6 కోట్లు.*
*ఆర్‌సీబీ వర్సెస్ ఆర్ఆర్ – 27.9 కోట్లు.*




### ఐపీఎల్ 2025..

# ప్లే ఆఫ్స్ చేరే నాలుగు జట్లు ఇవే!

ఐపీఎల్ 2025 సీజన్ ప్లే ఆఫ్స్ సమరం రసవత్తరంగా మారింది. ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ పేలవ ప్రదర్శనతో అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకోగా.. మిగతా 8 జట్లు టాప్–4 స్థానాల కోసం పోటీపడుతున్నాయి. ఐపీఎల్ ఫార్మాట్ ప్రకారం లీగ్ దశ ముగిసిన తర్వాత పాయింట్స్ టేబుల్‌లో టాప్–4లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తాయి. టాప్–2లో నిలిచిన జట్ల మధ్య క్వాలిఫయర్–1 జరగనుండగా.. మూడు, నాలుగు స్థానాల్లో ఉన్న టీమ్స్ ఎలిమినేటర్ మ్యాచ్ ఆడుతాయి.

క్వాలిఫయర్–1లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్ చేరుతుంది. ఓడిన జట్టు ఎలిమినేటర్‌లో గెలిచిన టీమ్‌తో క్వాలిఫయర్–2 ఆడుతోంది. ఇందులో గెలిచిన జట్టు ఫైనల్‌కు అర్హత సాధిస్తోంది. టాప్–2లో నిలిచిన జట్లకు క్వాలిఫయర్–1లో ఓడినా.. క్వాలిఫయర్–2 రూపంలో మరో అవకాశం దక్కుతుంది. ఈ క్రమంలోనే టాప్–2లో నిలిచేందుకు ఐపీఎల్ టీమ్స్ ప్రాధాన్యత ఇస్తాయి.

**ప్లే ఆఫ్స్ చేరే జట్లు ఇవే..**

54 మ్యాచ్‌లు ముగిసే సరికి పాయింట్స్ టేబుల్‌లో ఆర్‌సీబీ, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ టాప్–4లో కొనసాగుతున్నాయి. ఆర్‌సీబీ 16 పాయింట్లతో ప్లే ఆఫ్స్ బెర్త్‌ను దాదాపు ఖరారు చేసుకుంది. తమ చివరి మూడు మ్యాచ్‌ల్లో ఒకటి గెలిచినా ఆర్‌సీబీ టాప్–2 ప్లేస్ ఖరారు అవుతోంది. ఒకవేళ ఓడినా మెరుగైన రన్‌రేట్ ఉంటే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తోంది. ప్రస్తుతానికి ఆర్‌సీబీతో పాటు పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌లకు ప్లేఆఫ్స్ చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ తమ తదుపరి మూడు మ్యాచ్‌ల్లో ఒక్క విజయమైనా సాధించాలి. అప్పుడే ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కుతుంది. గుజరాత్ టైటాన్స్ తమ చివరి నాలుగు మ్యాచ్‌ల్లో ఒకటి గెలిచినా ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కుతుంది.

**డేంజర్ జోన్‌లో ఢిల్లీ..**

ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రం తమ చివరి 4 మ్యాచ్‌ల్లో రెండు గెలవాలి. ప్లే ఆఫ్స్ చేరడానికి ప్రతీ జట్టు 16 పాయింట్స్ సాధించాల్సి ఉంటుంది. టాప్–2లో నిలవాలంటే 18–20 పాయింట్స్ సొంతం చేసుకోవాలి. 54 మ్యాచ్‌ల తర్వాత ఆర్‌సీబీకి 95 శాతం, పంజాబ్ కింగ్స్‌కు 92 శాతం, ముంబై ఇండియన్స్‌కు 80 శాతం, గుజరాత్ టైటాన్స్‌కు 90 శాతం ప్లే ఆఫ్స్ చేరే అవకాశాలు ఉన్నాయి. 50 శాతం అవకాశాలతో ఢిల్లీ క్యాపిటల్స్ డేంజర్ జోన్‌లో ఉంది. సన్‌రైజర్స్‌తో జరిగే నేటి మ్యాచ్‌లో ఢిల్లీ గెలవడం అత్యంత కీలకం.

**లక్నో, కేకేఆర్ ఔట్..?**

పంజాబ్‌తో ఓటమి తర్వాత లక్నో తమ ప్లే ఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఆ జట్టు తదుపరి మూడు మ్యాచ్‌లు మూడింటిని మెరుగైన రన్‌రేట్‌తో గెలిస్తేనే ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కుతుంది. కేకేఆర్ పరిస్థితి కూడా ఇలానే ఉంది. రాజస్థాన్ రాయల్స్‌పై విజయంతో కేకేఆర్.. ప్లే ఆఫ్స్ అవకాశాలు సజీవంగా ఉన్నాయి. అయితే కేకేఆర్ కూడా తమ చివరి మూడు మ్యాచ్‌లకు మూడింటిని మెరుగైన రన్‌రేట్‌తో గెలవాల్సి ఉంటుంది.

**సన్‌రైజర్స్ ఔట్..?**

సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఒక్క శాతం ప్లే ఆఫ్స్ ఛాన్స్ ఉండగా.. ఈ రోజు ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే మ్యాచ్‌తో ఆ జట్టు భవితవ్యం తేలనుంది. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓడితే అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకోనుంది. ఇక నుంచి జరిగే ప్రతీ మ్యాచ్ కీలకమే. ప్లే ఆఫ్స్ రేసులో లేని జట్లు ఆడే మ్యాచ్‌లు కూడా తీవ్ర ప్రభావం చూపనున్నాయి.



## తారక్‌కు బర్త్ డే సర్‌ప్రైజ్‌లు!

జూ.ఎన్టీఆర్ ఈనెల 20న పుట్టినరోజు జరుపుకొంటున్న విషయం తెలిసిందే. తారక్ పుట్టినరోజు సందర్భంగా 'ఎన్టీఆర్‌నీల్' (వర్కింగ్ టైటిల్) సినిమా గ్లింప్స్ విడుదల కానున్నట్టు చిత్ర బృందం ఇప్పటికే క్లారిటీ ఇచ్చింది. కాగా, ఇప్పుడు 'వార్ 2' చిత్రానికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం తెలిసింది. ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా ఈ సినిమానుంచి తన ఫస్ట్‌లుక్ బయటకు రానుందని టాక్. ఇక మరోవైపు ఈ చిత్ర గ్లింప్స్‌ను కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్త పై చిత్ర బృందం నుంచి స్పష్టత రావాల్సి ఉంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. యశ్ రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. ముగింపు దశలో ఉన్న ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇక పుట్టినరోజు నాడు అభిమానులు కొందరు తెల్లవారుజామునే తారక్ ఇంటికి చేరుకొని మరి తమ అభిమాన కథానాయకుడికి శుభాకాంక్షలు తెలియజేయాలని సన్నాహాలు చేస్తున్నారు.






### బన్నీ ప్రాజెక్టులో
## బాలీవుడ్ హీరో?

'ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ' సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది?, ఎప్పుడు రిలీజ్ కాబోతుంది? అంటూ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఈ సినిమా గురించి మరో క్రేజీ అప్ డేట్ వచ్చింది. సినిమాలో స్పెషల్ రోల్‌ను డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పాత్రలో బాలీవుడ్ హీరోని తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. మరి ఆ హీరో ఎవరనేది చూడాలి. ఈ సినిమాలో హీరోయిన్‌గా కియారా అద్వానీ నటించబోతుందని తెలుస్తోంది. ఇక బన్నీ కోసం అట్లీ పవర్ ఫుల్ స్క్రిప్ట్ పూర్తి చేశాడని చెబుతున్నారు. మాఫియా బ్యాక్ డ్రాప్‌లో డాన్ చుట్టూ కథా నేపథ్యం సాగుతుందట. సినిమా మెయిన్ కథాంశమే చాలా కొత్తగా ఉంటుందని.. మొత్తానికి బన్నీ –అట్లీ నుంచి ఓ పవర్ ఫుల్ యాక్షన్ అండ్ ఎమోషనల్ డ్రామా రాబోతుందని వార్తలు వినిపిస్తున్నాయి. సన్ పిక్చర్స్ ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. అట్లీ సినిమా తర్వాత బన్నీతో త్రివిక్రమ్ మూవీ ఉంటుందని తెలుస్తోంది.



## బాలీవుడ్‌కి మీనాక్షి

'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఈ ఏడాది ప్రారంభంలో మంచి హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది అందాల తార మీనాక్షి చౌదరి. వరుస సినిమాలతో తెలుగు ప్రేక్షకులను మురిపిస్తోన్న ఈ భామ.. ఇప్పుడు బాలీవుడ్‌లో తన నటనను నిరూపించుకోవడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. 'స్త్రీ', 'మిమీ'లాంటి హిట్ చిత్రాలను నిర్మించిన దినేశ్ విజన్ రూపొందిస్తున్న ఓ ప్రాజెక్టులో మీనాక్షి ప్రధాన పాత్ర పోషిస్తున్నట్టు సమాచారం. "దక్షిణాదిలో జోరు చూపిస్తున్న మీనాక్షి కోసం నిర్మాణ సంస్థ మడాక్ ఫిల్మ్స్ ప్రత్యేకంగా కథను సిద్ధం చేస్తుంది. యూత్‌ఫుల్ ఎంటర్టైనర్‌గా తీర్చిదిద్దుతున్న ఈ సినిమాలో ఆమె పాత్ర శక్తిమంతంగా ఉండనుంది. మీనాక్షి స్క్రీన్ ప్రెజెన్స్, నటనా సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకొని చిత్ర బృందం తనకు సరిగ్గా సరిపోయే హీరోను వెతికే పనిలో పడింది. మరికొన్ని రోజుల్లో ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించనున్నా ర"ని మీనాక్షి సన్నిహిత వర్గాలు తెలిపాయి.

### నా కొడుకు
## అలా అడిగాడు!



పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కిన భారీ మైథలాజికల్ మూవీ ఆదిపురుష్. ఓం రౌత్ తెరకెక్కించిన 'ఆదిపురుష్' సినిమాకు థియేటర్లలో మిశ్రమ స్పందన వచ్చింది. అలాగే ఓటీటీలో కూడా ఆశించిన స్థాయిలో మూవీ విజయాన్ని సాధించలేదు. ఈ నేపథ్యంలో తన కుమారుడికి 'ఆది పురుష్' సినిమా చూపించిన తర్వాత సారీ చెప్పానని బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ కామెంట్స్ చేశారు. ఇంతకీ, సైఫ్ అలీ ఖాన్ ఏం మాట్లాడారంటే.. 'నేను 'ఆదిపురుష్'లో విలన్‌గా నటించాను. ఈ సినిమా చూసిన నా కుమారుడు ఈసారి ఇలాంటి సినిమాలో నన్ను హీరోగా చేయమని కోరాడు' అని సైఫ్ అలీఖాన్ తెలిపాడు. సైఫ్ అలీఖాన్ ఇంకా మాట్లాడుతూ.. "ఆదిపురుష్' లో విలన్‌గా నటించినందుకు నేను నా కొడుక్కి సారీ చెప్పాను. నేను నటించిన అన్ని సినిమాలను ఎలా గౌరవిస్తానో 'ఆది పురుష్'ను కూడా అలానే చూస్తాను. సినిమాలన్నింటికీ నా మద్దతు ఒకేలా ఉంటుంది" అని సైఫ్ అలీఖాన్ తెలిపారు. ఇక తన కుమారుడు తైమూర్ గురించి సైఫ్ మాట్లాడుతూ.. "నేను ఎన్నో భిన్నమైన పాత్రలు చేస్తుంటాను. అవి చూసి నా కుమారుడు 'నువ్వు హీరోనా.. విలనా' అని అడిగాడు' అంటూ చెప్పుకొచ్చాడు.

## విశ్వంభరలో అవనిగా త్రిష

'విశ్వంభర'తో ప్రేక్షకుల్ని ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లనున్నారు చిరంజీవి. ఆయన కథానాయకుడిగా నటించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వశిష్ఠ తెరకెక్కించారు. యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మించింది. త్రిష కథానాయిక. ఆదివారం ఆమె పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి తనని అవనిగా పరిచయం చేస్తూ ఫస్టులుక్ విడుదల చేశారు. అందులో ఆమె రాజసం ఉట్టిపడేలా చీరకట్టులో మెరిసిపోతూ కనిపించింది. పురాణ ఇతిహాసాలతో ముడిపడిన ఆసక్తికర కథాంశంతో సోషియో ఫాంటసీ అడ్వెంచరస్ థ్రిల్లర్గా చిత్రం ముస్తాబైంది. ఈ సినిమా వీఎఫ్ఎక్స్ పనుల కోసమే దాదాపు రూ.70కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం తుది దశలో ఉన్న ఈ సినిమా ఈ ఏడాది ద్వితీయార్ధంలో థియేటర్లలోకి



## వచ్చే సంక్రాంతికి త్రివిక్రమ్‌తో...

టాలీవుడ్ మోస్ట్ లవబుల్ హీరో అంటే విక్టరీ వెంకటేష్ అంటారు. అయితే మళ్లీ చాలాకాలం తర్వాత ఫామ్‌లోకి వచ్చిన వెంకీ మామ రీసెంట్‌గా ఇండస్ట్రీ హిట్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఇపుడు వెంకీ మామ నెక్స్ట్ ఎవరితో అనేది ఆసక్తిగా మారగా –ఆ చిత్రం ఎవర్ గ్రీన్ కాంబో త్రివిక్రమ్‌తో దాదాపు ఖాయమన్న టాక్ వినిపిస్తోంది. అలాగే ఈ చిత్రం విషయంలో మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తుంది. ఈ ఏడాదిలోనే 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో సంక్రాంతి బరిలో హిట్ కొట్టిన తర్వాత మళ్లీ నెక్స్ట్ సంక్రాంతికే వెంకీ మామ త్రివిక్రమ్‌ల సినిమా వచ్చే ఛాన్స్ ఉన్నట్టు చెబుతున్నారు. ఆల్రెడీ త్రివిక్రమ్ డైలాగ్స్‌తో నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి లాంటి సినిమాలు తెలుగు ఆడియెన్స్‌ని ఏ రేంజ్‌లో అలరించాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇపుడు డైరెక్ట్ సినిమా కాబట్టి అంతకుమించే అంచనాలున్నాయి.